అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 14-9-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 255 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



నియంతృత్వం ప్రబలుతుంది

ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- ప్రభుత్వంలో జవాబుదారీతనం లోపిస్తుంది
- తగ్గే వ్యయం కూడా తక్కువే
- 'ఒకే దేశం...ఒకే ఎన్నిక'పై నిపుణుల మనోగతం

ప్రజాస్వామిక వ్యవస్థలో ఏదైనా మార్పు చేసేటప్పుడు దానిని కూలంకషంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఇతర ప్రజాస్వామిక సంస్థల పైన, మొత్తంగా ప్రజాస్వామ్యం పైన దాని ప్రభావం ఏమైనా ఉంటుందా అనేది పరిశీలించాల్సిన అవసరం ఉంది. సానుకూల ప్రభావం ఉంటుందని నిర్ధారణకు వచ్చినప్పుడే ముందడుగు వేయాలి. ప్రస్తుతం 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' వాదనపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. దీని హేతుబద్ధతపై అధ్యయనం జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలపై నిపుణులు ఏమంటున్నారంటే...



న్యూఢిల్లీ : లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు వేర్వేరుగా ఎన్నికలు జరిపితే వ్యయం తడిసిమోపెడవుతుందని కేంద్ర పెద్దలు ప్రవచిస్తున్నారు. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం 2019 లోక్‌సభ ఎన్నికల వ్యయం రూ.55 వేల కోట్లు. ప్రపంచంలోనే ఇంత ఖరీదైన ఎన్నికలు జరగలేదని ఆ సంస్థ చెబుతోంది. దేశంలో ఎన్నికల వ్యయాన్ని తగ్గించాలన్న విషయంలో వేరే అభిప్రాయాలకు తావే లేదు. వ్యయాన్ని తగ్గించి, ఆ వనరులను ఆర్థిక వ్యవస్థలోని మరిన్ని ఉత్పాదక రంగాలకు మళ్లిస్తే మేలే జరుగుతుంది. కానీ జమిలి వల్ల నిజంగానే వ్యయం తగ్గుతుందా? లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు వేర్వేరుగా ఎన్నికలు జరిపితే విధుల్లో పాల్గొనే కేంద్ర దళాలు, అధికారులు, సిబ్బంది వాటి కోసం ఎక్కువ సమయం కేటాయించాల్సి వస్తుంది. అదే ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ఆ సమస్య ఉండదు. జమిలి ఎన్నికల వల్ల సుస్థిరత సాధ్యపడుతుందన్న వాదన కూడా కేంద్రం చేస్తున్నది. తరచుగా ఎన్నికలు జరుగుతుంటే రాజకీయ పార్టీలు, నాయకులు ప్రచారానికే పరిమితమవుతారని,. ఇది పరిపాలనపై ప్రభావం చూపుతుందని, ఇన్ని ...13లో

విడివిడిగా జరిగితే...

జమిలి ఎన్నికల కారణంగా జవాబుదారీతనం లోపించే ప్రమాదం ఉంది. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ విడివిడిగా ఎన్నికలు జరిపినప్పుడే రాజకీయ పార్టీలు నిరంతరం ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తాయి. ఎక్కడైనా ఉప ఎన్నికలు జరిగితే పాలకులు తమ లోపాలను సవరించుకొని, ఓటర్ల మెప్పు పొందడానికి ప్రయత్నిస్తారు. అలాంటివేమీ లేకపోతే వారు ఇష్టారాజ్యంగా వ్యవహరించే ప్రమాదం ఉంది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే భారత్ వంటి దేశాలలో విడివిడిగా ఎన్నికలు జరిపితేనే ప్రభుత్వాలు, వాటి ఆజమాయిషీలో పనిచేసే సంస్థలు మరింత జాగరూకతతో, జవాబుదారీత నంతో వ్యవహరిస్తాయని అవగతమవుతుంది. జమిలి ఎన్నికలలో కేంద్రంలోనూ, రాష్ట్రాల లోనూ ఒకే పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వాలలో జవాబుదారీతనం తగ్గడంతో పాటు పాలకులలో నిరంకుశ ధోరణులు ప్రబలుతాయి. తద్వారా ప్రజాస్వామ్యానికే ముప్పు ఏర్పడుతుంది.


ఎట్టకేలకు ఎజెండా

నాలుగు బిల్లులు.. 75 ఏండ్ల పార్లమెంట్ ప్రస్థానంపై చర్చ.. ఉమ్మడి పౌరస్మృతి బిల్లుపై లీకులు

కేంద్రప్రభుత్వం ఈ నెల 18 నుంచి 22 వరకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ ఈ సమావేశాల ఎజెండా ఏమిటో వెల్లడించకపోవటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన, ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు మోడీ ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల ఎజెండా వెల్లడించింది. ప్రత్యేక సెషన్‌లో ప్రభుత్వం 'ఒక దేశం, ఒకే ఎన్నికలు' ప్రతిపాదనను తీసుకురావచ్చని , దేశం పేరును ఇండియా నుంచి భారత్‌గా మారుస్తుందని ఊహాగానాలు వచ్చాయి. ప్రభుత్వం విడుదల చేసిన ఎజెండాలో వాటి ప్రస్తావన లేదు. కానీ గతంలో కూడా ఎజెండాలోలేని అంశాలను సంఖ్యాబలంతో ఆమోదించుకున్న విషయం విదితమే. ఇపుడు కూడా అలాగే మోడీ ప్రభుత్వం వ్యవహరించనున్నట్టు లీకులు వస్తున్నాయి.

న్యూఢిల్లీ: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ప్రతిపాదిత ఎజెండాను కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు విడుదల చేసింది. బుధవారం ప్రకటించిన సమాచారం ప్రకారం.. సమావేశాల మొదటి రోజున 75 ఏండ్ల పార్లమెంటు సమావేశాలు నడిచిన తీరు గురించి ఉభయ సభల్లోనూ చర్చిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిషత్ నుంచి నేటి వరకు పార్లమెంటరీ ప్రస్థానంపై చర్చించనున్నారు. ఈ సెషన్‌లో ఉభయ సభల్లో నాలుగు బిల్లులు కూడా ప్రవేశపెట్టనున్నారు. కాగా పాత పార్లమెంట్ భవనంలో సమావేశాలు ప్రారంభమవుతాయని, మరుసటి రోజు కొత్త భవనానికి మారుతుందని అధికారులు తెలిపారు.

సెప్టెంబర్ 19న గణేశ్ చతుర్థి కావటంతో కొత్త పార్లమెంట్ హౌస్‌కి మారడం శుభప్రదంగా ఉంటోందని బీజేపీ చెబుతోంది. అయితే కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రభుత్వ ప్రత్యేక సెషన్ ఎజెండాపై పలు విమర్శలు ...13లో



బిల్లులు ఇవే...

ఈనెల 18న ప్రారంభమయ్యే సమావేశాలపై లోక్‌సభ, రాజ్యసభ సచివాలయాలు వేర్వేరుగా బులెటిన్లు విడుదల చేశాయి. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈసీ), ఎన్నికల కమిషనర్ల నియామకాలను నియంత్రించేలా కేంద్రప్రభుత్వం కొత్త బిల్లు ను ఆగస్టు 10న రాజ్యసభ లో ప్రవేశపెట్టింది. నియామక ప్యానెల్‌లో ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ప్రధాని నామినేట్ చేసిన కేంద్ర క్యాబినెట్ మంత్రి ఒకరు సభ్యులుగా ఉంటారని బిల్లులో పేర్కొన్నారు. కమిటీ నుంచి సీజేఐను తొలగించనున్నట్టు చెప్పడంతో ఈ నియామక ప్రక్రియ వివాదాస్పదమైంది. ఈ బిల్లుతో కలిపి నాలుగు ముఖ్యమైన బిల్లులను ప్రభుత్వం ఆమోదించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ద అడ్వకేట్స్ (సవరణ) బిల్లు, ద ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుల గురించి చర్చిస్తారని సమాచారం. వీటిని ఆగస్టు 3న రాజ్యసభలో ఆమోదించారు. మరోవైపు ద పోస్టాఫీసు బిల్లు-2023పై చర్చకు రాజ్యసభ ఎంపీలు సన్నద్ధమయ్యారు. ఉమ్మడి పౌరస్మృతిపై ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు.

17న అఖిలపక్షం

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ప్రారంభానికి ఒకరోజు ముందు అంటే సెప్టెంబర్ 17న కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని పిలిచింది. సాయంత్రం 4.30 గంటలకు అన్ని పార్టీలకు చెందిన సభా నాయకులతో సమావేశం జరుగుతుందని, సమావేశానికి హాజరుకావాలని ప్రతిపక్ష పార్టీల నేతలందరికీ ఈ-మెయిల్ ద్వారా ఆహ్వానాలు పంపించామని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఆగస్టు 31న ప్రహ్లాద్ జోషి ప్రకటించారు.

తెలంగాణపై కాంగ్రెస్
హైకమాండ్ ఫోకస్

గెలిచి తీరాలంటూ ప్రణాళికలు

- ప్రతి సమావేశంలోనూ దిశానిర్దేశం
- క్షేత్రస్థాయి పర్యవేక్షణలోనూ కీలకం
- ఎప్పటికప్పుడు ఏఐసీసీకి నివేదికలు




నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంపై కాంగ్రెస్ అధిష్టానం కేంద్రీకరించింది. కర్నాటక తర్వాత రాష్ట్రంలోనూ అధికారంలోకి రావాలనే పట్టుదలతో పనిచేస్తోంది. గతంలోలాగా అంతా రాష్ట్ర నాయకత్వంపై వదిలేయకుండా అన్నీ తానై వ్యవహరిస్తున్నది. మొత్తంగా రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియ పూర్తిగా అధిష్టానం కన్నుసన్నల్లోనే కొనసాగుతున్నది. తెలంగాణ రాష్ట్రానికి గత రెండు నెలల్లో ఢిల్లీ నుంచి 30 మంది దూతలు వచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, మన్సూర్‌అలీ ఖాన్, వి. విశ్వనాథ్...ఇక్కడే మకాం వేశారు. గాంధీభవన్ నుంచి ఠాక్రే పర్యవేక్షణ చేస్తుండగా, మిగతా ముగ్గురు మాత్రం జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఆయా జిల్లాల్లో నిర్మాణం, పార్టీ బలోపేతం, అంతర్గత విభేదాలు తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. పార్టీ దృష్టికి వస్తున్న సమస్యలను హైకమాండ్‌కు నివేదిస్తున్నారు. రాష్ట్రంలోని 17పార్లమెంట్ నియోజకవర్గాలకు ఒక ఇంచార్జితోపాటు వారందరికీ కన్వీనర్‌గా దీపదాస్ మున్షీని, కో కన్వీనర్‌గా మీనాక్షి ...13లో

నాలుక కోస్తా కండ్లు పీకేస్తా..

ఆగ్రహంతో ఊగిపోయిన కేంద్ర మంత్రి షెకావత్

- సనాతన ధర్మాన్ని వ్యతిరేకిస్తే తరిమేస్తామని హెచ్చరిక



జైపూర్ : సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే వారిపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అవాకులు చవాకులు పేలారు. అలాంటి వారి నాలుక కోస్తానని, కళ్లు పీకేస్తానని బెదిరించారు. రాజస్థాన్‌లోని బర్మర్‌లో మంగళవారం నిర్వహించిన ఓ ర్యాలీలో కేంద్ర మంత్రి పెట్రేగిపోయారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన ప్రకటనపై ఆయన ఆగ్రహంతో ఊగిపోయారు. షెకావత్ ప్రసంగం సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. సనాతన ధర్మానికి ఎదురవుతున్న సవాళ్లను కలసికట్టుగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. 'సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడే వారి నాలుక కోసేయాలి. ఆ ధర్మానికి వ్యతిరేకంగా ఎవరైనా కళ్లు విప్పితే వాటిని ...13లో

పెంచిన వేతనాలకు బడ్జెట్ ఇవ్వకపోతే
పాఠశాలల్లో వంట బంద్

ప్రగతిభవన్‌నూ ముట్టడిస్తాం

- ధర్నాచౌక్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల భారీ ధర్నా
- రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది మంది రాక
- మీ జీతాలు పెంచుకుంటారు..మా సంగతేంటి ?: సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఆగ్రహం
- ఎర్రజెండాలు స్వార్థ రాజకీయాలు చేయవు:జె.వెంకటేశ్ స్పష్టీకరణ వేతనాలివ్వకపోతే గంటెలు మడతేయాలి:ఎస్ వి రమ పిలుపు



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వేతనాలకు బడ్జెట్ కేటాయించి వెంటనే నిధులివ్వకపోతే ప్రభుత్వ పాఠశాలల్లో వంటను బంద్ చేస్తామని మధ్యాహ్న భోజన కార్మికులు హెచ్చరించారు. అవసరమైతే ప్రగతిభవన్‌నూ ముట్టడిస్తామని ప్రకటించారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో నిర్వహించిన ఆందోళన ద్వారా అల్టిమేటమ్ ఇచ్చారు. ఏండ్ల తరబడి తమ కష్టాలు, బాధలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా హాజరయ్యారు. దాదాపు అన్ని ...5లో

భోపాల్‌లో భారీ ర్యాలీ

- సీట్ల పంపకానికి సంబంధించిన ప్రక్రియకు శ్రీకారం
- ఇండియా కూటమి సమన్వయ కమిటీ మొదటి భేటీ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్

న్యూఢిల్లీ : పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, బీజేపీ ప్రభుత్వ అవినీతిపై అక్టోబర్ మొదటి వారంలో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో తొలి బహిరంగ సభ, ర్యాలీ జరిపేందుకు ప్రతిపక్షాల ఇండియా కూటమి సమన్వయ కమిటీ నిర్ణయించింది. బుధవారం నాడిక్కడ ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ నివాసంలో ...6లో

రేపే టెట్

సర్వంసిద్ధం చేసిన విద్యాశాఖ

- 4,78,055 మంది అభ్యర్థులు
- 2,052 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- పరీక్ష జరిగే స్కూళ్లు, కాలేజీలకు నేడు, రేపు సెలవు

వివరాలు 13లో..



అది ఎర్రజెండా వారసత్వం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో బీజేపీ, బీఆర్‌ఎస్‌లకు సంబంధమేంటి?

- జమిలి ఎన్నికలు ప్రమాదకరం
- సనాతన ధర్మం అంటే కుల వ్యవస్థే : సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

నవతెలంగాణ-సిటీబ్యూరో


అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసమే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ 'సెప్టెంబర్ 17' పేరుతో సభలు పెడుతున్నాయని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు అన్నారు. సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం అధ్యక్షతన ఏఎస్‌రావు నగర్‌లోని అనుపురం కమ్యూనిటీ హాల్‌లో బుధవారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. బూర్జువా పార్టీలకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంపై గౌరవం లేదన్నారు. తెలంగాణలో ఇప్పటికీ భూస్వాములు, దొరలు ఉన్నారన్నారు. అప్పట్లో కమ్యూనిస్టులు ప్రజా పోరాటాలతో నిజాం, కాంగ్రెస్ ప్రభుత్వాలను లొంగదీసినట్టు చెప్పారు. రైతుల పక్షాన కమ్యూనిస్టులు నిలబడ్డారు కాబట్టే నేడు తెలంగాణలో రైతులకు భూములు మిగిలాయని చెప్పారు. అందుకే ప్రజలు కమ్యూనిస్టులకు అభిమానులుగా ఉన్నారన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌కు సెప్టెంబర్17తో సంబంధం ఉన్నట్టు ఆ పార్టీల నేతలు కొత్త బిచ్చగాళ్లలాగా మాట్లాడుతున్నారని విమర్శించారు. సంస్థానాలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అన్నారు. అందుకే కమ్యూనిస్టులపై ఆర్ఎస్ఎస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. ప్యూడలిజానికి హిందూ, ముస్లిం అనే తేడా లేదన్నారు. బీజేపీ ప్రజాస్వామ్యానికి ...13లో

18 తరువాతే
కస్టడీ పిటిషన్‌పై విచారణ

ఏసీబీ కోర్టుకు హైకోర్టు ఆదేశం

- చంద్రబాబు క్వాష్ పిటిషన్ విచారణ 19కి వాయిదా



అమరావతి : ఏపీ సిల్క్ డెవలప్‌మెంట్ సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) నిధుల దుర్వినియోగం కేసులో సీఐడీ నమోదు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణను ఈ నెల 18వ తేదీ వరకు చేపట్టరాదని ఏసీబీ కోర్టును హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈలోగా ప్రతివాదులైన మంగళగిరి సీఐడీ ఎస్‌హెచ్‌ఒ, ఫిర్యాదుదారుడైన ఏపీఎస్ఎస్‌డీసీ ఛైర్మన్ కె అజయ్‌రెడ్డి తదితరులు తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. జస్టిస్ కె శ్రీనివాస్‌రెడ్డి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. సీఐడీ నమోదు చేసిన కేసును కొట్టేయాలని, ఏసీబీ కోర్టు విధించిన రిమాండ్‌ను రద్దు చేయాలని కోరుతూ టీడీపీ అధినేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి ...13లో



ఇంటర్ ఉద్యోగులకు బదిలీలు జరపాలి

- సీఎం కేసీఆర్‌కు టిప్స్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియట్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు సాధారణ బదిలీలు జరిపించాలని "తెలంగాణ ఇంటర్మీడియట్ గవర్నమెంట్ లెక్చరర్ల అసోసియేషన్ (టిగ్లా), తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి (టిప్స్)" రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ మేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంఘాల ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. కాలేజీల ప్రిన్సిపాళ్లకు టిగ్లా, టిప్స్ నాయకులు వినతిపత్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టిప్స్ కన్వీనర్లు మాచర్ల రామకృష్ణగౌడ్, కొప్పిశెట్టి సురేష్, గాదె వెంకన్న, కె నగేష్, ఎండీ రహీమ్ ఆన్‌లైన్ ద్వారా వినతిపత్రాన్ని పంపించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధ్యాపకులు, ఉద్యోగులకు టిగ్లా రాష్ట్ర అధ్యక్షులు మైలారం జంగయ్య, ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

జేఎల్ పరీక్షకు రెండోరోజు 60.20 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో ప్రకటించిన జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న రాతపరీక్షలకు బుధవారం రెండోరోజు ఉదయం 59.60 శాతం మంది, మధ్యాహ్నం 60.20 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) కార్యదర్శి అనితా రామచంద్రన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీఆర్టీ) ద్వారా నిర్వహిస్తున్న ఈ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు 19,776 మంది దరఖాస్తు చేయగా, 11,786 (59.60 శాతం) మంది హాజరయ్యారని వివరించారు.

కోటాలో మరో ఆత్మహత్య

కోటా: రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఆత్మహత్య చేసుకున్న వారి సంఖ్య 25కి చేరింది. వివరాల్లోకి వెళ్తే.. రాంచి ప్రాంతానికి చెందిన 16 ఏళ్ల విద్యార్థిని శిక్షణ కోసం హాస్టల్‌లో ఉంటోంది. ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతోన్న ఆమె..మంగళవారం రాత్రి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే ఆమె మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన 'కోటా' లో.. పొరుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు వచ్చి శిక్షణ పొందుతారు. ఈ క్రమంలో అక్కడ చోటుచేసుకుంటున్న విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.కోటా అధికారులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 2022 లో 15 , 2019 లో 18, 2018 లో 20, 2017 లో ఏడుగురు, 2016 లో 17, 2015 లో 18 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీటితోపాటు అనేక ఘటనల్లో విద్యార్థులు ఆత్మహత్యకు యత్నించిన సందర్భాలూ ఉన్నాయి. 2023లోనే అత్యధికంగా ఆత్మహత్య కేసులు నమోదయ్యాయని పోలీసులు తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా యంత్రాంగం రెండు నెలలపాటు కోటాలోని శిక్షణా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి టెస్టులు నిర్వహించకూడదని ఆదేశాలు జారీ చేసింది. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సెప్టెంబరు, అక్టోబరులో విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని జిల్లా అధికారులు తెలిపారు.మరోవైపు విద్యార్థుల బలవన్మరణాలను ఆపేందుకు కోటాలోని వసతి గహాల్లో , భవనాల చుట్టూ ఇనుప వలలు, గదుల లోపల స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చుతున్నారు. భవనాల పై అంతస్తు నుంచి దూకినా గాయపడకుండా కింద ఆవరణల్లోనూ వలలు కడుతున్నారు.



ఇండ్లస్థలాల పోరు తీవ్రం

ఎర్రజెండా చేతబూని ఏకమైన పేదలు

- గుడిసె దక్కేవరకు పోరాటం : తెలంగాణ ప్రజాసంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ వీరయ్య
- ములుగు 'వాజేడు'లో కొనసాగుతున్న ఆందోళన

నవ తెలంగాణ విలేకరి-వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలం పూసురు గ్రామంలో గుడిసెవాసుల పోరాటం తీవ్రమవుతున్నది. గుడిసెవాసుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా ఈ పోరాటం నడుస్తున్నది. ఎర్రజెండా చేతబూని వందలాది పేదలు ఆ ప్రాంతంలో ఏకమయ్యారు. నినాదాలు, పాటలతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. తెలంగాణ ప్రజాసంఘాల పోరాట కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్. వీరయ్య పోరాట కేంద్రాన్ని బుధవారం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ 'పేదలకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాలకు స్థలం లేదు.. కార్పొరేట్లకు మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచితంగా భూములు కేటాయిస్తున్నది' అని విమర్శించారు. 'రాష్ట్ర వ్యాపితంగా 65 కేంద్రాల్లో భూపోరాటం జరుగుతున్నది... మీకు అండగా వేలాది మంది గుడిసె వాసుల మద్దతు ఉంది. మీరు ఒంటరి వాళ్ళు కాదు' అని పేదలకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వ స్థలం పేదోడికి ఇవ్వలేకుంటే ఆ భూమి ఎందుకని ప్రశ్నించారు. పోరాడితే పోయేదేమి లేదని, పోరాటం చేసేవారికి ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు పేదల బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, కానీ కల్లబొల్లి మాటలతో కాలం వెల్లదీయడం సరికాదన్నారు. వాజేడు మండలంలో వేయి మంది పేదలు గుడిసలు వేసుకున్నారంటే..ఇంటి స్థలాలు సమస్య ఎంత ఉందో అర్థమవుతుందని అని అన్నారు. గుడిసెలు తొలగించాలని ఆలోచన చేస్తే ఊరుకోబోమని, రాష్ట్ర వ్యాపిత ఉద్యమంగా మలుస్తామని అధికారులను హెచ్చరించారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, మల్లు స్వరాజ్యం, పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బీరెడ్డి సాంబశివా, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, జిల్లా కమిటి సభ్యులు గ్యానం వాసు, కృష్ణబాబు దేవయ్య, సౌమ్య దామోదర్, కృష్ణబాబు, సంతోష్, కుమారి ముత్తయ్య బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు గుడిసెలు దక్కేవరకూ పోరాడుతాం...

ప్రజాసంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య

నవతెలంగాణ-వాజేడు

పేదలకు గుడిసెలు దక్కేవరకూ పోరాడాలని ప్రజాసంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య గుడిసెవాసులకు పిలుపునిచ్చారు. ములుగు జిల్లా వాజేడు మండలం పూసురు రెవెన్యూ గ్రామంలో మూడు రోజులుగా గుడిసెవాసులు చేపట్టిన పోరాటాన్ని బుధవారం వీరయ్య సందర్శించి మాట్లాడారు. పేదల ఇంటి స్థలాలకు స్థలం లేదంటున్న ప్రభుత్వం.. కార్పొరేట్ శక్తులకు ఉచితంగా ఇవ్వడానికి మాత్రం స్థలం ఉందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 కేంద్రాల్లో భూపోరాటం జరుగుతుందన్నారు. వేలాది మంది గుడిసెవాసులు ఎర్రజెండా అండతో పోరాడాలని, వారి అండగా ఉంటామని స్పష్టంచేశారు. పేదల బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నా.. గుడిసెలకు ఇంటి జాగా అడిగితే రెవెన్యూ అధికారులు పోలీసులతో ఖాళీ చేయాలని బెదిరింపులకు పాల్పడటం సరి కాదన్నారు. వాజేడు మండలంలో వెయ్యి మంది పేదలు గుడిసెలు వేసుకున్నారంటే.. ఇంటి స్థలాల సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందన్నారు. గుడిసెలు తొలగించాలని యత్నిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, మల్లు స్వరాజ్యం.. పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, కృష్ణబాబు, దేవయ్య, సౌమ్య, దామోదర్, కృష్ణబాబు, సంతోష్, కుమారి ముత్తయ్య బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

'జమిలి' పేరుతో ప్రజల్లో గందరగోళానికి యత్నం

- మతిస్థిమితం లేని వ్యక్తి కోమటిరెడ్డి వెంకటరెడ్డి : శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోంది.. షెడ్యూల్ ప్రకారం ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించాలి కానీ జమిలి ఎన్నికలు, మినీ జమిలి ఎన్నికలంటూ.. అన్ని రాజకీయ పార్టీలను.. ప్రజలను గందరగోళంలోకి నెట్టేందుకు యత్నిస్తోంది' అని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్ కోసం తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికార పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ప్రయారిటీ లేదని పరేషాన్‌లో ఉన్న నేతలు కేసీఆర్, కేటీఆర్‌పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మతిస్థిమితం, స్థిరత్వం లేని వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని, ఆయన ఎప్పుడు ఏం మాట్లాడుతారో ఆయనకే తెలియదని విమర్శించారు. కేటీఆర్ కృషి వల్ల అన్ని స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీనే గెలవబోతుందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్‌లో తెలంగాణ వ్యతిరేకులు ఉన్నారంటున్న కోమటిరెడ్డి.. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వైఎస్ షర్మిలను ఎందుకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి బద్ధ వ్యతిరేకులు, రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకించిన వారు, ఎందరో ఆత్మబలిదానాలకు కారకులైన వారు నేటికీ కాంగ్రెస్ పార్టీలో కొనసాగు తున్నారని చెప్పారు. ఈనెల 17న జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి స్తామన్నారు.

బోడకొండ ఖిల్లాపై కౌలు రైతుల సజీవ ఖననం

రైతులతో గొయ్యి తీయించి.. అదే గోతిలో పూడ్చిన రజాకార్లు

- రైతుల సజీవ ఖననంతో ఎగిసిన ఉద్యమం
- రజాకారు క్యాంపులపై కమ్యూనిస్టుల మెరుపు దాడి
- సుందరయ్య సూచన మేరకు రాచకొండ గుట్ట కేంద్రంగా పనిచేసిన కమ్యూనిస్టు దళాలు
- లక్షల ఎకరాల్లో భూ పంపిణీ



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

పన్నుల పేరుతో నిజాం సర్కారు రైతులను చిత్ర హింసలకు గురిచేసి అమాయక రైతులను పొట్టన పెట్టుకుంది. రంగారెడ్డి జిల్లాలో రైతాంగ సాయిధ పోరాటం ఉధృతంగా సాగుతున్న సమయంలో నిజాం సర్కారుకు ఎందుకు భూ శిస్తు చెల్లించాలని.. ఎదురుతిరిగిన రైతులు సోమయ్య, మల్లయ్యను రజాకార్‌లు బంధించి బోడకొండ ఖిల్లాపై సజీవ ఖననం చేశారు. రైతుల చేతులతో గొయ్యి తీయించి.. అదే గోతిలో వారిని సజీవంగా పాతిపెట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది.

రైతాంగ సాయుధ పోరాటాన్ని అణిచివేసేందుకు కాశీం రిజ్వీ నేతృత్వంలో శివన్న గూడ కేంద్రంగా పనిచేస్తున్న రజాకార్‌ల క్యాంపు కౌలు రైతులను చిత్ర హింసలకు గురిచేసింది. మంచాల మండలానికి చెందిన సోమయ్య, మల్లయ్య రజాకార్‌లకు వ్యతిరేకంగా భూమి శిస్తూ చెల్లించొద్దని రైతులను కూడగట్టే ప్రయత్నం చేశారు. దాంతో గ్రామంలో మాటుగాసిన రజాకార్‌లు సోమయ్య, మల్లయ్యను బంధించి.. శివన్నగూడ గ్రామ పంచాయతీ వద్ద వారి వీపున బండరాళ్ల మోపి, రెండు రోజులు అలాగే హింసించారు. ఎలాగోలా అక్కడి నుంచి తప్పించుకున్న రైతులను వారం రోజుల తర్వాత మళ్లీ పట్టుకుని బోడకొండ ఖిల్లాకు తీసుకెళ్లి.. రైతుల చేతులతోనే గొయ్యి తీయించి, వారు తీసిన గోతిలోనే రైతులను సజీవంగా బొందపెట్టారు. ఈ ఘటనతో రాచకొండ గుట్ట కేంద్రంగా పనిచేస్తున్న కాచం కృష్ణమూర్తి, భీంరెడ్డి రాంరెడ్డి దళం రజాకార్‌ల క్యాంపుపై మెరుపు దాడి చేసి రజాకారుల వద్ద బందీగా ఉన్న మరికొంత మంది కౌలు రైతులను రక్షించారు. శివన్న గూడెం రజాకార్‌ల క్యాంప్‌పై దాడి చేసిన కమ్యూనిస్టు దళాలు పేదలకు భూ పంపిణీ చేశాయి. ఈ ఘటనతో జిల్లాలో ఉద్యమం ఉధృతంగా సాగింది. ఈ ఉద్యమంలో ప్రజలు వెల్లువలా కదిలి రావడంతో నాటి నైజాం ప్రభుత్వం గడగడలాడింది. దాంతో ఉద్యమాన్ని అణిచి వేయాలని ప్రభుత్వం రజాకారులను ఊర్ల మీదకు పంపింది. ఈ ముష్కరులు ఊర్ల మీద పడి దాడులకు ఉపక్రమించారు.

సుందరయ్య సూచనల మేరకు కృష్ణమూర్తి రాచకొండ గుట్టల్లో రక్షణ తీసుకుంటూ ఈ ప్రాంతంలో ఉద్యమాన్ని కొనసాగించారు. రాచకొండ ప్రాంతంలో దళాలను సిద్ధం చేశారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, మాడ్గుల, దారుర్ ప్రాంతాల్లో ఉద్యమాన్ని విస్తరించారు. యువత ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఆయా ప్రాంతాల్లో భూస్వాములకు ముచ్చెమటలు పట్టించారు. బర్ల శివయ్య, పోచమోని జంగయ్య, అడివయ్య, కుకడాల జంగారెడ్డి, పోచయ్య, అరుట్ల గ్రామానికి చెందిన దానయ్య సాయుధ పోరాటంలో కీల భూమిక పోషిస్తూ ఈ ప్రాంత ప్రజల్లో చైతన్యాన్ని నింపారు.

12 ఏండ్ల కల.. నిమిషం ఆలస్యంతో ఆవిరి

- జేఎల్ పరీక్షా సెంటర్‌లోకి 8 మందికి నిరాకరణ

నవతెలంగాణ- కోదాడ

తమ కలలు నెరవేర్చుకోవాలన్న పన్నెండేండ్ల నిరీక్షణకు ఒక్క నిమిషం ఆలస్యంతో దూరమయ్యారు. బుధవారం జరిగిన టీఎస్ పీఎస్సీ జేఎల్ పరీక్షకు నిమిషం ఆలస్యంగా వచ్చారని అభ్యర్థులను పరీక్షాసెంటర్‌లోకి రానివ్వలేదు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని సనా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన టీఎస్పీఎస్సీ జేఎల్ పరీక్షకు ఆలస్యంగా వచ్చిన ఎనిమిది మంది అభ్యర్థులను అధికారులు అనుమతించలేదు. దాంతో అభ్యర్థులు ఎనిమిది మంది కాలేజీ గేటు ముందు ఆందోళనకు దిగారు. 12 సంవత్సరాల నిరీక్షణ ఒక్క నిమిషంలోనే అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షకు సమయానికే వచ్చామని, ఆ సమయంలో గేటు గుండా బీటెక్ విద్యార్థులను పంపించడం వల్ల తమకు లోపలికి వెళ్లేసరికి ఒక నిమిషం ఆలస్యం అయిందని చెప్పారు. కాలేజీ యాజమాన్యం మహిళలనే గౌరవం లేకుండా దురుసుగా ప్రవర్తించిందని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాన్ని బతిమలాడినా కనుకరించకపో వడంతో అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులను, అధికారులను నిలదీశారు. సమయం అయిపోయిన తర్వాత వస్తే తమ బంధువులను కూడా పంపించలేదని కాలేజీ యాజమాన్యం చెప్పింది. దాంతో చేసేది ఏమీ లేక అభ్యర్థులు వెనుతిరిగి వెళ్లిపోయారు.

దున్నేసిన పంటను చూసి ఏం రిపోర్టు ఇస్తారు?

- వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలనకు వచ్చిన.. వ్యవసాయ శాస్త్రవేత్తలకు ఉప్లూర్ రైతుల సూటి ప్రశ్న
- అధికారులపై రైతుల ఆగ్రహం



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

దున్నేసిన పంటను చూసి ఇప్పుడు ఏం రిపోర్టు ఇస్తారని వ్యవసాయ శాస్త్రవేత్తలను ఉప్లూర్ రైతులు సూటిగా ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్లూర్‌లో గ్రామంలో నకిలీ విత్తనాలతో, వర్షాలతో దెబ్బతిన్న సోయాపంటను పరిశీలించేందుకు శాస్త్రవేత్తల బృందం, వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించారు. కాగా, అప్పటికే గ్రామంలో అనేక మంది రైతులు సోయా పంట పూత, కాత రాకపోవడంతో దున్నేశారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టు అధికారులు ఇప్పుడొచ్చి పంటలను పరిశీలించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో అందరూ రైతులు ఖరీఫ్ మెట్ట పంటగా సోయాబీన్ పంటను సాగు చేశారు. సోయాబీన్ పంటలో కొన్ని రకాలు పూత, కాత మొత్తం రాలేదు. కొన్ని రకాలు మంచి పంట వచ్చింది. ఈ పంట రాని విత్తనాలు రైతులను ప్రతేడాది నిండా ముంచుతున్నాయని కొద్ది రోజులుగా రైతులు ఆందోళన చేస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్త బాలాజీ నాయక్, రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అంజయ్య, శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, దినేష్‌ను భీంగల్ ఏడీఏ మల్లయ్య బుధవారం గ్రామానికి తీసుకొచ్చారు. అయితే ఇప్పటికే పూర్తిగా నష్టపోయిన రైతులు సోయా పంటను దున్నేశారు. దున్నేసిన పంటను శాస్త్రవేత్తలు, అధికారులు వచ్చి పరిశీలించడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దున్నేసిన పంటను ఇప్పుడు వచ్చి ఏమని రిపోర్టు ఇస్తారని ప్రశ్నించారు. రైతులను నిండా ముంచుతున్న నకిలీ విత్తన కంపెనీలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని శాస్త్రవేత్తలను, అధికారులను నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని, నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.



హిందూ ముస్లింల కొట్లాట పెట్టి.. గెలవాలనుకుంటున్న బీజేపీ

- తెలంగాణలో కాషాయపార్టీకి ఓటమి భయం : మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణలో ప్రజలను నమ్ముకున్న నాయకుడే ఎన్నికల్లో నిలబడతాడని, జమిలిని నమ్ముకున్న నాయకుడు కాదని, నల్లాలు ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా? నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ కావాలా? అని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణలో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే హిందూ ముస్లింల మధ్య కొట్లాట పెట్టి బీజేపీ గెలవాలనుకుంటోందని తెలిపారు. బుధవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని కిషన్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల సన్నాహక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హుస్నాబాద్‌లో గత పాలకులు కడుపులు నింపుకునే పనిలో ఉన్నందున అభివృద్ధి జరగలేదన్నారు. పేదల కడుపు నింపే నాయకుడు సతీష్ అని, అందుకే అభివృద్ధి జరిగిందన్నారు. ఎమ్మెల్యే అంటే సతీష్‌కుమార్ లాగా ఉండాలని, నిజాయితీగల శాసనసభ్యుడని కొనియాడారు. రాష్ట్రంలో మూడోసారి ముఖ్యమంత్రి ఎవరని ఎవరి నడిగినా కేసీఆర్ అనే సమాధానం వస్తుందన్నారు. హుస్నాబాద్‌లో కూడా మూడోసారి సతీష్‌కుమార్‌ను గెలిపించుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ఈ నెల 16న ప్రారంభం చేయనున్నారని, దీన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు ఆగమాగం అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు లక్ష్మీకాంతరావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక శాసనసభ్యులు ఒడితెల సతీష్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనం

- మూడ్రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతున్నది. రాబోయే 24 గంటల్లో ఇది కాస్తా మరింత బలపడి దక్షిణ ఒడిశా, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా మరింత చురుగ్గా కదిలే అవకాశముంది. రాబోయే మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. అదే సమయంలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. పలు జిల్లాలో భారీ వర్షాలు పడే సూచనలు కనిపిస్తుండటంతో అధికారులు అలర్ట్ చేశారు.

సమ్మెను ఉధృతం చేస్తాం

అసంతృప్తికరంగా మంత్రి హామీలు

- పోరాడే సంఘాలను పిలవకపోవడం అప్రజాస్వామికం: తెలంగాణ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మళ్లీ పాత పద్ధతిలోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేసేలా మంత్రి హామీలున్నాయనీ, అంగన్వాడీల కీలక సమస్యలను పరిష్కరించని నేపథ్యంలో సమ్మెను ఉధృతం చేస్తామని తెలంగాణ అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు పి.జయలక్ష్మి(సీఐటీయూ), ఎస్.కరుణకుమారి(ఏఐటీయూసీ) ప్రకటించారు. సెప్టెంబర్ 11 నుంచి సమ్మె చేస్తున్న, సమస్యలపై పోరాడుతున్న సంఘాలను మంత్రి చర్చలకు పిలవకపోవడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు. అసలు పోరాటంలోనే లేని సంఘాలతో చర్చలు జరపడం ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. అతి ముఖ్యమైన డిమాండ్లు అయిన పర్మినెంట్, కనీస వేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు అంశాలను కనీసం ప్రస్తావించకపోవడం దారుణమని పేర్కొన్నారు. బతికున్నప్పుడు సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్లను పక్కనపెట్టి కేవలం చనిపోయిన తర్వాత దహన సంస్కారాలు నిర్వహించడానికి టీచర్లకు రూ.20 వేలు, ఆయాలకూ రూ.10 వేలు ప్రభుత్వం నిర్ణయం చేయడం దుర్మార్గమని తెలిపారు. చావులోనూ టీచర్లకు, ఆయాలకు అమౌంట్‌లో వ్యత్యాసం చూపించటం సరైంది కాదని పేర్కొన్నారు. రూ.2 లక్షల ఇన్సూరెన్స్ అని చెప్పారుగానీ జీవో మాత్రం రాలేదని తెలిపారు. మినీ వర్కర్ల సర్క్యులర్‌లో మినీలను మెయిన్ టీచర్స్‌గా నియామకం, హెల్పర్ల నియామకంపైన స్పష్టత లేదని పేర్కొన్నారు. షరతులు అనే అంశం మినీ టీచర్లకు ప్రమాదకరంగా మారబోతుందని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో కొత్తగా చెప్పిందేమీ లేదని పేర్కొన్నారు.



16న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంగ్రామ సభ

- వాల్‌పోస్టరావిష్కరణలో ఫెడరేషన్ నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను పెంచడంతో పాటు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంగ్రామ సభను నిర్వహిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె.వెంకటేశ్ ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లో సంగ్రామ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జె.వెంకటేశ్‌తో పాటు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జె. కృష్ణారెడ్డి, జె. కుమారస్వామి, మహేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ..లక్షా నలభై వేల మందికిపైగా ఉన్న ప్రభుత్వ ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, డైలీవేజ్ తదితర సిబ్బందిని దశల వారీగా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిలోగా సమాన పనికి - సమాన వేతనం అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి వాగ్దానాన్ని పక్కనపెట్టి ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను శాశ్వతం చేసే దిశగా ముందుకెళు తున్నారని విమర్శించారు. విజ్ఞాపనలు, ఆత్మీయ సమ్మేళనాలతో ఈ ప్రభుత్వం దిగి రాదని తేలిపోయిందన్నారు. 16న జరిగే సంగ్రామ సభలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు సంబంధించి 33 జిల్లాల్లో 44 రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. శాఖలు, హోదాలు, ఇతర అనుబంధాలకతీతంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సంఘటితంగా ప్రభుత్వంపై పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.



మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరి చెప్పాలి : ఎమ్మెల్సీ కవిత

- జగిత్యాల జిల్లా చల్‌గల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జగిత్యాల

మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ తన వైఖరి చెప్పాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చల్‌గల్ మ్యాంగో మార్కెట్‌లో బుధవారం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీలు కవిత, ఎల్.రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కీలకమైన అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. 'కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశాల కోసం రెండ్రోజుల్లో మొత్తం గాంధీ పరివారం తెలంగాణకు వస్తుంది. తెలంగాణ డిక్లరేషన్ల పేరిట ఇస్తున్న హామీలను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా.. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పనులను సోనియాగాంధీ, రాహుల్ గాంధీ కలలోనైనా ఊహించగలరా" అని ప్రశ్నించారు. ముందు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పి తెలంగాణకు రావాలన్నారు. రాహుల్‌గాంధీ అప్‌డేట్స్ లేని అవుట్ డేటెడ్ నాయకుడని విమర్శించారు. రాహుల్‌గాంధీకి ఆలోచన లేదని, సీఎం కేసీఆర్ వేగాన్ని రాహుల్ గాంధీ అందుకోలేరని అన్నారు. కేంద్రంలో ప్రధాన మంత్రి మోడీని రాహుల్ గాంధీ ఆపలేకపోతున్నారని, జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను గత ఎన్నికల్లో కంటే ఎక్కువ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

అంగన్వాడీల సమ్మెకు పశుమిత్రల మద్దతు

- పశుమిత్ర వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి తెలిపారు. బుధవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల పర్మినెంట్, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు చెల్లింపు, తదితర డిమాండ్లన్నీ న్యాయసమ్మతమైనవేనని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులపై ప్రభుత్వం సాగిస్తున్న అణచివేత, దమనకాండ వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. ఇది అంగన్‌వాడీ ఉద్యోగులపై దాడి మాత్రమే కాదనీ, ఇది ఉద్యోగ, కార్మికుల హక్కులపై దాడి అని పేర్కొన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిర్బంధాన్ని ఆపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.



'కొలువుల' డ్రామా!

సంపాదకీయం

'అంతన్నాడింతన్నాడే గంగరాజు... ముంతమామిడి పండన్నాడే గంగరాజు...' రాష్ట్ర బీజేపోళ్ల హుషారు చూస్తే ఈ పాటే గుర్తుకు వస్తోంది. ఏ ఎండకు ఆ గొడుగు పట్టటం... జనాల్ని ఏమార్చటం వారికి తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదనుకుంటా! అందుకే తెలంగాణ కాషాయ దళపతి కిషన్‌రెడ్డి... బుధవారం హైదరాబాద్‌లో ఒక బృహత్తర కార్యక్రమాన్ని భుజాన వేసుకున్నారు. నగరంలోని ఇందిరాపార్కు వద్ద ఆయన 24 గంటల దీక్షను చేపట్టారు. అదీ నిరుద్యోగ సమస్యపై. 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టు ఇలా నిరుద్యోగంపై బీజేపీ ఆందోళన చేపట్టడమంటే దెయ్యాలు వేదాలు వల్లించటమే. తాము అధికారంలోకొస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని నమ్మబలికి, గద్దెనెక్కింది కమలం పార్టీ. ఆ చొప్పున ఇప్పటికి గత పదేండ్ల నుంచి దేశవ్యాప్తంగా 20 కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలి. కానీ అచ్చేదిన్ అంటూ ఇప్పటిదాకా కొంగ జపం చేసి.. ఇప్పుడు అమృత్‌కాల్ అంటూ ఊదరగొడుతున్న ప్రధాని మోడీ, 20 కోట్ల కొలువులను సృష్టించటం మాట అటుంచి... ఉన్న ఉద్యోగాలకు ఎసరు పెట్టారు.

దేశంలో నిరుద్యోగానికి సంబంధించిన గణాంకాలను పరిశీలిస్తే విస్తుగొలిపే వాస్తవాలు బయట కొస్తున్నాయి. ఆర్థికాభివృద్ధిలో బ్రిటన్‌ను దాటేశామంటూ కేంద్ర ప్రభుత్వ పెద్దలు మీసాలు మెలేస్తున్నారు. కానీ ఉద్యోగాల కల్పనలో మాత్రం మన పరిస్థితి నానాటికీ తీసికట్టు అనే విధంగా ఉంది. 2016 నుంచి 2022 వరకూ ఉపాధి లేక మహిళలు, యువత ఎక్కువగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో గత ఏడేండ్ల నుంచి దేశంలో నిరుద్యోగ రేటు 42.6 శాతంగా నమోదైంది. ఇక పని చేసే రంగంలో మహిళల శాతం పదేండ్ల క్రితం 26 శాతంగా ఉంటే... ఇప్పుడది 19 శాతానికి పడిపోవటం ఆందోళనకరం. కరోనాతో విలవిల్లాడిన భారత్‌కు ఈ నిరుద్యోగం మరింత శాపంగా మారింది. ఈ క్రమంలో ఈ యేడాది చివరి నాటికి కేంద్ర ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలన్నింటినీ భర్తీ చేస్తాం.. నిరుద్యోగాన్ని పూర్తిగా నిర్మూలిస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చిన కాషాయ పరివారం... ఆ దిశగా చర్యలు చేపట్టిన దాఖలాలు ఒక్కటీ లేవు. పైగా అత్యంత కీలకమైన రక్షణ రంగంలోని కొలువులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేసేందుకు అగ్నిపథ్‌ను తీసుకొచ్చి... యువతలో అగ్నికి ఆజ్యం పోశారు. జాబుల గురించి అడిగితే... ఊబర్, ఓలా, స్విగ్గీ, జొమోటాలు ఉన్నాయిగా..? ఆ పనులు చేసుకుని డబ్బులు సంపాదించండి, అవసరమైతే బజ్జీలేసుకుని బతకండంటూ ఉచిత సలహాలివ్వటం 'బత్తాయి'లకు అలవాటైంది. ఇలాంటి అంశాలపై మన 'మిత్రోన్' నోరు మెదపరు. ఏ ఒక్క రోజూ స్పందించరు. అయినా మన పిచ్చిగానీ, ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేసి, లాభాల్లో ఉన్న ఆయా కంపెనీలను తెగనమ్మి, అంబానీ, ఆదానీలకు అప్పనంగా లాభాలు చేకూర్చటమే పనిగా పెట్టుకున్న ప్రధానికి మన నిరుద్యోగుల ఆకలి కేకలు వినబడతాయనుకోవటం ఒట్టి భ్రమ.

ఇలాంటి వాస్తవాలను మరుగుపరుస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యపై దీక్ష చేస్తానంటే అది విడ్డూరం కాకపోతే మరేమిటి..? ఇదే సమయంలో ఘనత వహించిన బీఆర్‌ఎస్ సర్కార్ కూడా తక్కువేం తినలేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో నిరుద్యోగ భృతి పథకాన్ని ప్రవేశపెడతామని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఆ అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో కూడా చేర్చారు. కానీ ఇప్పటి వరకూ దాని ఊసే లేదు. తెలంగాణ వచ్చిన కొత్తలో ఒక్క రోజులోనే సమగ్ర కుటుంబ సర్వే అంటూ నానా హడావుడి, హంగామా చేసిన సర్కారు... ఆ సర్వేలో వచ్చిన వివరాలను మాత్రం ఇప్పటి వరకూ ప్రకటించకపోవటం గమనార్హం. ఆ విషయాన్ని పక్కకు పెడితే ఒక్కరోజులో అంతటి పెద్ద సర్వేను చేపట్టిన ప్రభుత్వానికి... ఈ రాష్ట్రంలో ఎంత మంది నిరుద్యోగులున్నారు..? వారిని ఎన్ని కేటగిరీలుగా విభజించాలనేది పెద్ద సమస్యా..? కానే కాదు గదా? కానీ 2018 నుంచి ఇప్పటి వరకూ బీఆర్‌ఎస్ సర్కారు నిరుద్యోగులను లె..క్కి..స్తూ..నే ఉంది. మరోసారి అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నా ఆ లెక్క ఇంకా తేలనే లేదు. ఇప్పుడు మళ్లీ నిరుద్యోగులను బుట్టలో వేసుకునేందుకు కేసీఆర్ సారు కొంగొత్త పథకాన్ని తెరమీదకు తెస్తున్నారని వినికిడి. ఇలా ఢిల్లీలో మోడీ, హైదరాబాద్‌లో కేసీఆర్... నిరుద్యోగులతో ఆటలాడుకోవటాన్ని మానుకోవాలి. లేదంటే వారికి నిరుద్యోగులే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారు.

నిజానికి 1948లో నెహ్రూ సైన్యాలకు కేవలం రోజుల వ్యవధిలోనే నిజాం లొంగిపోయాడు కదా? కానీ ఆపైన 1951 దాకా మూడేండ్ల పాటు అవి తెలంగాణలో చేసిన యుద్ధం ఎవరి మీద? కమ్యూనిస్టుల మీద, తెలంగాణ ప్రజల మీదనే కదా! ఇక్కడ గమనించవలసిన అసలు విషయం ఏమిటంటే... తెలంగాణ సాయుధ పోరాటం ముందు నిజాం తలవంచక తప్పదనీ, ఆ ప్రజా యుద్ధం ధాటికి నిరంకుశ ఫ్యూడల్ పాలన కూలిపోవడం తథ్యమనీ తేలిపోయాకే భారత యూనియన్ సైన్యాలు రంగప్రవేశం చేసాయి. ఎందుకంటే ఇక్కడ ప్రజలు గెలిస్తే తెలంగాణ కమ్యూనిస్టుల చేతిలోకి వెళుతుందనీ, అది రేపు తమ ఢిల్లీ కోటను కూడా ముట్టడిస్తుందనే భయం వారిది. నిజం చెప్పాలంటే ఇది యూనియన్ సైన్యాలు తెలంగాణ ప్రజల నుండి నిజాం రాజుకు కల్పించిన విమోచన. కమ్యూనిస్టు ఉద్యమ ప్రకంపనలు హస్తినదాకా చేరకుండా నెహ్రూ ప్రభుత్వం తనకు తాను కల్పించుకున్న విమోచన.

ఎంత వక్రీకరణ...! మనుషుల్ని నిరపేక్షంగా ప్రేమించిన వాళ్ల గురించి ఎన్ని అసత్యాలు. ఎన్ని అర్ధసత్యాలు. నిజాం రాజు, దొరలు, జాగీర్దార్లనే కాదు, కులమతాలను సైతం ధిక్కరించిన చరిత్ర అది. "కమ్మరి కొలిమి కుమ్మరి చక్రం జాలరి పగ్గం సాలెల మగ్గం... శరీర కష్టం స్ఫురింపజేసే గొడ్డలి రంపం కొడవలి నాగలి... సహస్ర వృత్తుల సమస్త చిహ్నం...." అని మహాకవి శ్రీశ్రీ చెప్పినట్టు... శ్రమైక జీవన సౌందర్యాన్నే కాదు... శ్రామికవర్గ ఐక్యతను కూడా చాటి చెప్పిన మహోన్నత ఇతిహాసమది. భూసంస్కరణలను జాతీయ ఎజెండాగా మార్చడమేకాదు, వాటి ఆచరణకు మార్గదర్శిగా నిలిచిన ప్రజాయుద్ధమది. దీన్ని ముస్లింలకు హిందువులకు మధ్య వైషమ్యంగా ప్రచారం చేయబూనడం, దీనిని ముస్లిం రాజు నుండి హిందూ ప్రజలకు లభించిన విమోచనగా చిత్రించడం కేవలం ఓ కట్టుకథ.

నిప్పును గుప్పిట మూయగలరా..?

ఆ పేరు విన్నంతనే ఆకాశం అరుణపతాకమై రెపరెపలాడుతుంది. భూమి పిడికిలై మొలకెత్తుతుంది. గాలి అమరుల త్యాగాల రాగమై మోగుతుంది. చరిత్ర ఎరుపెక్కుతుంది. అవును... మాట్లాడుతున్నది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం గురించే... జనాన్ని జెండాలుగా ఎగరేసి గడీలను గడగడలాడించిన కమ్యూనిస్టుల వీరగాథ గురించే... నాలుగువేల ప్రాణాలను ధారవోసి, పదిలక్షల ఎకరాలను ప్రజలకు పంచి, మూడువేల గ్రామాలను విముక్తిచేసి గ్రామ స్వరాజ్యాల్ని స్థాపించిన ఆ నెత్తుటిగాథకు నేటికి డెబ్బైఏడు వసంతాలు. ఆ మహోజ్వల వారసత్వాన్ని కొనసాగిస్తూ కమ్యూనిస్టులు వార్షికోత్సవాలు జరుపుతుండగా, మిగతా రాజకీయ పక్షాలూ తమ తమ కార్యక్రమాలతో సిద్ధమవుతున్నాయి. జాతికి గర్వకారణమైన ఆ పోరాటఖ్యాతిని ఎవరు స్మరించినా తప్పులేదు. కానీ, దానికి వక్రభాష్యాలు చెపుతూ, విశాల ప్రజామోదమున్న ఈ చారిత్రక సందర్భాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోజూడటమే ఆక్షేపణీయం. సెప్టెంబర్ 17 వచ్చిందంటే వీరు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ఇంతకీ ఏమిటీ సెప్టెంబర్ 17 ప్రత్యేకత? అది యూనియన్ సైన్యాల ముందు నిజాం తలవంచినరోజు. అంతే తప్ప ఆనాటి పోరాటానికి అది ప్రారంభమూ కాదు, ముగింపూ కాదు. కానీ చరిత్రకు సైతం వక్రీకరణలు చేస్తున్న ప్రబుద్ధుల కాలం కదా...! ఇది "విమోచనదినం" అనే పేరుతో ఓ "పరివారం" నిత్యం విభజన విద్వేష రాజకీయాలకు పూనుకుంటున్నది. ప్రతియేటా విషం చిమ్ముతూనే ఉన్నది. వీరే కాదు, ఈ రోజున వేడుకల పేరుతో హడావుడి చేస్తున్నవారందరివీ వితండవాదాలు, విపరీతధోరణులే. వీరెవరూ ఈ పోరాటంలో ఒక్క నెత్తురు బొట్టు చిందించినవారూ, చుక్క చెమట రాల్చినవారూ కాకపోవడం వైచిత్రి!!


రాంపల్లి రమేష్

ముఖ్యంగా విమోచన పేరుతో కట్టుకథలల్లుతున్నవారి తీరుకు చరిత్ర సైతం ఫక్కున నవ్వుతుంది. కుల మతాలకతీతంగా యావత్ తెలంగాణ ప్రజలు లిఖించిన ఆ త్యాగాల చరిత్రకు వీరు మతం రంగు పులుముతున్నారు. ఇది హిందూ ప్రజలకూ ముస్లిం రాజుకూ మధ్య యుద్ధంగా చిత్రిస్తూ వక్రభాష్యాలు చెపుతున్నారు. "ముస్లింల పాలన కింద ఉన్న హిందూ ప్రజలకు 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం విమోచన కలిగించింది" అన్న అశాస్త్రీయ వాదనను ముందుకు తెస్తున్నారు.


కానీ వాస్తవమేమిటీ? అసలు హైదరాబాద్ సంస్థానం ముస్లిం పాలన కింద ఉండేదన్నదే అర్ధసత్యం. పాలకుడు ముస్లిం కావొచ్చు... పాలకుల మతం ఇస్లాం కావొచ్చు... రాజు పరమ నిరంకుశుడనడంలోనూ సందేహం లేదు. కానీ ఆ రాజు ఆధారపడి పాలన సాగించింది హిందూ భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్ల మీదేనన్నది కూడా అంతే నిజం. ప్రజలు ప్రత్యక్షంగా దోపిడీకి, విపరీతమైన పీడనకు గురయింది వీరి చేతుల్లోనే. వీరికి అండ నిజాం రాజు. చివరికి అత్యంత క్రూరులూ మతోన్మాదులైన రజాకార్ మూకలన్నిటికీ ఈ హిందూ దొరల గడీలలోనే విడిది. అక్కడే తిని, తాగి ప్రజలమీద, పోరాడే వీరుల మీద ఈ కసాయి మూకలు కిరాతక దాడులు చేసేవి అన్న సంగతి మరువగలమా? రజాకార్ల సైన్యాధ్యక్షుడు కాసీం రజ్వీ ముస్లిం అయితే, ఉపాధ్యక్షుడైన విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఎవరు? హిందువు కాదా? అతని దాష్టీకానికి బలైన బందగీ ఎవరు? ముస్లిం కాదా? లక్షల ఎకరాలకు అధిపతిగా జనాల మూల్గులు పీల్చిన జన్నారెడ్డి ప్రతాపరెడ్డి ఎవరు? పసిబిడ్డల తల్లుల్ని మోదుగు డొప్పల్లో పాలు పిండించి పరీక్షించిన పసునూరి రామ్మోహన్‌రావు ఎవరు? నీర్మాల నియంత లింగాల నర్సింహారెడ్డి ఎవరు? కోదూరి కర్కోటకుడు గడ్డం నర్సింహారెడ్డి ఎవరు? వీరి అమానుషాలను ఎండగట్టిన షోయబుల్లాఖాన్ ఎవరు? వీరి దురాగతాలను ప్రతిఘటించిన మఖ్దూం మొహియుద్దీన్ ఎవరు? ఇలా చెప్పుకుంటూ పోతే చరిత్ర నిండా అనేక ఉదాహరణలు... వీటిలో "పీడకులు - పీడితులు" అన్న విభజనకు తప్ప "హిందువులు - ముస్లింలు" అనే విభజనకు అస్కార ముందా? అడుగడుగునా హిందూ ముస్లిం ఐక్యత, సామరస్యం వెల్లివిరిసిన మహా సంగ్రామమది.

కానీ.... ఎంత వక్రీకరణ...! మనుషుల్ని నిరపేక్షంగా ప్రేమించిన వాళ్ల గురించి ఎన్ని అసత్యాలు. ఎన్ని అర్ధసత్యాలు. నిజాం రాజు, దొరలు, జాగిర్దార్లనే కాదు, కులమతాలను సైతం ధిక్కరించిన చరిత్ర అది. "కమ్మరి కొలిమి కుమ్మరి చక్రం జాలరి పగ్గం సాలెల మగ్గం... శరీర కష్టం స్ఫురింపజేసే గొడ్డలి రంపం కొడవలి నాగలి... సహస్ర వృత్తుల సమస్త చిహ్నం...." అని మహాకవి శ్రీశ్రీ చెప్పినట్టు... శ్రమైక జీవన సౌందర్యాన్నే కాదు... శ్రామికవర్గ ఐక్యతను కూడా చాటి చెప్పిన మహోన్నత ఇతిహాసమది. భూసంస్కరణలను జాతీయ ఎజెండాగా మార్చడమేకాదు, వాటి ఆచరణకు మార్గదర్శిగా నిలిచిన ప్రజాయుద్ధమది. దీన్ని ముస్లింలకు హిందువులకు మధ్య వైషమ్యంగా ప్రచారం చేయబూనడం, దీనిని ముస్లిం రాజు నుండి హిందూ ప్రజలకు లభించిన విమోచనగా చిత్రించడం కేవలం ఓ కట్టుకథ. దేశమంతటా 80-20 పోలరైజేషన్‌ను అమలు చేసే విద్వేష రాజకీయం జడలు విచ్చుకున్నకాలం కదా... ఇప్పుడీ ఈ మతవాద రాజకీయ కౌటిల్యం మరింత తీవ్రమైంది.

వీరంటున్నట్టు 1948 సెప్టెంబర్ 17న జరిగింది విమోచనే అయితే, 1950 జనవరి 26 దాకా హైదరాబాద్ రాజ్యపాలన నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పేరు మీదనే ఎందుకు సాగినట్టు? ఆ తరువాత 1956 దాకా ఆయన రాజప్రముఖ్ (గవర్నర్)గా ఎలా కొనసాగినట్టు? జరిగింది ప్రజల విమోచనే అయితే, దుర్మార్గమైన ఫ్యూడల్ నిరంకుశ పాలన సాగించి, ప్రజల రక్తమాంసాలు పిండి, పన్నులు వసూలుచేసి, ఆనాటికి ప్రపంచంలోనే అత్యంత ధనికులలో ఒకనిగా చలామణీ అయిన నిజాం ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోలేదు? పైగా రాజభరణం పేరుతో ఎదురు పరిహారాలు ఎందుకు చెల్లించినట్టు? ఈ ప్రశ్నలకు "పరివారం" జవాబు చెప్పగలదా? మరి దీనిని విమోచన అనగలమా? అదే నిజమైతే ఆ తరువాత కూడా ప్రజలు సాయుధ పోరాటం ఎందుకు కొనసాగించినట్టు? ఎందుకంటే ఆ రోజుతో ఏదో మార్పు వచ్చినట్టు ప్రజలు భావించలేదు గనుక. అదే సమయంలో 1948 సెప్టెంబర్ 17న విమోచన పూర్తయితే 1951 దాకా పటేల్ పటాలాలు తెలంగాణను ఎందుకు వీడలేదు? ఎందుకంటే అవి వచ్చింది నిజాం రాజు కోసం కాదు గనుక. వాటి "ఆపరేషన్ పోలో" అసలు లక్ష్యం కమ్యూనిస్టులే గనుక. తెలంగాణ ప్రజలపై, కమ్యూనిస్టులపై నిజాం పోలీసులు, రజాకారు మూకలకంటే నెహ్రూ సైన్యాల హత్యలూ అకృత్యాలే ఎక్కువ కదా! దీనిని బట్టి అర్థమవుతున్నదేమిటి? కాషాయ పరివారం చెపుతున్నట్టు ఇది విమోచనే అయితే ఎవరి నుండి ఎవరికి విమోచన? ఈ చారిత్రక వాస్తవాలన్నీ విస్మరించి, వక్రీకరించి "విమోచన గానాలాపన" చేయడంలో ఈ పరివారానికి కొన్ని నిర్దిష్టమైన ప్రయోజనాలున్నాయన్న సంగతి తెలియనిది కాదు. మత విద్వేషాలను రగిలించి రాజకీయ ప్రయోజనాలను పొందేందుకు వీరు ఎంతటి వక్రీకరణలకైనా దిగజారు తారనడానికి ఇంతకు మించిన ఉదాహరణేముంటుంది?



ఇక 'విలీన గానాలాపన' చేసేవారిది మరో ప్రహసనం. తన సైనిక చర్య ద్వారా నిజాంను లొంగదీసుకుని, హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్‌లో విలీనం చేసింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నది వీరి వాదన. ఈ వాదన ద్వారా ఈ "ఘనత"ను తమ ఖాతాలో వేసుకోవాలన్నది వీరి తాపత్రయం. అదే నిజమైతే నాటి నిజాం రాజుతో సంధి చేసుకుని, హైదరాబాద్ రాజ్యాన్ని స్వతంత్ర దేశంగా గుర్తిస్తూ "యథాతథ ఒప్పందం"పై ఎందుకు సంతకం చేసినట్టో వీరు సమాధానం చెప్పాలి. అంతకుముందే సంస్థానాలలో పోరాటం మన లక్ష్యం కాదని, బ్రిటిష్ ఇండియా పరిధిలోనే ప్రజలను స్వాతంత్ర్య పోరాటానికి సమీకరించాలని తీసుకున్న విధానం వెనుక ఉద్దేశ్యం ఏమిటో కూడా వీరు చెప్పాలి. అంతే కాదు, కమ్యూనిస్టులు విలీనాన్ని స్వాగతించినప్పటికీ, ఆ తరువాత కూడా వారిపై క్రూరమైన అణచివేతకు ఎందుకు పాల్పడ్డారో కూడా చెప్పాలి. నిజానికి 1948లో నెహ్రూ సైన్యాలకు కేవలం రోజుల వ్యవధిలోనే నిజాం లొంగిపోయాడు కదా? కానీ ఆపైన 1951 దాకా మూడేండ్ల పాటు అవి తెలంగాణలో చేసిన యుద్ధం ఎవరి మీద? కమ్యూనిస్టుల మీద, తెలంగాణ ప్రజల మీదనే కదా! ఇక్కడ గమనించవలసిన అసలు విషయం ఏమిటంటే... తెలంగాణ సాయుధ పోరాటం ముందు నిజాం తలవంచక తప్పదనీ, ఆ ప్రజా యుద్ధం ధాటికి నిరంకుశ ఫ్యూడల్ పాలన కూలిపోవడం తథ్యమనీ తేలిపోయాకే భారత యూనియన్ సైన్యాలు రంగప్రవేశం చేసాయి. ఎందుకంటే ఇక్కడ ప్రజలు గెలిస్తే తెలంగాణ కమ్యూనిస్టుల చేతిలోకి వెళుతుందనీ, అది రేపు తమ ఢిల్లీ కోటను కూడా ముట్టడిస్తుందనే భయం వారిది. నిజం చెప్పాలంటే ఇది యూనియన్ సైన్యాలు తెలంగాణ ప్రజల నుండి నిజాం రాజుకు కల్పించిన విమోచన. కమ్యూనిస్టు ఉద్యమ ప్రకంపనలు హస్తినదాకా చేరకుండా నెహ్రూ ప్రభుత్వం తనకు తాను కల్పించుకున్న విమోచన.



ఆకలి, అసమానత, అణచివేతలతో ప్రజా జీవితం మున్నెన్నడూ ఎరుగనంత సంక్షోభంలోకి జారిపోతున్న తరుణమిది. పోరాడి సాధించుకున్న ప్రజల ప్రాథమిక హక్కులు సైతం దిక్కులేనివిగా మారిపోతున్న సమయమిది. మత విద్వేషాలు ఇంతకు ముందెన్నడూ లేనంతగా మనుషుల మధ్య సంబంధాలను సంక్లిష్టం, సంఘర్షణాత్మకం చేస్తున్నాయి. ఏకంగా మతం అధికార శక్తిగా కొలువుదీరిన వర్తమానంలో ఉన్నాం మనం. వ్యక్తిగతమయిన మతం ఆర్థిక, రాజకీయ, సామాజిక సందర్భాలలోకి చొచ్చుకొని రావటం వలన సంభవించిన పరిణామం ఇది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగానే ఈ ధోరణులు పెనుప్రమాదమై ముంచుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల చరిత్రపై, ఉద్యమాలపై విమర్శలు, దాడులు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. ప్రత్యేకించి భావోద్వేగాలను రెచ్చగొడుతూ మత ప్రాతిపదికపై మనుషులను విభజించే ప్రక్రియ ఊపందుకుంటున్నది. అప్రమత్తంగా ఉండాలి. ప్రతిఘటించాలి.

ఇదిలా ఉండగా ఇప్పుడు మరో పక్షం తయారైంది. రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా జగత్‌ప్రసిద్ధిగాంచిన ఈ మహాసంగ్రామానికి అధికారిక వేడుకలు జరుపాలన్న చిత్తశుద్ధిలేని వీరు... ఇప్పుడు ఎన్నికల ముంగిట "జాతీయ సమైక్యతా దినోత్సవం" పేరిట ఓ కొత్త నాటకానికి తెరతీసారు. అందరివీ స్వార్థరాజకీయ ప్రయోజనాలే. లేని వారసత్వం కోసం ఆరాటాలే. అంతిమంగా ఆ పోరాట స్ఫూర్తిని నీరుగార్చే ప్రయత్నాలే. ఈ ప్రయత్నాల వెనుక... ఇది "కమ్యూనిస్టుల సారథ్యంలో సామాన్యులు సాయుధులై సాగించిన విముక్తి పోరాటం" అన్న చారిత్రక సత్యాన్ని విస్మరణకు గురిచేయడం కూడా ఒక లక్ష్యం. కానీ నిప్పును గుప్పిట మూయగలరా? వీటన్నిటినీ ఛేదిస్తూ ఆ మహోజ్వల పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకుపోవడంలోనే ఈ దేశ భవిష్యత్తు ఉంది.

ఆకలి, అసమానత, అణచివేతలతో ప్రజా జీవితం మున్నెన్నడూ ఎరుగనంత సంక్షోభంలోకి జారిపోతున్న తరుణమిది. పోరాడి సాధించుకున్న ప్రజల ప్రాథమిక హక్కులు సైతం దిక్కులేనివిగా మారిపోతున్న సమయమిది. మత విద్వేషాలు ఇంతకుముందెన్నడూ లేనంతగా మనుషుల మధ్య సంబంధాలను సంక్లిష్టం, సంఘర్షణాత్మకం చేస్తున్నాయి. ఏకంగా మతం అధికార శక్తిగా కొలువుదీరిన వర్తమానంలో ఉన్నాం మనం. వ్యక్తిగతమయిన మతం ఆర్థిక, రాజకీయ, సామాజిక సందర్భాలలోకి చొచ్చుకొని రావటం వలన సంభవించిన పరిణామం ఇది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగానే ఈ ధోరణులు పెనుప్రమాదమై ముంచుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల చరిత్రపై, ఉద్యమాలపై విమర్శలు, దాడులు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. ప్రత్యేకించి భావోద్వేగాలను రెచ్చగొడుతూ మత ప్రాతిపదికపై మనుషులను విభజించే ప్రక్రియ ఊపందుకుంటున్నది. అప్రమత్తంగా ఉండాలి. ప్రతిఘ టించాలి. జీవితాల్లో అభద్రత, విద్వేషాలు నింపుతూ మనిషిని మనిషి నుండి, మనిషిని సమూహం నుండి వేరు చేస్తున్న శక్తులెవరైనా సరే... వారిని ఎదుర్కోవడం నేటి మన కర్తవ్యం. ఆ కర్తవ్యానికి దారి చూపే దీపస్తంభం వీరతెలంగాణ సాయుధ పోరాటం. ■

విలీనం సరే! సమస్యల సంగతేంది?

ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, ఇకముందు వారంతా ప్రభుత్వోద్యోగులవుతారని ప్రభుత్వం ఈ ఏడాది జులై 31న నిర్ణయించింది. అందుకు సంబంధించిన యాక్టు అనేక రాజకీయ డ్రామాల అనంతరం ఆగస్టు ఆరున శాసనసభ, శాసనమండలిలో ఆమోదం పొంది, గవర్నర్ ఆమోదం కోసం పంపించింది. వివరణల కోసం న్యాయశాఖకు పంపామని, మొన్ననే తమ కార్యాలయానికి చేరిందని, దానిని పరిశీలిస్తామని గౌరవ గవర్నర్ ప్రకటించారు. గవర్నర్ ఆమోదం పొందిన తరువాత గెజిట్‌గా అది వెలువడుతుంది.

'ప్రస్తుతం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ బిల్లు కార్మికులను ప్రభుత్వంలో విలీనంకు మాత్రమే పరిమితమైనదని' రవాణా శాఖ మంత్రి అసెంబ్లీలో ప్రకటన చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (ఫైనాన్స్) అధ్యక్షతన ఒక కమిటీని వేశారు. టీఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు సభ్యులుగా ఉంటారని, కార్మికుల పేస్కేల్, క్యాడర్ పొజిషన్, పెన్షన్ సమస్య వంటి వాటిపై విధి విధానాలు రూపొందిస్తారని' రవాణా శాఖ మంత్రి తెలియజేశారు. అలాగే 'వాళ్ళకు ఏదైతే స్కేలు ఉంటుందో, ఆ స్కేలును ఇప్పుడు గవర్నమెంటులో తీసుకెళ్ళి ఫిక్సేషన్ చేయడం జరుగుతుంది' అని కూడా ప్రస్తావించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులో కాని, అసెంబ్లీలో మంత్రి చేసిన ఉపన్యాసంలో కానీ, గవర్నర్ ప్రభుత్వానికి చేసిన రికమండేషన్స్‌లో కాని విలీనం కంటే ముందే పరిష్కారం కావలసిన సమస్యల గురించి ఎటువంటి ప్రస్తావన లేదు. అవన్నీ పరిష్కారం కాకుండా విలీనంతో కార్మికులకు భద్రత వస్తుందని ప్రభుత్వం చెప్పిన మాట నిజమవు తుందా? వేల కోట్ల రూపాయల విలువైన ప్రయోజనాలు వారికి దక్కకుండా 43,055 కుటుంబాలకు ఆర్థిక భద్రత లేకుండానే భద్రత ఎలా వస్తుంది?

విలీనానికి ముందే పరిష్కారం కావలసిన సమస్యలు?

ఆర్‌పిఎస్ 2013 అరియర్స్ : రివైజ్డ్ పే స్కేలు - 2013 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2015 మేలో జరిగింది. 'మన రాష్ట్రం, మన ప్రభుత్వమే వచ్చింది, సరిగా పరిష్కరిస్తుందని' భావించిన కార్మికులను సమ్మెలోకి నెట్టింది. 8 రోజుల సమ్మె అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో 43శాతం ఇస్తే, తెలంగాణ రాష్ట్రంలో 44శాతం ఫిట్‌మెంట్ ప్రకటించారు. ఆ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 'మన ప్రభుత్వం ఇప్పుడే ఏర్పడింది. ఆర్టీసీ ఆర్థిక పరిస్థితి బాగోలేదు. అందుకని 2013 ఏప్రిల్ నుండి రావలసిన అరియర్స్‌లో 50శాతాన్ని మూడు వాయిదాలలో నగదుగా చెల్లిస్తామని, మిగిలిన 50శాతంకు 8.75శాతం వడ్డీ చెల్లిసూ ఐదేండ్ల తర్వాత ఇస్తామని, అందుకు బాండు కూడా రాసిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన బాండ్లు 2015 సెప్టెంబర్‌లో ఇచ్చారు. వాటి కాలపరిమితి 2020 సెప్టెంబర్‌తో ముగిసింది. వాటి కాలవ్యవధి ముగిసి మూడేండ్లు పూర్తయినా ఇంత వరకు వాటి నగదును చెల్లించలేదు. కనీసం ఆ బాండ్స్ కాలవ్యవధిని పొడిగించలేదు. రిటైరైన వారికి, విఆర్‌ఎస్ తీసుకున్న వారికి కేవలం 2020 వరకే లెక్కించి చెల్లిస్తున్నారు. దాంతో కార్మికులు వేలల్లో నష్టపోతున్నారు. ఆ నష్టం జరుగకుండా ఉండేలా ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యం.

వేతన ఒప్పందాలు : 2013 వేతన ఒప్పందం ప్రకటించే సమయంలో గౌరవ ముఖ్యమంత్రి మాట్లాడుతూ '2013 వేతన ఒప్పందం ఆలస్యమైంది. కాబట్టి, అరియర్స్ చెల్లింపులో చిన్న సర్దుబాటు చేయాల్సి వస్తున్నది. రాబోయే పేస్కేలును కాలపరిమితి కంటే ఒక నెల రోజుల ముందుగానే చేసుకుని, అరియర్స్ ఇబ్బంది లేకుండా చేసుకుందామని' అన్నారు. అనేక విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం 2017 వేతన ఒప్పందంపై సరిగా స్పందించలేదు. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న గుర్తింపు సంఘంతో సహా ఆర్టీసీలోని అన్ని సంఘాలు ఐక్యమై సమ్మెకు సిద్ధపడ్డాయి. ఆ నేపథ్యంలో సమ్మెను నివారించేలా ప్రభుత్వం 16శాతం మధ్యంతర భృతిని ప్రకటించింది. వచ్చిన ఐక్యతను ఆసరా చేసుకొని పూర్తి వేతన ఒప్పందాన్ని సాధించాల్సిన గుర్తింపు సంఘం ఆ పని చేయకుండా, ప్రభుత్వంతో రాజీపడి, ఐక్యతను నీరుగార్చింది. ప్రకటించిన 16శాతం ఐ.ఆర్.ను 2018 జులై నెల నుండి అమలు చేస్తున్నారు.

మధ్యంతర భృతి కాకుండా పూర్తి వేతన ఒప్పందం జరిగినట్లయితే ఆనాటి కరువు భత్యం 31.1శాతం బేసిక్‌లో మెర్జి అయ్యేది. అలాగే ఫిట్‌మెంట్ కూడా వచ్చి కార్మికుల బేసిక్ పేలు పెరిగి ఉండేవి. అలా కానందున 6 సం॥రాల కాలం కేవలం మధ్యంతర భృతి మాత్రమే పొందుతున్నారు. (ఉదా: 2013 వేతన ఒప్పందం ప్రకారం కండక్టర్ బేసిక్ రూ.12,610లు. దానికి 31.1శాతం డి.ఎ., ఫిట్‌మెంట్ 30శాతం ఇచ్చారనుకుంటే రూ.12,610 + రూ.3,922 డి.ఎ. + రూ.3783 - ఫిట్‌మెంట్ కలిపి - 20,315లు అవుతుంది). ఫిట్‌మెంట్ సర్దుబాటులో అది ఇంకొంచెం పెరుగుతుంది. అంటే రూ.20,315ల పైన రావలసిన కరువు భత్యం, ఇంటి అద్దె, సిసిఎ తదితర అన్ని కలిపితే కేవలం రూ.12,610ల పైన 16శాతం మధ్యంతర భృతి మాత్రమే పొందుతున్నారు. ఇలా ఇంకెంత కాలం? రవాణా మంత్రి చెప్పినట్లు ఇప్పుడున్న వేతనాలను ప్రభుత్వ స్కేల్స్‌లో కూర్చోబెడతాము అనేదే నిజమైతే రూ.20,315కు బదులుగా రూ.12,610 స్థానంలోనే కూర్చుంటారు. అంటే కండక్టర్ కనీస స్థాయిలోనే రూ.7705లపైగా నష్టపోతారు. ఇలా నష్టం కలిగితే కార్మికుల కుటుంబాలకు భద్రత వచ్చినట్లేనా? 2021 ఏప్రిల్ 1 నుండి మరో పే స్కేలు రావలసి వుంది. ఇది కూడా పై పద్ధతిలోనే లెక్కిస్తే కార్మికులకు జరుగుతున్న నష్టం ఏమిటో అర్థమవుతుంది. అందుకని 2017, 2021 వేతన ఒప్పందాలు కచ్చితంగా అమలు చేసి, అరియర్స్ చెల్లింపుకు కూడా గ్యారెంటీ రావాలి. లేకపోతే ఇప్పుడు సర్వీసులో ఉన్న 43055 మందితో పాటు 2017 నుండి ఇప్పటి వరకు రిటైరైన, విఆర్‌ఎస్ తీసుకున్న, చనిపోయిన కార్మిక కుటుంబాలకు తీరని నష్టం జరుగుతుంది. ఆ నష్టాన్ని జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.



డి.ఎలు, డిఎ అరియర్స్ : పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయడం కోసం చెల్లించేది కరువు భత్యం. ఇది యాజమాన్యం దయాదాక్షిణ్యంతో ఇచ్చేది కాదు. దేశ కార్మికవర్గం పోరాడి సాధించుకున్నది. ఆర్టీసీ కార్మికులకు 7 డి.ఎలు చెల్లించామని, ప్రభుత్వం, అధికారులు పదే, పదే ప్రకటిస్తూ, వారి దయతోనే ఇస్తున్నారని కార్మికులు భావించే స్థాయికి ప్రచారం చేస్తున్నారు. కానీ ఇచ్చిన 7 డిఎలు, సెప్టెంబర్ నెల జీతంలో కలిపే డి.ఎతో కలిపి 8 డిఎలు కూడా అవి అమలు చేయాల్సిన తేదీ నుండి కాకుండా వారు ప్రకటించిన తేదీల నుండి మాత్రమే అమలు చేస్తున్నారు. 2023 జులై నుండి రావలసిన డిఎను ప్రకటించలేదు. దానితో కలిపి మొత్తం 9 డిఎలు చెల్లించాలి. 2019 జులై నుండి 2023 జులై డిఎ వరకు మొత్తం 170 నెలల డిఎ అరియర్స్ చెల్లించడానికై యాజమాన్యం, ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయడం లేదు. అందుకని డిఎ అరియర్స్ మొత్తం వెంటనే చెల్లించాలి.

పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేయడం కోసం చెల్లించేది కరువు భత్యం. ఇది యాజమాన్యం దయాదాక్షిణ్యంతో ఇచ్చేది కాదు. దేశ కార్మికవర్గం పోరాడి సాధించుకున్నది. ఆర్టీసీ కార్మికులకు 7 డి.ఎలు చెల్లించామని, ప్రభుత్వం, అధికారులు పదే, పదే ప్రకటిస్తూ, వారి దయతోనే ఇస్తున్నారని కార్మికులు భావించే స్థాయికి ప్రచారం చేస్తున్నారు. కానీ ఇచ్చిన 7 డిఎలు, సెప్టెంబర్ నెల జీతంలో కలిపే డి.ఎతో కలిపి 8 డిఎలు కూడా అవి అమలు చేయాల్సిన తేదీ నుండి కాకుండా వారు ప్రకటించిన తేదీల నుండి మాత్రమే అమలు చేస్తున్నారు.

సామాజిక భద్రత పథకాల నిధులు : ఆర్టీసి కార్మికులు తామే నిర్వహించుకొంటున్న క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ (సిసిఎస్) తీవ్రమైన ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఇందుకు బాధ్యత వహించాల్సినది మాత్రం ఆర్టీసీ యాజమాన్యమే నన్నది సుస్పష్టం. సొసైటీ కోసం చేస్తున్న నెలవారి రికవరీలను సిసిఎస్‌కు చెల్లించకపోవడమే కాక, ఆ డబ్బులను సంస్థ అవసరాలకు కోసం వాడుకొని, వాటిని చెల్లించని ఫలితంగా సర్వీసులో ఉండగా, రిటైరైన తర్వాత వృద్ధాప్యంలో ఆసరాగా ఉండే పరపతి సహకారాన్ని కార్మికులు కోల్పోతున్నారు. సిసిఎస్ విలువ రూ.1500 కోట్లు ఉంటే అందులో 1100 కోట్లు ఆర్టీసీ యాజమాన్యం వాడుకొని 50వేల మంది కార్మిక కుటుంబాల జీవితాలతో చెలగాడటం ఆడుతున్నది. దీనిని మార్చకుండా కార్మికుల కుటుంబాలకు భద్రత ఎలా వస్తుంది? ఇదే దారిలో భవిష్యనిధి, ఎస్‌ఆర్‌బిఎస్, ఎస్‌బిటి ట్రస్టుల పరిస్థితి ఉంది. కార్మికుల, యాజమాన్యం వాటాలో రూ.1270 కోట్లు పిఎఫ్‌కు, స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీం (ఎస్ఆర్‌బిఎస్) నిధులు రూ.540 కోట్లు, ఎస్‌బిటి నిధులు రూ.140 కోట్లు వాడుకున్నది. సక్రమంగా వాటిని ఆ ట్రస్టులకు చెల్లించనందున కార్మికులు, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. వాటిని వెంటనే చెల్లించాలి.

సెప్టెంబర్ 15న కోర్కెల దినం : విలీనం ప్రక్రియ కంటే ముందే అమలు చేయాల్సిన 8అంశాలపై రవాణా మంత్రికి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి కార్మిక నాయకులు వినతిపత్రం ఇచ్చారు. పరిస్థితిని సమీక్షించిన ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ 15వ తేదీన నిరసన దినం జరపాలని, ప్రభుత్వంలో సరైన స్పందన రాకపోతే 'ఇందిరా పార్క్ వద్ద ధర్నా' నిర్వహించాలని కూడా నిర్ణయించింది.న్యాయమైన ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. లేనట్లయితే కార్మికులకు విలీనం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ జరిగే ప్రమాదం ఉంది. ఆ నష్టం జరగకుండా చూడాలని ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

- పుష్పా శ్రీనివాస్

ఎక్కడుంది న్యాయం?

న్యాయమా ఎక్కడున్నావు?
కోట్లాది కోట్ల నోట్లలలోనా?
పదవుల పలుకుబడిలోనా?
అధికారుల అడ్డాలోనా?
నిజాయితీకి ఉరివేయడంలోనా?
అల్పులను అణిచివేయటంలోనా ?

ధర్మ శాసనం గర్భగుడికే పరిమితమైందా?
సమాధి నుండే సమస్యలకు
పరిష్కారం చెబుతుందా?
కళ్ళతో పాటు చెవులను కప్పేసుకుందా
అబద్ధాలను అందంగా చెక్కే
సాక్షాలనే నమ్ముతుందా ?

ఆధారాలన్నీ ఉన్న
అన్యాయం ముందు నెగ్గలేకపోయిందా ?
సంతలో అమ్ముడు సర్కయిందా?
కౌరవసభలో ద్రౌపదిలా అభాసుపాలయ్యిందా ?
రాజ్యాంగంలో రహస్యంగా మిగిలిపోయిందా?

ఈ పద్మవ్యూహాన్ని ఛేదించేందుకు
ఎందరు అభిమన్యులు బలి కావాలి?
న్యాయానికి అన్యాయానికి
జరుగుతున్న కురుక్షేత్రంలో
ఎందరు పాండవులు బలిదానం కావాలి?
న్యాయం బ్రతికి ఉంది అనే భ్రమలో
న్యాయదేవత గెలిపిస్తుందన్న ఆశతో
న్యాయని ఆశ్రయిస్తున్న అభాగ్యులు!

అన్యాయానికి ఉన్న శక్తి సామర్థ్యాలు
అవినీతిలో ఆజ్యం పోసుకొని
పురివిప్పి వికటహాసం చేస్తున్నాయని
కొన్ని కబంధహస్తాలలో
ఊపిరాడక సమాధి కాబడ్డాయని
తెలిసేసరికి జీవితం ముగిసిపోతుంది!

-జ్యోతి మువ్వల
9008083344

నవతెలంగాణ

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,450	▼	380
క్యారెట్లు	- 54,500	▼	340
కిలో వెండి	- 77,000	▼	1000



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 141
రిటైల్ (లైవ్)	రూ. 163
స్కిన్‌తో	రూ. 236
స్కిన్‌లెస్	రూ. 269

సీడబ్ల్యూసీ సమావేశాల షెడ్యూల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాల షెడ్యూల్‌ను ఏఐసీసీ విడుదల చేసింది. సీడబ్ల్యూసీ సమావేశాలను పురస్కరించుకుని ఈనెల 16,17, 18 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించబోయే సమావేశాలు, సభలు, కార్యక్రమాల వివరాలను ఈమేరకు బుధవారం వెల్లడించింది. 16న మధ్యాహ్నం భోజనానంతరం రెండు గంటలకు సీడబ్ల్యూసీ సమావేశం ప్రారంభం కానుంది. 17న సీడబ్ల్యూసీ విస్తృత సమావేశం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ సమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యులు, పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నాయకులు, ఏఐసీసీ ఆఫీస్‌బేరర్లు హాజరుకానున్నారు. సాయంత్రం ఐదు గంటలకు విజయభేరి సభలో పాల్గొంటారు. అంతకు ముందు మెగా ప్రదర్శన ఉంటుంది. ఆ సభలో ఐదు హామీలను ఇస్తారు. 18న ఉదయం కార్యకర్తల సమావేశం... ఆ తర్వాత డోర్ టు డోర్ ఐదు హామీల కరపత్రాల పంపిణీ. దీంతోపాటు బీఆర్ఎస్ వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేస్తారు. మధ్యాహ్నం కార్యకర్తలతో కలిసి సమూహిక భోజనాలు, సాయంత్రం గాంధీ, అంబేద్కర్, కొమురంభీమ్ విగ్రహాల వద్ద భారత్ జోడో మార్చ్ నిర్వహిస్తారు. సీడబ్ల్యూసీ సమావేశాల నిర్వహణకు పలు కమిటీలను నియమించింది. ఆహ్వాన కమిటీ చైర్మెన్‌గా రేవంత్‌రెడ్డి, సోషల్ మీడియా కమిటీ చైర్మెన్ శ్రీధర్‌బాబు, రవాణా కమిటీ చైర్మెన్‌గా బి మహేష్‌కుమార్‌గౌడ్, పబ్లిసిటీ మరియు బ్రాండింగ్ కమిటీ చైర్మెన్‌గా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జీహెచ్ఎంసీ పబ్లిసిటీ కమిటీ చైర్మెన్‌గా మహ్మద్ అజరుద్దీన్, ప్రొటోకాల్ కమిటీ చైర్మెన్‌గా హర్కర వేణుగోపాల్‌తోపాటు ముఖ్య నాయకులను సభ్యులుగా నియమించింది.

కరీంనగర్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి హామీ ఇవ్వండి
మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్‌కు కొనగాల మహేష్ వినతి

వచ్చే ఎన్నికల హామీల్లో కరీంనగర్‌కు ఎయిర్‌పోర్టు ఇస్తామని, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి హామీ ఇవ్వాలని టీపీసీసీ అధికార ప్రతినిధి కొనగాల మహేష్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ శ్రీధర్‌బాబును కోరారు. ఈమేరకు బుధవారం గాంధీభవన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా ప్రభుత్వ ఇంజినీరింగ్, ఐటీఐ కళాశాలను ఏర్పాటుకు మ్యానిఫెస్టోలో పొందుపరచాలని కోరారు. మున్నూరుకాపు కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు బడ్జెట్ పెంపుదల తదితర హామీలను పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు.

యూపీ నుంచి ఖర్గే పోటీ?



న్యూఢిల్లీ : దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో మళ్లీ ఉనికి చాటుకునేందుకు, పార్టీని తిరిగి బలోపేతం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సరికొత్త ఆలోచన చేస్తోంది. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆ రాష్ట్రం నుంచి పోటీ చేయించాలని భావిస్తోంది. తద్వారా రాష్ట్రంలోని దళిత ఓటర్లను తనవైపు తిప్పుకోవచ్చని అంచనా వేస్తోంది. రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలైన ఇటావా, బారాబంకి నియోజవర్గాల్లో ఏదో ఒక చోట నుంచి ఖర్గేను పోటీ చేయించేలా కాంగ్రెస్ ప్రణాళిక రూపొందిస్తోంది. దీంతోపాటు కర్ణాటకలోని ఖర్గే సొంత నియోజకవర్గం నుంచి కూడా ఆయనను బరిలోకి దించనుంది. ఉత్తర ప్రదేశ్‌లోనూ ఖర్గేను నిలపడం ద్వారా ఇటు కాంగ్రెస్‌తో పాటు అటు ఇండియా ఫోరంలో భాగస్వామిగా ఉన్న సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ)కి కూడా దళితుల మద్దతు పెరుగుతుందని అంచనా వేస్తోంది. మరోవైపు రాహుల్‌గాంధీ.. కేరళలోని ప్రస్తుత సిటింగ్ స్థానం వయనాడ్‌తోపాటు ఉత్తరప్రదేశ్‌లోని అమేధి నుంచి మళ్లీ పోటీ చేసే అవకాశాలు ఉన్నట్టు పార్టీ నాయకులు చెబుతున్నారు.

ఇంజినీరింగ్ శాఖల్లో 'ఇంజినీర్స్ డే'
- రక్తదాన శిబిరం నిర్వహణకు సన్నాహాలు

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టిన రోజు నేపథ్యంలో ఈనెల 15న హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లోని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో ఇంజినీర్స్ డే నిర్వహించనున్నారు. ఈమేరకు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ ఉద్యోగ సంఘాలు ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా రక్తదానం శిబిరం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో రెండు శాఖల ఇంజినీర్ ఇన్ చీఫ్‌లు ఎజీ సంజీవరావు, ఎం కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని పీఆర్ సీఈ జీ సీతారాములు తెలిపారు అలాగే పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయాను ఆహ్వానించనున్నట్టు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.





అలుపెరగని అన్నదాత పోరాటం
గ్రేటర్ నోయిడాలో 120 రోజులుగా ఏఐకేఎస్ ఆందోళన

- బారికేడ్లు పగులగొట్టి, గేట్లకు తాళాలు వేసిన రైతులు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ బుల్డోజర్ రాజ్‌కు ఏఐకేఎస్ నాయకత్వంలో రైతులు అలుపెరని పోరాటం చేస్తున్నారు. భూసేకరణకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 120 రోజులుగా పోరాటం కొనసాగుతోంది. గ్రేటర్ నోయిడా డెవలప్‌మెంట్ అథారిటీని వేలాది మంది రైతులు బారికేడ్లను బద్దలు కొట్టి రెండు ప్రధాన గేట్లకు తాళాలు వేసి ముట్టడించారు. అయితే రైతులను అడ్డుకోవడానికి పోలీసులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఈ ఆందోళనలో మహిళలు, యువత పోరాటానికి కేంద్ర బిందువుగా నిలిచారు.

న్యాయపరమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ.. అధికార యంత్రాంగంపై రైతులు ఒత్తిడి చేశారు. పలు డిమాండ్లను అధికార యంత్రాంగం మౌఖికంగా అంగీకరించింది. అయితే గురువారం చర్చల లిఖితపూర్వక మినిట్స్ పొందే వరకు పోరాటం కొనసాగించాలని ఏఐకేఎస్ నిర్ణయించింది. ఈ ఆందోళనలో ఏఐకేఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే, ఉపాధ్యక్షుడు ఇంద్రజిత్ సింగ్, కోశాధికారి పి .కృష్ణప్రసాద్, ఉత్తరప్రదేశ్ అధ్యక్షుడు భరత్ సింగ్, ఉత్తర ప్రదేశ్ సహాయ కార్యదర్శి దిగంబర్ సింగ్, కేంద్ర కమిటీ నేతలు సభ్యులు పుష్పేంద్ర త్యాగి, మనోజ్ కుమార్, రూపేష్ వర్మ, నిధీష్ విల్లట్, ఐద్వా జాయింట్ సెక్రెటరీ ఆశా శర్మ తదితరులు పాల్గొన్నారు.

22న దేశవ్యాప్త ఆందోళనలు
రెండో దశ ఉద్యమం కార్యాచరణకు ఎస్‌కేఎం, ఏఐఏడబ్ల్యూయూ పిలుపు

- వరద ముంపునకు గురైన ప్రాంతాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్
- లఖింపూర్ ఘటనకు బాధ్యుడైన మంత్రిని బర్తరఫ్ చేయాలని అక్టోబర్ 3న ధర్నాలు
- నవంబర్ 26, 27, 28 రాష్ట్ర రాజధానుల్లో మహా పడావ్



గువహతి : కార్మిక, కర్షక ఉద్యమాలే కార్పొరేట్ మతోన్మాద బీజేపీని ఓడిస్తాయని, ఎస్‌కేఎం రెండో దశ ఉద్యమానికి రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు సిద్ధం కావాలని ఎస్‌కేఎం, ఏఐఏడబ్ల్యూయూ పిలుపునిచ్చాయి. అసోం రాజధాని గువహతిలో జరిగిన సదస్సులో ఎస్‌కేయం జాతీయ నేత, మాజీ పార్లమెంట్ సభ్యులు హన్నన్ మొల్లా, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) ప్రధాన కార్యదర్శి బి వెంకట్ మాట్లాడారు. వరద ప్రాంతాలను జాతీయ విపత్తుగా ప్రకటించి.. రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 22న ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎస్‌కేయం రెండో దశ దేశవ్యాప్త ఉద్యమ కార్యచరణను ప్రకటించారు. లఖింపూర్ ఘటనకు బాధ్యుడైన కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలని అక్టోబర్ 3న, బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26, 27, 28 తేదీల్లో వేలాది మందితో అన్ని రాష్ట్రాల రాజధానుల్లో మహాపడావ్ నిర్వహించడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎస్‌కేయం నిర్వహించిన సదస్సుకు నిర్వాసిత యువ రైతులను నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. 1000 మంది సీటింగ్ కెపాసిటీ కలిగిన ఆడిటోరియం కిక్కిరిసిపోయింది. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తున్న అభ్యుదయ సంఘాల ప్రతినిధులు అందరూ ఈ సదస్సులో పాల్గొని ప్రసంగించారు.

జీడీపీలో 50 లక్షల కోట్ల పైన వ్యవసాయ రంగం నుంచే ఆదాయం సమ కూరుతుందనీ, దీనిపై కార్పొరేట్ శక్తుల ఆదిపత్యం చెలాయించేందుకే వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కార్పొరేటీకరణ చేసే విధానాలను బీజేపీ ముందుకు తెస్తున్నదని విమర్శించారు. రైతులు ఉపయోగించే వ్యవసాయ కరెంటు మోటార్లకు మీటర్ల బిగించి రైతుల నుంచి బిల్లులు వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి పెంచుతుందని చెప్పారు. గ్రామీణ ఉపాధి హామీ పని కల్పన నుంచి తప్పించుకోవడం కోసమే బడ్జెట్‌లో నిధులను నాలుగు శాతం నుంచి 1.37శాతానికి తగ్గించారని తెలిపారు.

సున్నితమైన అసోం లాంటి ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ అనుసరిస్తున్న విధానాలు దేశ భద్రతకు ప్రమాదంగా మారుతున్నాయి. మణిపూర్‌లో మంటలు ఆరిపోకుండా ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు. అసోంలో డీలిమిటేషన్, ఎన్‌సీసీ లాంటి మతోన్మాద ఏజెండాలను అమలు చేయడం ద్వారా ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వాస్ అడ్డూ అదుపూ లేకుండా రాజ్యాంగ విరుద్ధంగా రెచ్చగొట్టేటట్లు మాట్లాడుతున్నారనీ, బీజేపీ దుష్టపన్నాగాలను ప్రజలు గమనిస్తున్నారని వాటిని తిప్పి కొట్టడానికి సిద్ధమవుతున్నారని చెప్పారు. బీజేపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళల పైన ప్రభుత్వాల మద్దతుతోనే దాడులు, హత్యలు, లైంగికదాడులు జరుగుతున్నాయని చెప్పారు.

75 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు

- రూ.7,210 కోట్లతో ఈ-కోర్ట్స్ ప్రాజెక్టు : కేంద్రమంత్రివర్గం ఆమోదం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే మూడేండ్లలో కొత్తగా 75 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు కేంద్రమంత్రివర్గం ఆమోదించింది. రూ.7,210 కోట్లతో ఈ-కోర్ట్స్ ప్రాజెక్టు మూడో దశ వంటి పలు నిర్ణయాలను కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను కేంద్ర మంత్రి అనురాగ్ ఠాగూర్ మీడియాకు వెల్లడించారు.

మెస్సర్స్ సువెన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్‌లో రూ.9,589 కోట్ల వరకు విదేశీ పెట్టుబడులకు సంబంధించి అందిన ప్రతిపాదనకు ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. రూ.7,210 కోట్లతో ఈ-కోర్ట్స్ మిషన్ మోడ్ ప్రాజెక్టు మూడో దశకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. న్యాయ వ్యవస్థలో మరింత పారదర్శకత, కాగిత రహిత కార్యకలాపాల కోసం రూపొందించిన ఈ- కోర్టులను వచ్చే నాలుగేండ్లలో అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ ఫైలింగ్, ఈ పేమెంట్ వ్యవస్థకు ఉపయుక్తంగా ఉండే కోర్టు కాంప్లెక్సుల్లో 4,400 ఈ-సర్వీసు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రూ.1,650 కోట్లతో మరో 75 లక్షల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేయాలని కేంద్రమంత్రివర్గం నిర్ణయించిందని తెలిపారు. ఉజ్వల యోజనకు అదనంగా మూడేండ్ల పాటు వీటిని పంపిణీ చేస్తామని తెలిపిందన్నారు.

జీ20 శిఖరాగ్ర సదస్సును విజయవంతం చేసినందుకుగాను యావత్ దేశ ప్రజల తరపున ప్రధాని మోడీకి అభినందనలు తెలుపుతూ చేసిన ఓ తీర్మానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జీ20లో ఆఫ్రికన్ యూనియన్ చేరిక, గ్లోబల్ బయోఫ్యూయల్ అలయెన్స్ ఏర్పాటు వంటి ప్రధాని మోడీ ప్రతిపాదించిన అంశాలపై ఏకాభిప్రాయం తీసుకురావడం దేశం మొత్తానికి ఎంతో గర్వకారణమని క్యాబినెట్ ప్రశంసించింది. ఇలా జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ చేసిన ఓ తీర్మానాన్ని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రతిపాదించగా.. దాన్ని కేంద్ర మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.

నిరాశకు లోనుకావద్దు...అధైర్యపడొద్దు

- వంద రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుంది
- మీ తలరాతను మారుస్తుంది : కౌలు రైతులకు రేవంత్ బహిరంగ లేఖ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వంద రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తోందనీ, మీ తలరాతను మారుస్తోందని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి కౌలు రైతులకు భరోసా ఇచ్చారు. ఎవరూ నిరాశకు లోనుకావద్దనీ, అధైర్యపడొద్దని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం కౌలు రైతులకు రేవంత్ బహిరంగ లేఖ రాశారు. గతేడాది మేలో రాహుల్ గాంధీ సమక్షంలో వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించిందని తెలిపారు. రైతు డిక్లరేషన్ ప్రకారం ఇందిరమ్మ రైతు భరోసా పథకం తెచ్చి భూమి కలిగిన రైతులకు, కౌలు రైతులకు కూడా ప్రతి ఎకరాకు, ఏడాదికి రూ.15 వేల పెట్టుబడి సాయం చేస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. ఉపాధి హామీలో నమోదు చేసుకున్న భూమి లేని రైతు కూలీలకు ప్రతి ఏడాది రూ.12 వేలు ఇస్తామని భరోసా ఇచ్చారు. రైతులు పండించిన అన్ని పంటలకు మెరుగైన గిట్టుబాటు ధర ఇచ్చి కొనుగోలు చేస్తుందనీ, మెరుగైన పంటల బీమా పథకాన్ని తెచ్చి... ప్రకృతి విపత్తుల వల్లనో, మరో కారణంగానో పంట నష్టం జరిగితే శరవేగంగా నష్టం అంచనా వేయించి...పరిహారం అందేలా చూస్తామని పేర్కొన్నారు.

రైతులను గాలికొదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా ఏవో చేస్తాయని ఆశలు పెట్టుకోవడం దండగ అని పేర్కొన్నారు. కౌలురైతు కూడా రైతేనని తెలిపారు. వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి, రుణాలతోసహా అన్ని పథకాలను వర్తింపజేస్తూ గతంలో కౌలు రైతుల గుర్తింపు చట్టం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. రైతులకు పావలావడ్డీకే రుణాలు, పంటల బీమా, రైతు బీమా, ఇందిర జలప్రభ, రాయితీ విత్తనం, ఇన్‌పుట్ సబ్సిడీలు, పండిన పంటకు మద్దతు ధర, పంటల కొనుగోలుకు ఐకేపీ కేంద్రాల ఏర్పాటు వంటి సమగ్ర రైతు అనుకూల నిర్ణయాలతో వ్యవసాయాన్ని పండగ చేసింది కాంగ్రెస్ పార్టీ తెలిపారు.

పెంచిన వేతనాలకు బడ్జెట్ ఇవ్వకపోతే
పాఠశాలల్లో వంట బంద్

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాల నుంచి వేలాది సంఖ్యలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌కు చేరుకున్నారు. ధర్నా కోసం మంగళవారం రాత్రే హైదరాబాద్‌కు వచ్చారు. బస్సులు, లారీలు, ఇతర వాహనాల్లో తరలివచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ధర్నా, సాయంత్రం నాలుగు గంటల వరకు సాగించిది. ధర్నా ప్రాంగణంతోపాటు చుటుపక్కల మొత్తం మధ్యాహ్న భోజనం కార్మికులతో ఇందిరాపార్క్ నిండిపోయింది. ఎక్కడా చూసినా వారే కనిపించారు. పిల్లలను ఎత్తుకుని ఆందోళనలో పాల్గొన్నారు. సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వేతనాల పెంపును అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల నినాదాలతో ధర్నాచౌక్ దద్దరిల్లింది. వచ్చిన కార్మికులకు టెంట్ చాలకపోవడంతో మూడు, నాలుగు చోట్ల కూర్చుని ధర్నాలో పాల్గొన్నారు. పెంచిన వేతనాలకు బడ్జెట్ ఇవ్వాలి, మెనూ ఛార్జీలను చెల్లించాలి అంటూ నినాదాలు చేశారు. సీఎం హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఇచ్చిన మాట కూడా నిలబెట్టుకోలేదని ధర్నా సందర్భంగా కార్మికులు వ్యాఖ్యానించడం గమనార్హం. నినాదాలతోపాటు ప్లకార్డులు ప్రదర్శించారు. జెండాలను పట్టుకుని ఒక పూట సాంతం ఆందోళనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘం ఉపాక్షురాలు సుల్తానా అధ్యత వహించగా, సీఐటీయూ ఉపాధ్యక్షులు ఈశ్వర్‌రావు, యూనియన్ ఆఫీసు బేరర్లు ఇందూరి సులోచన, రాజేశ్వరి, మాయ, సరస్వతి, స్వప్న, సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు గోవర్ధన్, రంజీత్, కృష్ణామాచారి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం హామీ అమలుచేయాలి: పాలడుగు భాస్కర్

మధ్యాహ్న భోజన కార్మికులకు అసెంబ్లీ సాక్షిగా సీఎం ఇచ్చిన హామీలు అమలుచేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ధర్నాను ప్రారంభించి మాట్లాడిన ఆయన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ జీతాలు పెంచుకుంటే సరిపోదనీ, పిల్లల కడుపులు నింపుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల బతుకుల్లోకి తొంగిచూడాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాగితాల్లో కాకుండా ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. సమస్యలపై ప్రభుత్వాలు హామీలు ఇస్తూ కాలం గడుపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు అప్రమత్తంగా ఉంటూ అడుగడుగునా పోరాటం చేయాల్సిందేనని చెప్పారు. కనీస పౌష్టికాహారం లేక కార్మికుల ఆరోగ్యం దెబ్బతింటుందని గుర్తు చేశారు. ఏరియర్లతో కలుపుకుని వేతనాలు చెల్లించాలని సర్కారుకు విజ్ఞప్తి చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ధర్నాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుతం 24 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు కోడ్‌లు తెచ్చిందని విమర్శించారు. సీఎం కేసీఆర్ స్కీం వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోలీసు, మిలిటరీ, లాఠీఛార్జీకి బెదిరేదిలేదని చెప్పారు.

15 రోజుల్లో పరిష్కరించాలని :జె.వెంకటేశ్

మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను 15 రోజుల్లో యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. వారి న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఎర్ర జెండాలు స్వార్థ రాజకీయాలు చేయవనీ, ప్రజాసమస్యలపై పోరాటాలు మాత్రమే చేస్తామని అన్నారు. మంత్రి హరీశ్‌రావు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఆయన అవాకులు చేవాకులు పేలుతున్నారని విమర్శించారు. కేసీఆర్ నీకు రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేసిన మొనగాడు సంఘం సీఐటీయూ మాత్రమేనని వ్యాఖ్యానించారు.

బంగారు తెలంగాణలో ఆడపడుచుల కంటనీరు:ఎస్‌వి రమ

సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణలో ఆడపడుచుల కంటనీరు ప్రవహిస్తున్నదని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.వి రమ డిమాండ్ చేశారు.ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనం కార్మికుల వేతనాలు పెంచడం లేదన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించక అప్పుల పాలవుతున్నారని గుర్తు చేశారు. అధికారంపై ఉన్న మక్కువ ప్రజలు, కార్మికులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీని ఎత్తేసింది, ఇప్పుడేమో కట్టెలపొయ్యిపై వంట చేయకుండా అడ్డుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు పెట్టుబడి పెట్టినా లాభం లేదన్నారు. సొంతరాష్ట్రంలో అడుక్కునే పరిస్థితి దాపురించిందని చెప్పారు. జీతాలు ఇవ్వకపోతే గంటెలు మడతేయాలని పిలుపునిచ్చారు.

ఐయామ్ విత్ సీబీఎన్

- విప్రో సర్కిల్‌లో ఐటీ ఉద్యోగుల నిరసన
- టీడీపీ శ్రేణుల ఆందోళన, అరెస్ట్





నవతెలంగాణ-హైదరాబాద్

తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం హైదరాబాద్‌లోని విప్రో సర్కిల్‌లో ఐటీ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. భారీగా గుమిగూడారు. జై సీబీఎన్ అంటూ నినాదాలు చేశారు. ఐ యామ్ విత్ సీబీఎన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసుల అనుమతి లేకపోవడంతో ఐటీ ఉద్యోగులను చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. ఉద్యోగులు సైతం వెనక్కి తగ్గకపోవడంతో విప్రోకూడలిలో ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబుకు అవినీతి మరకలు అంటించేందుకు ప్రయత్నిస్తున్నారు..అందుకే జైల్లో పెట్టారు. అక్రమ కేసులు ఎత్తేయాలి..కక్ష సాధించేందుకే బాబుపై కేసులు..ఆయన వల్లే మాకు ఉపాధి అవకాశాలు లభించాయి..మా జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబుకు అండగా ఉంటాం..సైకో పోవాలి..సైకిల్ రావాలి..కక్ష సాధింపు రాజకీయాలు అభివృద్ధికి విఘాతం..వచ్చే ఎన్నికల్లో మా తడాఖా చూపిస్తామని' అంటూ ఆందోళనలో పాల్గొన్న ఐటీ ఉద్యోగులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఐటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హరికృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే నిరసనలో ఐటీ ఉద్యోగులకు సంఘీభావం చెప్పిన టీడీపీ నేతలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు, బంటు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. వీరందరిని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ధర్మాసనం నుంచి జ్ఞాన్‌వాపి కేసులను ఉపసంహరణ

- అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు

న్యూఢిల్లీ: వారణాసిలోని జ్ఞాన్‌వాపి మసీదుపై సవాల్‌కు సంబంధించిన కేసులను అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రస్తుత ధర్మాసనం నుంచి ఉపసంహరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయపరమైన హక్కు, క్రమశిక్షణను పేర్కొంటూ ఈ ఆదేశాలిచ్చారు. జస్టిస్ ప్రకాష్ పాడియా నేతృత్వంలోని సింగిల్ జడ్జి బెంచ్ నుంచి కేసులను ఉపసంహరించుకోవాలని చీఫ్ జస్టిస్ ప్రిటింకర్ దివాకర్ ఆగస్టు 11 నాటి ఒక అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. సీజే దివాకర్ ఆగస్టు 28న మరోసారి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. బెంచ్‌ను కొత్తగా ప్రతిపాదించాలని కూడా ఆయన పిలుపునివ్వటం గమనార్హం. "రోస్టర్ ప్రకారం సంబంధిత సింగిల్ జడ్జి ఈ విషయంలో అధికార పరిధిని కోల్పోయిన తర్వాత కూడా కేసులు అదే కోర్టు ముందు జాబితా చేయబడటం కొనసాగిందని ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులు పేర్కొన్నాయి. ఈ కేసు వాస్తవాలు విధానపరమైన ఉల్లంఘనకు సంబంధించి మరింత సమస్యాత్మక దృష్టాంతాన్ని సూచిస్తున్నాయని ఆర్డర్ పేర్కొన్నది.

జేఎల్ ఇంగ్లీష్ పరీక్షకు వ్యాలిడిటీ లేదు

- ప్రకటించిన సిలబస్ ఒకటి.. వచ్చిన ప్రశ్నలు మరొకటి
- ప్రశ్నాపత్రాన్ని పున:పరీక్షించాలి
- సీనియర్ ఆంగ్ల ప్రొఫెసర్‌తో కమిటీ వేయాలి :ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా.ఎల్చల దత్తాత్రేయ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జేఎల్ పరీక్షల్లో తొలి పరీక్షగా మంగళవారం జరిగిన జేఎల్ ఆంగ్ల ప్రశ్నాపత్రానికి వ్యాలిడిటీ లేదని నిరుద్యోగ ఓయూ జేఏసీ అధ్యక్షుడు డా.ఎల్చల దత్తాత్రేయ అన్నారు. బుధవారం ఓయూలో నిరుద్యోగ జేఎల్ ఆంగ్ల అభ్యర్థులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సిలబస్ ప్రకారం జేఎల్ ఆంగ్ల ప్రశ్నాపత్రాన్ని తయారు చేయలేదని, సిలబస్‌లో లేని అంశాలే 70 శాతం వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం టీఎస్‌పీఎస్సీ అధికారులు ఈ ప్రశ్నాపత్రాన్ని సమీక్షించి, అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రశ్నాపత్రాన్ని పున:సమీక్షించి సిలబస్‌లో లేని ప్రశ్నలను తొలగించాలని, సీనియర్ ప్రొఫెసర్‌తో కమిటీ వేసి జేఎల్ ఆంగ్ల ప్రశ్నాపత్ర వ్యాలిడిటీని తేల్చాలన్నారు. కటాఫ్ మార్క్‌లను తగ్గించాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2007లో వచ్చిన జేఎల్ నోటిఫికేషన్ చివరిదని, 16 సంవత్సరాల తరువాత వచ్చిన ఈ నోటిఫికేషన్‌లో ప్రకటించిన సిలబస్ ప్రకారం ప్రశ్నాపత్రం ఇవ్వకపోవడం నిరుద్యోగులకు నిరాశను మిగిల్చిందన్నారు. ఇప్పటికైనా టీఎస్‌పీఎస్సీ అధికారులు మేల్కొని ఈ ప్రశ్నాపత్రంపై సమీక్ష నిర్వహించి సిలబస్‌లో లేని ప్రశ్నలకు తొలగించి, వ్యాలిడిటీని సీనియర్ ఆంగ్ల ప్రొఫెసర్‌తో నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఎల్ ఆంగ్ల అభ్యర్థులు ప్రణీత్, అంజి యాదవ్, రాజేష్, నరేందర్, షబ్బీర్, నరేష్, చిరంజీవి, నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సోనియా సభకు అడ్డంకులు

- ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్‌పై రేవంత్ ధ్వజం
- కేయూలో విద్యార్థుల దీక్షకు సంఘీభావం



నవ తెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సోనియా సభకు ప్రధాని మోదీ, సీఎం కేసీఆర్ అడ్డంకులు సృష్టిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షులు ఎ. రేవంత్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం వరంగల్ జిల్లాలో పర్యటించిన రేవంత్‌రెడ్డి.. తొలుత కాకతీయ విశ్వవిద్యాలయం క్రాస్‌రోడ్డులో దీక్ష చేస్తున్న విద్యార్థులను పరామర్శించి వారి పోరాటానికి సంఘీభావం తెలిపారు. వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పీహెచ్‌డీ అడ్మిషన్లలో జరిగిన అవకతవలను ప్రశ్నించిన విద్యార్థులకు వైస్ చాన్సలర్ సమగ్రంగా స్పందించి ఉంటే ఈ రోజు ఈ నిరసన ఉండేది కదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పోరాటాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. యూనివర్సిటీ విద్యార్థుల తెలంగాణ ఉద్యమంలో చేసిన త్యాగాల ఫలితంగానే ఈ రోజు మీకు పదవులు వచ్చిన సంగతి గుర్తించాలని హెచ్చరించారు. విద్యార్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం హన్మకొండ విష్ణుప్రియ గార్డెన్‌లో హన్మకొండ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 17వ తేదీన హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగసభకు లక్షలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా, ఈనెల 17న వరంగల్‌లో బీజేపీ సభ నిర్వహిస్తామని, ఇందులో హెూంమంత్రి అమిత్‌షా పాల్గొంటారని ప్రకటించిన మంత్రి కిషన్‌రెడ్డి.. అదేరోజు సోనియాగాంధీ హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిసి సభను వరంగల్ నుంచి హైదరాబాద్‌కు మార్చుకున్నారని ఆరోపించారు. సోనియా సభకు పరేడ్ గ్రౌండ్‌తోపాటు ఏ మైదానం దొరకకుండా చేశారన్నారు. చివరకు తుక్కుగూడలోని రైతులే స్వచ్ఛందంగా బహిరంగసభ నిర్వహించడానికి భూములను ఇచ్చారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్.. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని కేంద్రంలో బీజేపీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించి.. తీవ్రస్థాయిలో నిరుద్యోగం పెంచిందని ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి అంతా కేసీఆర్ కుటుంబానికే పరిమితమైందన్నారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో పేద ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ఆంధ్రా చిన్నజీయర్ స్వామి కాళ్ల వద్ద తెలంగాణ ఆత్మగౌరవాన్ని సీఎం కేసీఆర్ తాకట్టుపెట్టారన్నారు. త్వరలోనే కేవీపీ, కేసీఆర్ కలిసి చర్చలు జరిపిన ఫోటోలను బహిర్గతం చేస్తానని తెలిపారు. తెలంగాణపై చిత్తశుద్ధి ఉంటే అమరవీరుల స్తూపం వద్ద చర్చకు సిద్ధమా అని సీఎంకు రేవంత్ సవాల్ విసిరారు.

మోదీతో అంటకాగుతున్న కేసీఆర్

తొలి ఉద్యమంలో 369 మంది, మలి ఉద్యమంలో 1200 మంది తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానాలు చేసుకోవడాన్ని గుర్తించి సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే, ఆమెను సాదరంగా ఆహ్వానించాల్సిన సీఎం కేసీఆర్ ప్రధాని మోదీతో అంటకాగుతున్నారని ఆరోపించారు. సోనియా సభకు కుట్రతో, కుతంత్రాలతో అడ్డంకులు కల్పిస్తున్నారన్నారు. వీరి కుట్రలను భగ్నం చేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయం చేకూర్చాలని పిలుపునిచ్చారు.

ఈ సభలో ఏఐసీసీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రదీప్ ఉత్తమ్ రావు దాళ్వి, టీపీసీసీ పరిశీలకులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, శోభ, మాజీ మంత్రులు పోరిక బలరాంనాయక్, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు వేం నరేందర్‌రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, గండ్ర సత్యనారాయణరావు, దొమ్మటి సాంబయ్య, డీసీసీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నవరాత్రులకు భారీ బందోబస్తు

- హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీసుల అప్రమత్తం
- జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, విద్యుత్, జలమండలి అధికారులతో సమావేశాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గణేశ్ నవరాత్రుల నేపథ్యంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈనెల 18 నుంచి నవరాత్రులు ప్రారంభం కానుండటంతో అందుకు కావాల్సిన ఏర్పాట్లు, భద్రతతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులు దృష్టి సారించారు. గణేశ్ విగ్రహాలను ప్రతిష్టించినప్పటి నుంచి నగరంలో సందడి వాతావరణం ఏర్పడనుంది. మూడు కమిషనరేట్ల పరిధిలో దాదాపు 60వేలకుపైగా విగ్రహాలను ప్రతిష్టించే అవకాశముందని అధికారుల అంచనా. గణేశ్ పండుగ ప్రారంభం నుంచి నిమజ్జనం ప్రక్రియ పూర్తయ్యేవరకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగను పూర్తి చేసేవిధంగా చర్యలు చేపడుతున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పాత నేరస్థులు, రౌడీ షీటర్ల కదలికలపై ఆరా తీస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ఎప్పటికప్పుడూ సమాచారం సేకరిస్తున్నారు. దేవాలయాల నిర్వాహకులు, మండపాలను ఏర్పాటు చేయనున్న వారికి పోలీస్ అధికారులు ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేయనున్నారు. భద్రతలో భాగంగా నగరంలో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు. మహిళల భద్రత, ఆకతాయిల ఆటకట్టించేందుకు షీ బృందాలను రంగంలోకి దించుతున్నారు. ట్రాఫిక్, సివిల్, టాస్క్‌ఫోర్స్, ఎస్‌వోటీ, ర్యాపిడ్ యాక్షన్ పోలీసులతోపాటు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించనున్నారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్, రెవెన్యూతోపాటు తదితర శాఖల అధికారులతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర కో-ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించారు.

క్షేత్రస్థాయిలో అప్రమత్తం

గణేశ్ విగ్రహ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయిలో పోలీస్ సిబ్బందికి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మూడు కమిషనరేట్ల పరిధిలో విగ్రహాలను నిమజ్జనం చేయనున్న చెరువులు, కుంటలు, సరస్సులను ముందుగానే పరిశీలించాలని, కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఇతర శాఖల అధికారులు, నగరవాసులు, నిర్వాహకులతో సమన్వయంతో పనిచేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాలన్నారు.

బలవంతపు వసూళ్లపై ప్రత్యేక దృష్టి

గణేశ్ పండుగను పురష్కరించుకుని ఎవరైనా బలవంతపు వసూళ్లకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ముగ్గురు పోలీసు కమిషనర్లు హెచ్చరించారు. కొందరు సిబ్బందిని మఫ్టీలో ఉంచి సమాచారం సేకరిస్తున్నారు. ఇప్పటికే కొందరు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నట్టు పోలీస్ అధికారుల దృష్టికి రావడంతో వారిని హెచ్చరించినట్టు సమాచారం. గణేశ్ విగ్రహాల ఏర్పాటు కోసం అనుమతులు తీసుకోవాలన్నారు.

ఓట్ల నమోదులో ప్రయాస

- సవరణకు సహకరించని అధికారులు
- యువకుల ఓట్ల నమోదులో నిర్లక్ష్యం
- చెత్త బుట్టలో ఫామ్-6 దరఖాస్తులు


(ఫైల్)

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా కీలకం. అలాంటి ఓటు హక్కును పొందేందుకు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలగాను 18 ఏండ్లు నిండిన యువకులతోపాటు కొత్తగా ఓటు నమోదు చేసుకునే వారికి, జాబితాలో తప్పులు, చేర్పులు, మార్పులు సవరణ చేసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చినప్పటికీ చాలా చోట్ల అధికారుల తీరు వల్ల కొత్తగా ఓట్లు నమోదు కావడం లేదు. అధికార పార్టీ నాయకులు ఇచ్చిన దరఖాస్తులను మాత్రమే నమోదు చేస్తున్నారు. ఇతరులు, సామాన్య ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను నిరాకరిస్తున్నారు. ఏదో ఒక సాకు చెప్పి వెనక్కి పంపిస్తున్నారు. వివాహం చేసుకున్న వారి ఓట్లు ఆయా నియోజకవర్గాల్లో నమోదు కావడం లేదు. కానీ అధికార పార్టీ నాయకులు సొంతంగా ఆన్‌లైన్ చేయించిన దరఖాస్తులకు మాత్రం ఎలాంటి విచారణా చేపట్టకుండానే ఆమోదం తెలుపుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఓటు సవరణ పై అధికారుల నిర్లక్ష్యం

ఫారం 8 ద్వారా ఓటరు జాబితాలో సవరణ చేసుకోవాలి. పేర్లు, ఇంటి నెంబర్లు, ఫొటోలు, ఇతర వివరాలు మార్చుకునేందుకు అవకాశం ఉంది. అయితే, సవరణ కోసం చేసుకున్న దరఖాస్తులను అధికారులు పరిగణలోకి తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే బిఎల్వోలు (పోలింగ్ బూత్‌స్థాయి అధికారులు) దరఖాస్తులు పరిశీలించకుండా.. సవరణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చనిపోయిన వారి ఓట్లు, వివాహం చేసుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి ఓట్లను జాబితా నుంచి తొలగించడం.. బదిలీ చేయడానికి ఎన్నికల కమిషన్ ఆదేశించింది. దానికిగాను ఫామ్ నెంబర్ 7 ఇవ్వాలని సూచించింది. వాస్తవానికి ఆయా పోలింగ్ పరిధిలో విధులు నిర్వహించే బిఎల్ఓల వద్ద ఆ పోలింగ్ కేంద్రం పరిధిలోని చనిపోయిన వారి వివరాలు స్పష్టంగా ఉంటాయి. బిఎల్వోలు అంగన్వాడీ ఉద్యోగులు కావడం వల్ల మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేయడంలో అంగన్వాడీ టీచర్లే కీలకంగా వ్యవహరిస్తారు. కానీ ఓటర్ జాబితాలో చనిపోయిన వారి ఓటు తొలగించాలంటే కుటుంబ సభ్యుల ద్వారా ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని అధికారులు ఉంటున్నాయి.

ఫారం 6, 8 ను తీసుకోని అధికారులు

18 సంవత్సరాలు నిండిన యువకులు ఓటు హక్కును విధిగా నమోదు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ పిలుపునిచ్చింది. అదేవిధంగా ఆయా గ్రామాల్లోని వార్డుల్లో వలస వచ్చిన వారి ఓట్లను కూడా నమోదు చేసుకోవాలని సూచించింది. దీనికి ఫారం నెంబర్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. యువకుల ఓట్లకు తప్పనిసరిగా ఆధార్ కార్డుతోపాటు వయసు ధ్రువీకరించే సర్టిఫికెట్ జత చేయాలని పేర్కొన్నారు. 20 సంవత్సరాలు పైబడి ఉన్న వారి దరఖాస్తులకు ధ్రువీకరణ పత్రం లేకపోయినా సరిపోతుంది. కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకుంటే ఎన్ని కల అధికారులు క్షేత్రస్థాయిలో విచా రణ జరపకుండానే రిజ క్ట్ చేస్తున్నారు. ఈనెల 2, 3 తేదీల్లో ప్రత్యేక క్యాంపుల ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. ఈనెల 19వ తేదీ వరకు నూతన ఓటరు దరఖాస్తు చేసుకునే గడువు ఉన్నది. ప్రస్తుతం బిఎల్ఓలు (అంగన్వాడీలు) నమ్మెలో పలుకుబడిగల వారు ఒత్తిడి చేస్తే దరఖాస్తు తీసుకుంటున్నారు తప్ప వాటిని ఆన్‌లైన్ చేయడం లేదు. 20 సంవత్సరాలు పైబడిన వారు ఓటు కోసం ఫామ్ నెంబరు 8 ద్వారా దరఖాస్తు చేసినప్పటికీ పరిగణలోకి తీసుకోవడం లేదు. గతంలో ఎక్కడ ఉన్నారో అక్కడి ఎన్నికల అధికారి నుంచి అక్కడ ఓటు తొలగిస్తున్నట్టు ధృవీకరణ పత్రం తీసుకొస్తే తప్ప ఇక్కడ నమోదు చేసుకో బోమని తేల్చి చెప్తున్నారు. చాలామంది వీటిని భరించలేక దరఖాస్తు చేయ డమే మా నేస్తు న్నారని సమాచారం.

ఆధార్ లింకు మరిచిన అధికారులు

ఓటుకు ఆధార్ లింకు చేయాలని నిబంధన పెట్టింది. బిఎల్వోలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల ఆధార్ నెంబర్‌ను సేకరించి లింకు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 90 శాతం ఓట్లను ఆధార్ లింక్ చేసినట్టు సమాచారం. మిర్యాలగూడ నియోజవర్గంలో 95శాతం ఓటుకు ఆధార్ లింక్ చేశారు. మిగిలిన శాతం పూర్తి చేసి 100శాతం లక్ష్యం సాధించాలని ఉన్నత అధికారులు పదేపదే సూచిస్తున్నప్పటికీ కింది స్థాయి అధికారులు అమలు చేయడం లేదు. ఆధార్ లింకు లేనివి.. మిగిలిన ఓట్లు అన్ని దొంగ ఓట్లుగా ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి.

అందుకే ఆధార్ లింక్ చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ శివారు ప్రాంతాల్లో గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేయించారని ఆరోపణలు ఉన్నాయి. ఆ ఓట్లకే ఇప్పుడు ఆధార్ లింక్ చేయడం లేదని ప్రతిపక్ష పార్టీలు బలంగా విమర్శిస్తున్నాయి. అంతేకాకుండా అధికార పార్టీ క్యాంపు కార్యాలయంలో అధికారుల సహకారంతో దొంగ ఓట్లను నమోదు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 27, 46,402 మంది ఓటర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 27 లక్షల 46,402 మంది ఓటర్లు ప్రస్తుతం ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఈనెల 19వ తేదీ వరకు ఓటుకు నమోదుకు గడువు ఉండటం వల్ల కొత్త ఓటర్ల సంఖ్య స్వల్పంగా పెరగనుంది.

ఈ సంవత్సరం జనవరి నుంచి ఇప్పటివరకు 58,584 కొత్త ఓట్లు నమోదయ్యాయి. గతంలో పురుషులు 13 లక్షల 38,169 మంది ఉండగా ప్రస్తుతం 13 లక్షల 67,735 మందికి పెరిగారు. మహిళలు గతంలో 13 లక్షల 49,568 మంది ఉండగా 13 లక్షల 78,452 మందికి పెరిగారు. థర్డ్ జెండర్ గతంలో 81 ఉండగా 155కు పెరిగారు.

మిర్యాలగూడలో 16,012 దరఖాస్తులు

మిర్యాలగూడ నియోజవర్గంలో జులై నుంచి ఇప్పటివరకు 16,012 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో నూతన ఓట్లు నమోదు చనిపోయిన వారి ఓట్ల తొలగింపు, ఓట్ల సవరణ దరఖాస్తులున్నాయి.

3,550 దరఖాస్తులు ఆఫ్‌లైన్ ద్వారా, 12,455 దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా వచ్చాయి. ఇందులో 6851 దరఖాస్తులను అప్రూవల్ చేశారు. మిగిలిన దరఖాస్తులను ప్రస్తుతం విచారిస్తున్నారు. దరఖాస్తుల నమోదుకు ఈనెల 19 వరకు గడువు ఉంది. అక్టోబర్ 4న తుది ఓటర్ జాబితా విడుదల కానుంది.

పారదర్శకంగా నిర్వహిస్తున్నాం
ఆర్డీఓ చెన్నయ్య

ఓటు నమోదు, సవరణ, తొలగింపు పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. వచ్చిన దరఖాస్తులను వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతున్నాం. కొత్త ఓట్లు వెంటనే ఆన్‌లైన్ చేసి అప్రూవల్ చేస్తున్నాం. ఓట్ల సవరణ కూడా వెంటనే చేపడుతున్నాం.చనిపోయిన వారి, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను పరిశీలించి తొలగిస్తున్నాం. ఈనెల 19 వరకు కొత్త ఓట్ల కోసం నమోదు చేసుకోవచ్చు. అక్టోబర్ 4న తుది ఓట జాబితా విడుదల చేస్తాం.

నియోజకవర్గాల వారీగా ఓటర్లు

	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
మిర్యాలగూడ	1,08,047	110629	20	2,18,696
సాగర్	1,10,571	112839	21	2,23,43
దేవరకొండ	1,17,363	116037	5	2,31,215
నల్గొండ	1,12,994	117097	53	230144
నకిరేకల్	1,18,990	118819	04	237813
భువనగిరి	1,03,741	103092	0	206833
ఆలేరు.	111,336	109294	08	220638
హుజుర్నగర్	1,16,598	120720	07	237325
కోదాడ.	1,13,333	117062	11	230406
సూర్యాపేట	1,11,667	114910	04	226571
తుంగతుర్తి	1,21,058	119039	07	240104

రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులు

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం.. నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య స్పష్టంచేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా వరంగల్ జిల్లా రంగశాయిపేట ఆ పార్టీ స్థానిక కమిటీ ఆధ్వర్యంలో ఏరియా కమిటీ కార్యదర్శి మాలోతు సాగర్ అధ్యక్షతన ఆర్టీఏ జంక్షన్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా పాల్గొన్న నాగయ్య మాట్లాడుతూ.. ఆనాడు.. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టులు.. బ్రిటీషర్లు, నిజాం, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేశారని, దాని ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయ్యిందని తెలిపారు. కులమతాలతో సంబంధం లేకుండా భూమి కోసం, విముక్తి కోసం జరిగిన చారిత్రక పోరాట చరిత్రను కూడా ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం బీజేపీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ.. బీజేపీ దాని అనుబంధ సంఘాలు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నారన్నారు.

ఢిల్లీలో జరుగుతున్న జీ 20 అంతర్జాతీయ సదస్సులో 'విద్వేషాలు వద్దు' అనే తీర్మానాన్ని ప్రధాని మోడీ ప్రవేశపెట్టి, అమోదించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి, ఏరియా కమిటీ సభ్యులు గణిపాక ఓదెలు, మాలోతు ప్రత్యుష, మన్నూరు జ్యోతి, రత్నం, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షకార్యదర్శులు అనీల్, దుర్గయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ సందీప్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కూన రాధిక, కేవీపీఎస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ గజ్జ చందు, శాఖ కార్యదర్శులు, పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి : ఢిల్లీ జేఎఫ్ఎంఈ ధర్నాలో నేతల డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పేదలకు విద్యను దూరం చేయడంతోపాటు దేశ సమగ్రతకు నష్టాన్ని చేకూర్చే జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)ని వెంటనే రద్దు చేయాలని పలువురు రాజకీయ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సామాజిక భద్రతకు సంబంధించిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జాయింట్ ఫోరమ్ ఫర్ మూవ్‌మెంట్ ఆన్ ఎడ్యుకేషన్ (జేఎఫ్ఎంఈ) ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి విశ్వవిద్యాలయాలు, కాలేజీల నుంచి అధ్యాపకులు, పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు నీలోత్పల్‌బసు, సీఐటీయూ కార్యదర్శి తైవాన్ సైన్ హాజరై మద్దతు ప్రకటించారు. విద్యను వ్యాపారమయం చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ఎన్ఈపీ వల్ల తీవ్ర నష్టమని వారు విమర్శించారు. దేశ సమైక్యతకు భంగం కలిగిస్తూ లౌకిక విలువలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని అన్నారు. విద్యార్థుల మెదళ్లలో మత భావనలను నింపడానికే అది ఉపయోగపడుతుందన్నారు. ఎన్ఈపీని రద్దు చేసే వరకు పోరాడతామని అధ్యాపక, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ముక్తకంఠంతో చెప్పారు. ఉద్యోగుల హక్కుగా ఉన్న పాత పెన్షన్‌ని బిక్షగా మార్చి చందాతో కూడిన జాతీయ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చి, ఉద్యోగుల సామాజిక భద్రతను ఆందోళనకరంగా మార్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాల్సిందేనని డిమాండ్ చేశారు. సీపీఎస్‌కు ప్రత్యామ్నాయం జీపీఎస్ అంటూ మసిపూసి మారేడు కాయ చేసినా అంగీకారం కాదన్నారు. పాత పెన్షన్ పునరుద్ధరణ మినహా ప్రత్యామ్నాయం ఏదీ లేదని స్పష్టం చేశారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పేరు పెట్టినా, పాత పెన్షన్ విధానానికి సాటి రావనీ, వెంటనే ఆ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గత ఆరేండ్లుగా ఈ ప్రభుత్వాలు పర్మినెంట్ ఉద్యోగాలను భర్తీ చేయలేదని చెప్పారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ మొత్తాన్ని వెంటనే పర్మినెంట్ చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉమ్మడి పరీక్షల విధానం పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం వైఖరిని తప్పుపట్టారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న రాజ్యాంగబద్ధ స్వేచ్ఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీట్ లాంటి పరీక్షలు రద్దు చేయాలన్నారు. విద్యను, విశ్వవిద్యాలయాలను ప్రయివేటీకరణ నుంచి రక్షించాలని కోరారు. పాఠశాల నుంచి కళాశాల వరకు విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సీఎన్ భారతి, ఉపాధ్యక్షులు చావ రవి, మహవీర్‌తోపాటు జేఎఫ్ఎంఈ భాగస్వామ్య సంఘాల జాతీయ నాయకులు ఇంద్రశేఖర్, అజిత్ నారాయణ మిశ్రా, అరుణకుమార్, మహంతి మిశ్రా, గుప్త, ఎంబీ సత్యం, కె నరసింహారెడ్డి తదితరులతోపాటు తెలంగాణ నుంచి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, నాయకులు అరుణకుమారి, నక్కా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భోపాల్‌లో భారీ ర్యాలీ

మొదటి పేజీ తరువాయి

ఇండియా కూటమి సమన్వయ కమిటీ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీకి ఎంపికైన 12 పార్టీల నుంచి శరద్ పవార్ (ఎన్‌సీపీ), డి.రాజా (సీపీఐ), హేమంత్ సోరెన్ (జేఎంఎం), కెసి వేణుగోపాల్ (కాంగ్రెస్), టిఆర్ బాలు (డీఎంకె), తేజస్వి యాదవ్ (ఆర్జేడీ), సంజయ్ రౌత్ (శివసేన), సంజయ్ ఝా (జేడీయూ), జావెద్ అలీ (ఎస్పీ), రాఘవ్ చడ్డా (ఆప్), ఒమర్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), మెహబూబా ముఫ్తి (పీడీపీ) పాల్గొన్నారు. బీజేపీ ప్రతీకార రాజకీయాల కారణంగా, ఈడీ సమన్ల వల్ల టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ, జేడీయూ నేత లలన్ సింగ్ హాజరుకాలేదు.సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేతలందరతో కలిసి కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ సీట్ల పంపకానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభించాలని సమన్వయ కమిటీ నిర్ణయించిందన్నారు. పార్టీలతో చర్చలు జరిపి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్టు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉమ్మడి బహిరంగ సభలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించిందన్నారు.కూటమి పార్టీలు ఏవీ తమ ప్రతినిధులను మీడియా చర్చలకు పంపకూడదని, ఎవరి షోలలో ఎవరి పాల్గోవాలో ప్రతినిధుల పేర్లను నిర్ణయించే అధికారం మీడియా కో-ఆర్డినేషన్ కమిటీ సబ్ గ్రూప్‌కు ఇచ్చినట్టు తెలిపారు. కుల గణన అంశాన్ని చేపట్టేందుకు సమావేశానికి హాజరైన పార్టీలు అంగీకరించాయని అన్నారు. కుల గణనపై తృణమూల్ కాంగ్రెస్ వైఖరికి సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించిన కెసి వేణుగోపాల్, టీఎంసీ ప్రతినిధి ఇప్పుడు లేరని, ఇక్కడ ఉన్న పార్టీలన్నీ మద్దతు ఇచ్చాయని అన్నారు.

ఉస్మానియా ఆస్పత్రిని పునర్ నిర్మించాలి

- దాక్టర్ల డిమాండ్లను నెరవేర్చాలి : మహాధర్నాలో ప్రభుత్వ వైద్యుల సంఘం నేతలు
- త్వరలో వైద్యగర్జన నిర్వహిస్తామని హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిని పునర్ నిర్మించాలని ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆస్పత్రి ఆవరణలో నిర్వహించిన మహాధర్నాలో సంఘం నాయకులు డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ బొంగు రమేశ్, డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్ తదితరులు మాట్లాడారు. ఉస్మానియా ఆస్పత్రిని ట్విన్ టవర్స్‌గా నిర్మిస్తామని సీఎం కేసీఆర్ గతంలో మాటిచ్చారని గుర్తుచేశారు. అయితే కోర్టు కేసులున్నాయనే సాకుతో కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయాన్ని నిర్మించి, నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల పనుల్ని ప్రారంభించిన ప్రభుత్వానికి ఉస్మానియా నిర్మాణం ఎందుకు సాధ్యం కాదని వారు ప్రశ్నించారు. గతంలో ఎంఐఎం పార్టీ అడ్డుపడుతుందనీ సాకులు చెప్పారనీ, అయితే ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ స్వయంగా ఉస్మానియా ఆస్పత్రిని సందర్శించి పునర్ నిర్మాణానికి అభ్యంతరం లేదని ప్రకటించిన విషయాన్ని నాయకులు గుర్తుచేశారు. డీఎంఈ పరిధిలో పని చేసే వైద్యులకు పీఆర్సీ ఎరియర్స్ బకాయిలు విడుదల చేయాలనీ, జీవో నెంబర్ 142 రద్దు చేస్తూ డిప్యూటీ డీఎంహెచ్ఓ పోస్టులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో చేసినట్టుగా టీవీవీపీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అభ్యంతరమేంటని ప్రశ్నించారు. డిమాండ్లను నెరవేర్చకుంటే అన్ని రాజకీయ పార్టీలతో కలిసి త్వరలో వైద్యగర్జన నిర్వహిస్తామనీ, ఉధృత సమ్మెకూ వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరహరి తదితరులు పాల్గొన్నారు.

ఛలో డీహెచ్ కార్యాలయం

మరోవైపు తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం హలో డాక్టర్ ...ఛలో డీహెచ్ పేరుతో బుధవారం మధ్యాహ్నం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. కోఠిలోని డీహెచ్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్, డాక్టర్ బొంగు రమేశ్, డాక్టర్ పల్లం ప్రవీణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. జీవో నెంబర్ 142ను రద్దు చేయాలని కోరారు.

'పటాన్‌చెరు బీఆర్ఎస్ టికెట్ ముదిరాజ్ లకివ్వాలి'

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పటాన్‌చెరు శాసనసభా నియోజకవర్గం టికెట్‌ను ముదిరాజ్‌లకు కేటాయించాలనీ, లేకపోతే బీఆర్ఎస్ పార్టీకి దూరమవుతామని ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్‌లు హెచ్చరించారు. ఈ మేరకు పటాన్‌చెరు బీఆర్ఎస్ టికెట్‌పై పునరాలోచించాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజులు బుధవారం శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్‌కు వినతిపత్రం సమర్పించారు.

నవతెలంగాణ
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
7
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com

'సమ సమాజ స్థాపనకు పాటుపడాలి'



నవతెలంగాణ- హయత్‌నగర్

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని సమ సమాజ స్థాపనకు పాటుపడాలని బీఆర్ఎస్ మన్సూరాబాద్ మహిళా ప్రెసిడెంట్ కోసనం ధనలక్ష్మి కోరారు. ఎల్బీనగర్ నియోజక వర్గ పరిధి మన్సూరాబాద్‌లోని పలు కాలనీలలో బుధవారం మహిళా ప్రెసిడెంట్ కోసనం ధనలక్ష్మి ఆధ్వర్యంలో 18 ఏండ్లు నిండిన యువతీ యువకుల కోసం ఓటు హక్కు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకూ వెళ్లి ఓటు హక్కు నమోదు పత్రాలను సేకరించి..ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి అంద జేశారు. ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి ధనలక్ష్మి, శ్యామల, మంజుల, కృష్ణ కుమారి, సతీష్, స్వాతి, నవీన్ కల్పజా, విజయలక్ష్మి, రంగారెడ్డి, రాజలక్ష్మి, సునీత, సామ పెద్ద రంగారెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి రూ.40వేలు విరాళం



నవతెలంగాణ - చైతన్యపురి

నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం నరసింహులు గూడెంకు చెందిన రాకేష్ రెడ్డి బుధవారం వృద్ధాశ్రమ నిర్వాహకులు పెద్ది శంకర్‌కు రూ.40వేల చెక్కును విరాళంగా అందజేశారు. ఓల్డ్ ఏజ్ హెూంలో వృద్ధుల కష్టాలు చూసి మానవతా దృక్పథంతో ఈ సాయం చేశానని రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శశాంక్ రెడ్డి, చిలుక గోవర్ధన్ రెడ్డి, ఐ.అనిల్ కుమార్, పి.సాయికిరణ్ ఎస్.కిరణ్, ఎస్.చిన్న, ఈ.శ్రీనివాస్, కే.కోటేశ్వర్లు, మని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత వాతావరణానికి కృషి చేయాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి ఒక్కరూ కాలుష్య రహిత వాతావరణానికి కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన గోడపత్రికను బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ మధుసుదన్, డీఆర్వో వెంకటచారిలతో కలిసి ఆవిష్కరించారు. వినాయక చవితి పండుగకు అందరూ మట్టి గణపతులను పూజించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తయారు చేసిన మట్టి గణపతులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



- సీఐటీయూ నాయకులు కేసరి నర్సిరెడ్డి, ఆలేటి ఎల్లయ్య

నవతెలంగాణ- వనస్థలిపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి, ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్యలు అన్నారు. వనస్థలిపురం లేబర్ అడ్డాలో బుధవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆలేటి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఐత రాజు అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, పొట్టి పాక రామస్వామి, ఉపాధ్యక్షులు కే. మల్లేష్, చుక్క రాములు, ఏ రాంబాబు, రాఘవేంద్ర, సహాయ కార్యదర్శిలు సత్తూర్, అంజయ్య గౌడ్, డొక్కా పరశురాములు, ఎం పురుషోత్తం గద్దల వెంకటేశ్వర్లు, సుక్క భద్రయ్య, చుక్కరాజు, బుద్దుల ఎల్లయ్యలు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 44 చట్టాలను మార్చడం, కార్మికులకు కనీస జీవోలు విడుదల చేయకుండా మొండిగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కార్మిక సంక్షేమ బోర్డులో నిధులు కార్మికుల కోసమే ఖర్చు పెట్టాలని నిబంధనలో ఉన్నా.. ప్రభుత్వాలు అధికారులు వాటిని పక్కదారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులో సభ్యులుగా ఉన్న కార్మికులందరికీ లక్ష మోటార్ సైకిల్ ఇస్తామని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారు కానీ..నేటికి నెరవేరలేదని విమర్శించారు. వనస్థలిపురంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను అర్హులైన పేదలందరికీ కేటాయించాలని కోరారు. కార్మికులందరికీ లక్ష బైకులు పంపిణీ చేయాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని, పెండింగ్ లో ఉన్న డెలివరీ బెనిఫిట్స్, మ్యారేజ్ బెనిఫిట్స్, పెండింగ్ లో ఉన్న బెనిఫిట్స్ అని వెంటనే విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులందరినీ ఏకం చేసి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విష్ణు, మల్లమ్మ, అనిత, సువర్ణ, స్పందన, చిన్న దేవన్న, కమలమ్మ వెంకటయ్య, చిన్నన్నయ్య, శేఖర్, వెంకటయ్య కసన అంజయ్య, రాధా నాగమ్మ, పార్వతమ్మ పద్మ, రవి, విజయమ్మ పాల్గొన్నారు.

మతం రంగుతో ప్రజలను మోసం చేయొద్దు..



- సీపీఐ(ఎం) నాయకురాలు ఎం.మీన

నవతెలంగాణ - ధూల్ పేట్

మతం రంగుతో ప్రజలను మోసం చేయొద్దని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకురాలు ఎం.మీన బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా బుధవారం సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆమె కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య ప్రాణాలర్పనతో మొదలైన సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా హైదరాబాద్ రాజ్యం నిజాం సంస్థానం ఇండియన్ యూనియన్ లో విలీనమైందన్నారు. ఇంతటి మహోత్తర పోరాటానికి మతం రంగు పులిమేందుకు మతోన్మాదులు ప్రయత్నిస్తూ వర్గాల మధ్య మనోభేదాలను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కొత్త తరాలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత ఆ పోరాట వారసులైన కమ్యూనిస్టుల మీద ఉందన్నారు. ప్రభుత్వాలు రాజకీయ లబ్ది పొందేందుకే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులుముతూ చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు చైతన్యం ప్రదర్శించాలని, శ్రామికులు ఐక్యంగా నిలిచి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల ఎత్తుగడలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలి

- రాచకొండ ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ



నవతెలంగాణ - వనస్థలిపురం

గణేష్ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలని రాచకొండ ఎల్బీనగర్ డీసీపీ సాయిశ్రీ మండప నిర్వాహకులకు సూచించారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బుధవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కిన్నెర గ్రాండ్ కన్వెన్షన్,హెూటల్ లో గణేష్ మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ పోలీసులు వద్ద ఉన్న ఫారంను మండప నిర్వాహకులు తీసుకుని పూర్తి వివరాలతో సమాచారం ఇవ్వాలని అన్నారు. 2021 సంవత్సరంలో గణేష్ ఉత్సవాల్లో కొన్ని ఘటనలు చోటుచేసుకున్నాయని, అలా మళ్లీ జరగకుండా మండపంలో దీపాలు పెట్టేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండప నిర్వాహకులు మండపాన్ని బలిష్టంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్వాహకులు నిమజ్జన సమయాన్ని ఒక రోజు ముందుగానే పోలీసులకు తెలపాలన్నారు. నిమజ్జనం సమయంలో పిల్లలను మండపంలోకి నిర్వాహకులు అనుమతించకూడదని తెలిపారు.

అనంతరం వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, మండప నిర్వాహకులకు ఎలాంటి కష్టం వచ్చినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎమ్మార్వో సునీత, వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి, వనస్థలిపురం డిటెక్టివ్ సీఐ వెంకట్, వనస్థలిపురం ఏడీఈ రామచందర్, వనస్థలిపురం ఎస్ఐలు జగన్, మాధవరెడ్డి, నర్సింగ్ రాథోడ్, ఏడుకొండలు, రవి,పోలీస్ సిబ్బంది, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - నాగోల్

ఉప్పల నియోజక వర్గంలోని రామంతాపూర్‌కు చెందిన పేద విద్యార్థి శిరీషకు బుధవారం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల ఫౌండేషన్ ఛైర్మన్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాసగుప్త ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిరీష అనే విద్యార్థిని బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుందన్నారు. ఆమెకు కాలేజీ ఫీజు కోసం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10 వేలు విలువ గల చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి లాంఛనంగా మట్టి విగ్రహాల పంపిణీ

- మట్టి విగ్రహాల పంపిణీలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలి
- స్టాండింగ్ కమిటీ సమావేశంలో 10 అంశాలకు ఆమోదం
- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ - సిటీబ్యూరో

స్టాండింగ్ కమిటీ సమావేశంలో 10అంశాలకు ఆమోదం లభించింది. బుధవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ భవన నిర్మాణ వ్యర్థాలు అనుమతి లేని ప్రదేశాల్లో వేయకుండా కార్పొరేటర్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మట్టి విగ్రహాల పంపిణీలో కార్పొరేటర్లు భాగస్వాములు కావాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కోరారు. అనంతరం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ భవన నిర్మాణ, కూల్చివేసిన వ్యర్థాలు రోడ్లు, ఫుట్ పాత్, నాళాలు, చెరువులు అనుమతి లేని ప్రదేశాల్లో వేయడం జరుగుతున్నదని, ఆయా ప్రదేశాలలో వేయకుండా ప్రతి జోన్ కు రెండు చొప్పున టెంపరరీ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలు జీహెచ్ఎంసీ ద్వారా 3.10 లక్షలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా 90 వేలు మొత్తం 4 లక్షల విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. వార్డుకు 2800 నుండి 3 వేల విగ్రహాలు వార్డు కార్యాలయం నుండి పంపిణీ చేస్తామన్నారు. ఈ నెల 15వ తేదీన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద లాంఛనంగా ప్రారంభించనున్నట్లు కమిషనర్ రోనాల్డ్ రోస్ సభ్యులకు వివరించారు.

కమిటీ ఆమోదం...

కూకట్ పల్లి జోన్ వార్డు నెంబర్ 124 సర్కిల్ నెం 24 ఆల్విన్ కాలనీలో గల రాంకీ పియరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్ పద్ధతి ద్వారా తమ స్వంత నిధులతో రాంకీ పియారల్ లోపలి భాగంలో సీసీ రోడ్డుకు జీహెచ్ఎంసీ అనుమతికి కమిటీ ఆమోదం తెలిపింది. దీంతోపాటు శేరిలింగంపల్లి, గండిపేట, చంద్రాయణగుట్టలో చేపట్టే వివిధ పనులకు ఆమోదం లభించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కొన్ని హెడ్ అఫ్ అకౌంట్ మిగిలిన నిధులు కేటాయించిన కంటే ఎక్కువ ఖర్చు చేసిన పద్దులోకి బదిలీ చేసి అదే పద్దులో పున: కేటాయింపు చేయుటకు కమిటీ ఆమోదం తెలిపింది. జూలై 31,2023 మాసంలో జీహెచ్ఎంసీకి వచ్చిన ఆదాయ వ్యయ నివేదిక కమిటీ ఆమోదం లభించింది. ఈ సమావేశంలో కమిషనర్ రోనాల్డ్ రోస్, ఈ.వి.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఇ.ఎన్.సి జియా ఉద్దీన్, హౌసింగ్ ఓ.ఎస్.డి సురేష్ కుమార్, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, యాదగిరి రావు, చంద్రకాంత్ రెడ్డి, జయరాజ్ కెనడి, విజయలక్ష్మి గీతా రాధిక, ఉపేందర్ రెడ్డి, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, సి.ఇ దేవానంద్, చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు, ఎస్.ఎన్.డి.పి సి.ఇ కిషన్, చీఫ్ ఎంటమాలజీ డా.రాంబాబు, జోనల్ కమిషనర్లు వెంకటేష్ దోంత్రె, రవి కిరణ్, పంకజ, శ్రీనివాస్ రెడ్డి, మమత, వెంకన్న, సెక్రటరీ లక్ష్మితోపాటు స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయ్యద్ మిన్హాజుద్దీన్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహమ్మద్ అబ్దుల్ ముక్తర్, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, వనం సంగీత యాదవ్, సతీష్ బాబు పండాల, ఆర్. సునీత, టి.మహేశ్వరిలు పాల్గొన్నారు.

పనులు చేపట్టాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురి డివిజన్‌లోని వివిధ కాలనీలలో రోడ్డు పనులు చేపట్టాలని కార్పొరేటర్ రంగా నరసింహ గుప్తా కోరారు. ఈ మేరకు బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ గుప్తా మాట్లాడుతూ శివాజీ సాయి నగర్ నుండి సత్యనారాయణపురం మెయిన్ రోడ్డు వరకు, లక్ష్మీ నరసింహ ఆర్చ్ నుండి లక్ష్మీ నరసింహ దేవాలయం వరకు, చైతన్యపురి రామాలయం రోడ్ నెంబర్ 19, గణేష్ పురి కమ్యూనిటీ హాల్ నుండి గణేష్ పురి న్యూ బ్రిడ్జి వరకు, మారుతి నగర్ రోడ్ నెంబర్ 4 ,5, 6 ,7, 9, 10, 12బి, ప్రభాత్ నగర్ జీబీఆర్ హాస్పిటల్ నుండి గంగా హాస్పటల్ వరకు, వికాస్ నగర్ మీసేవ ఫుల్ రోడ్డు, న్యూ దిల్‌సుఖ్‌నగర్ రోడ్ నెంబర్ 2, 3, ద్వారకాపురం మెయిన్ రోడ్డు, విద్యుత్ నగర్ రోడ్ నెంబర్ 2 ,4, 5, భవాని నగర్ రోడ్ నెంబర్ 2,6,7,8 కాలనీలో పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ సమగ్రాభివృద్ధే లక్ష్యం



- మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతున్నామని మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ అన్నారు. 36వ డివిజన్ యంఎల్ఆర్ కాలనీలో రూ.51లక్షల హెచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, స్థానిక మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో మీర్‌పేట్ కార్పొరేషన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎద్ల మల్లేష్ ముదిరాజ్, కార్పొరేటర్లు వేముల నర్సింహ, నవీన్ గౌడ్, మోదల బాలకృష్ణ, కో-ఆప్షన్ సభ్యులు రవి నాయక్, కమిషనర్ ఏ.వాణి రెడ్డి, డీఈఈ గోపీనాథ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దిండు భూపేష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ కల్చరల్ కమిటీ చైర్మెన్‌లుగా భాస్కర్, శివకుమార్



నవతెలంగాణ- నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కల్చరల్ కమిటీ చైర్మన్‌లుగా కటకం భాస్కర్, తోట శివకుమార్ లను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా తెలిపారు. ఈ మేరకు బుధవారం నాగోలులోని శ్రీనివాస గుప్త క్యాంపు కార్యాల యంలో వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర కల్చరల్ కమిటీ చైర్మన్ కటకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్చి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

లింగోజి గూడ డివిజన్ పరిధిలోని తపోవన్ కాలనీ ఫేస్. 1 లో బుధవారం నూతన ఆర్చిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావులు హాజరై మాట్లాడారు. గతంలో చిన్నపాటి వర్షానికే కాలనీ మొత్తం వరద నీటిలో మునిగిపోవడం జరిగేదన్నారు. ఇండ్లు అమ్ముకొని వెళ్లిపోయే పరిస్థితి కూడా ఏర్పడిందని గుర్తుచేశారు. మొన్న కురిసిన వర్షాలకు గాను కాలనీనందు వరదనీరు నిలవడకపోడం పట్ల కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. ఎస్.ఎన్.డి.పీ.నాలాల పనుల వలన ఇప్పుడు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తోట రాజశేఖర్ రెడ్డి, కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త మధుసాగర్, ఇంద్రజీ, ప్రకాష్, ప్రసాద్, కాలనీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సెక్రటరీ రవికుమార్ యాదవ్, జాయింట్ సెక్రటరీ అనిల్ కుమార్ గౌడ్, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజర్ మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

నిర్భయంగా ఫిర్యాదు చేయండి : డీసీపీ ఉషా విశ్వనాథ్

- 15 రోజుల్లో 45 మంది ఆకతాయిలను పట్టుకున్న రాచకొండ షీ టీం



నవతెలంగాణ-హయత్ నగర్

మహిళలను వేధించే పోకిరిలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, వేధింపులకు గురైన మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని డీసీపీ ఉషా విశ్వనాథ్ అన్నారు. ఎల్బీనగర్ లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలోని షీ టీం కౌన్సెలింగ్ సెంటర్‌లో బుధవారం ఆకతాయిలు, వారి కుటుంబ సభ్యులతో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరిలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తున్నారని వివరించారు. రాచకొండ కమిషనర్ ఆదేశానుసారం రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 45 మంది ఆకతాయిలను (మేజర్స్-14, మైనర్స్ -31) షీ టీమ్స్ సిబ్బంది అరెస్టు చేశారన్నారు. గత నెల ఆగష్టు 1 నుండి15 వరకు 57 ఫిర్యాదు అందినట్టు చెప్పారు. ఆ ఫిర్యాదులపై విచారణ చేపట్టి..దర్యాప్తు పూర్తి చేశామన్నారు. ఫోన్ల ద్వారా వేధించినవి-15, వాట్సప్ కాల్స్, మెసేజ్ ద్వారా -18, సోషల్ మీడియా యాప్ ద్వారా - 16, నేరుగా వేధించినవి-8, వాటిలో క్రిమినల్ కేసెస్-15, పెట్టి కేసెస్ -9, కౌన్సెలింగ్- 33 కేసులు నమోదు చేశామన్నారు.

స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే షీ టీమ్స్‌ను, రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా, లేదా ప్రాంతాల వారీగా భువనగిరి ప్రాంతంలో- 8712662598, చౌటుప్పల్ ప్రాంతంలో - 8712662599, ఇబ్రహీం పట్నం - 8712662600, కుషాయిగూడ -8712662601, ఎల్బీ నగర్ -8712662602, మల్కాజిగిరి -8712662603, వనస్థలిపురం-8712662604 ఈ నెంబర్ల ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మ తుపాకీతో బెదిరించిన ఇద్దరు అరెస్టు



నవతెలంగాణ -వనస్థలిపురం

రోడ్డున పోయేవారిని బొమ్మ తుపాకీతో బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న నిందితులను..స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...తుర్కయాంజల్ శ్రీరామ్ నగర్‌కు చెందిన వీర్జాసింగ్ తన స్నేహితుడు వెంకట్ నాయక్‌తో కలిసి దిల్‌సుఖ్ నగర్‌లో షాపింగ్ చేసి తిరిగి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తూ ఇంజాపూర్ ఫారెస్ట్ పక్కన మూత్ర విసర్జనకు వాహనాన్ని ఆపారు. అదే అదునుగా భావించిన ఎల్బీనగర్ జనార్ధన్ రెడ్డి నగర్‌కు చెందిన బావోజు బాల బ్రహ్మచారి. వృత్తిరీత్యా గోల్డ్ స్మిత్, బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ గాయత్రీ నగర్‌కు చెందిన వినయ్ మౌర్య. వృత్తి రీత్యా కార్పెంటర్. ఇద్దరు కలిసి టీఎస్ 12 ఈ ఎఫ్ 4237 నెంబర్ గల ఇన్నోవా పై వచ్చి.. వీర్జా సింగ్ తలకు బొమ్మ తుపాకీ పెట్టి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంతలో అతని స్నేహితుడు వెంకట్ నాయక్ తుపాకీ తలకు పెట్టిన వ్యక్తిని గట్టిగా పట్టుకుని అరవడంతో అటుగా పోయే వాహనదారులు నిందితులను పట్టుకుని, పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆ ఇద్దరి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తర్వాత నిందితుల వద్ద నుంచి ఒక బొమ్మ తుపాకీ, రెండు సెల్ ఫోన్లు, ఒక ఇన్నోవా కారును స్వాధీనం చేసుకుని, వాళ్లను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.

స్థానికులకే ఇవ్వాలి.. లేదంటే ఉద్యమమే : ఎరుకల సంఘం



నవతెలంగాణ- హయత్‌నగర్

డబుల్ బెడ్ రూం ఇండ్లలో స్థానికులను కాదని.. వేరే వారిని తెచ్చి పెడితే, వారిని తరిమి కొట్టి ఉద్యమం చేస్తామని ఎరుకల సంఘం అధ్యక్షుడు జగన్నాథం గంగయ్య హెచ్చరించారు. ఎరుకల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తమ ప్రతాపం చూపిస్తామని, రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇప్పటి వరకు ఎరుకల కులస్తులకు ఏం చేయలేదని విమర్శించారు. గతంలో అక్కడ గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న కొందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చిది వాస్తవమే.. కానీ మిగతా పేద ఎరుకుల కులస్తుల కోసం దీక్ష చేపట్టినట్టు తెలిపారు. మా దీక్ష 14వ రోజుకు చేరుకుంది..కానీ ఇప్పటి వరకూ రెవెన్యూ మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకున్న పాపన పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. అర్హులైన ఎరుకల పేదలకు ఇక్కడే మిగిలి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ నిరసనలో స్వామి, అనిత, అంజి, హేమలత, సమ్మక్క, పాపమ్మ విజయ్, రాంబాబు, మారయ్య పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనితా నాయక్



నవతెలంగాణ - సంతోష్ నగర్

ఈ నెల 18వ తేదీ నుంచి జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో మహిళా బిల్లును ఆమోదించాలని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనితా నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా మహిళా బిల్లుకు మోక్షం లభించకుండా పెండింగ్లో ఉందని గుర్తు చేశారు. అనాదిగా అన్ని రంగాల్లో మహిళలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా బిల్లు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన పోరాటానికి ఇప్పటికే దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని, అందువల్ల ఆ బిల్లును ఆమోదించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఏకమై అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.

'నీట్' పీజీ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించిన ప్రవళికారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

నీట్ జాతీయస్థాయి పోస్ట్ గ్రాడ్యుయేట్ పరీక్షల్లో అంబవరం ప్రవళికారెడ్డి ఉత్తమ ర్యాంక్ సాధించింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ వైద్య కళాశాలలో పీజీ ఆబ్ట్రిక్స్ అండ్ గైనికాలజీ విభాగంలో సీట్ సాధించింది. కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీకి చెందిన జగ్జీవన్ రెడ్డి, గీతాదేవి దంపతుల కుమార్తె ప్రవళికారెడ్డి బుధవారం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత మహిళలకు అత్యుత్తమ సేవలు అందిస్తానని తెలిపారు. వైద్యురాలిగా నిరుపేదలకు సేవలందించాలనేదే తన లక్ష్యమని తెలిపారు. ఉస్మానియా వైద్య కళాశాల అధ్యాపకులు, మా కుటుంబ సభ్యుల సహకారంతో సీట్ సాధించానని పేర్కొన్నారు. ఉస్మానియా మెడికల్ కాలేజీలోనే ఎంబీబీఎస్ పూర్తి చేశానన్నారు. పీజీలో ఇక్కడే సీట్ రావడం ఆనందంగా ఉందన్నారు.

'బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం'



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్, మాజీ కార్పొరేటర్లు అన్నారు. సైనిక్‌పూరిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల అభిప్రాయం మేరకు బండారి లక్ష్మారెడ్డికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. అనంతరం బీఎల్ఆర్ ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు స్వర్ణ రాజ్, ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజేన్ శేఖర్, బన్నాల గీతా ప్రవీణ్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామరావు, శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, సరస్వతీసదానంద్, గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు, హనుమంతు రెడ్డి, దయాకర్ రెడ్డి, గోపు సదానంద్, డివిజన్ ప్రెసిడెంట్స్ కాసం మహిపాల్ రెడ్డి, ముత్యంరెడ్డి, పల్లె నర్సింహారావు, బీవీ. చారి, ముస్తాక్, మైనార్టీ సెల్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్రుద్దీన్, మాజీ కౌన్సిలర్ గోనె అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లిలోని పరిశ్రమలకు బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులు



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి పారిశ్రామివాడలోని నాలుగు పరిశ్రమలు హైబిజ్ జీటీ బిజినెస్ ఎక్సలెన్స్-2023 అవార్డులు అందుకున్నాయి. నగరంలోని హెచ్ఐసీసీలో జరిగిన హైబిజ్ టీవీ అధినేత రాజగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం పురస్కార వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ఐఐసీ వెంకట నర్సింహారెడ్డి చేతుల మీదుగా న్యూక్లియానిక్స్, ఎండీ. జె.నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ జె. నిషాంత్‌రెడ్డిలు హైటెక్ హైడ్రాలిక్స్, ఇంజనీర్స్ అధినేత జె. రోషిరెడ్డి, కేజీఆర్ ఇండస్ట్రీస్ ఎండీకె. గోవింద్‌రెడ్డి, సీమాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ. జోత్స్న బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా పరిశ్రమల ఏర్పాటు, ఎదుర్కొన్న సవాళ్ళ, ప్రగతి, సమాజ హితం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలపై పురస్కార గ్రహీతలు ప్రసంగించారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్.రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్, కామేశ్వరావు, మోహన్, ధృవ్ పాల్గొన్నారు.

కోలాటం బృందానికి రూ.50 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

ఏఎస్‌రావు నగర్ డివిజన్‌కు చెందిన శ్రీ రాజరాజేశ్వరి కోలాటం మహిళలకు బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సైనిక్‌పూరిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. కోలాటం సామాగ్రి కోసం ఆర్థిక సాయం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు రమాదేవి, సుభాషిణి, సరిత, ధనలక్ష్మి, శోభారాణి, స్వరూపాదేవి, లక్ష్మీప్రసన్న తులసి, లక్ష్మీ, పద్మ, ఉమాదేవి, పుష్ప, శ్రీలత తగితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభను జయప్రదం చేద్దాం



- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

హైదరాబాద్ నగర శివారులో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయ భేరి సభను విజయవంతం చేద్దామని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ అన్నారు. సెప్టెంబర్ 17న తుక్కుగూడలో నిర్వహించే విజయభేరి సభ సన్నాహక సమావేశాన్ని బుధవారం బోడుప్పల్‌లోని పార్టీ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి ఎర్ర శేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. విజయభేరి సమావేశానికి ముఖ్యతిథిగా కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే, రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువత తొమ్మిదేండ్లుగా మోసానికి గురయ్యారే తప్పా.. బీఆర్ఎస్ ఏఒక్కరికీ ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ సభ ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ సత్తా ఎంతో నిరూపిత మవుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేష్, మధుసుధన్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, శంకరయ్య, వెంకటేష్ గుప్తా, ప్రభాకర్ రెడ్డి, వీరారెడ్డి, లింగం, యాదగిరి, శంకర్, హరినాథ్ రెడ్డి, దిలీప్‌రెడ్డి, గీతారెడ్డి, రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, జ్ఞానేశ్వర్, ఉపేందర్, రాజురెడ్డి, విశ్వం గుప్తా, బోడుప్పల్ యూత్ అధ్యక్షులు బీరప్ప, బోడుప్పల్ ఎస్సీసెల్ అధ్యక్షులు నవీన్, రామస్వామి, రాములు, రాహుల్ యాదవ్, ప్రశాంత్, గణేష్ నాయక్, అఫ్జల్, మురళీ నాయక్, హరి కృష్ణ గౌడ్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై చేత్త వేసిన వారికి రూ.5వేల జరిమానా



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్లపై చెత్త వేస్తే జరిమానా తప్పదని మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నమ్య హెచ్చరించారు. బాలాజీ రెసిడెన్సీలో ఉంటున్న ఖాజా నసీరుద్దీన్ రోడ్డుపై చెత్త వేసినందుకు రూ.5వేల జరిమానా విధించారు. రోడ్లుపై చెత్త వేస్తున్న వారిని గుర్తించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

మేడిపల్లి సీఐని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-బోడుప్పల్

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి సీఐ(ఎస్‌హెచ్‌వో)గా బాధ్యతలు చేపట్టిన పీ.సైదులును బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం తెలంగాణ పోలీసు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. మేడిపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో ప్రజలకు పటిష్ఠమైన రక్షణ కల్పించేందుకు పోలీసులు కృషి చేయాలని కోరారు. సీఐని కలిసిన వారిలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, నాయకులు రాంచంద్రారెడ్డి, చక్రపాణి గౌడ్, శేఖర్ రాజు, పాండు రంగం, విజయ్, పీ.కీర్తన్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-కీసర

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపాల్టీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్,డ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మేడ్చల్ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. నాగారం మున్సిపాల్టీ అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి 3వ వార్డు కౌన్సిలర్ గోక కళావతి యాదగిరి ఆధ్వర్యంలో మూడో వార్డు పరిధిలోని సాయిదుర్గా రెసిడెన్సి, గోకుల్ నగర్, డి ఎస్ఆర్ కాలనీ, తారక ఎంక్లేవ్‌లకు చెందిన 300 మంది కాలనీ అసోసియేషన్ సంఘం సభ్యులు మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ కార్యక్రమంలో చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ కౌన్సిలర్లు నగేష్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు అశోక్‌గౌడ్, మున్సిపాల్టీ అధ్యక్షుడు శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ రాములు, సింగిల్ విండో డైరెక్టర్ మల్లారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ అంజయ్య గౌడ్, రాంపల్లి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పెంటయ్య గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు ఎల్లమ్మయ్య, ఎస్టీసెల్ అధ్యక్షుడు నరసింహ, యూత్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, నాలుగో వార్డు అధ్యక్షుడు రమేష్ గుప్తా, సాయిదుర్గా రెసిడెన్సి కాలనీ ప్రెసిడెంట్ టింకు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గోపీచంద్, ప్రధాన కార్యదర్శి సత్య ప్రసాద్‌రావు, కోశాధికారి సత్యబాబు, జగదీష్ కాలనీవాసులు పాల్గొన్నారు.



అంగన్వాడీల సమ్మెకు సీఐటీయూ నేతల మద్దతు



నవతెలంగాణ-ఘట్కేసర్

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు చేస్తున్నారు. దీంట్లో భాగంగా మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు సీఐటీయూ నాయకులు బుధవారం సంఘీభావం తెలిపారు. అనంతరం సీఐటీయూ నాయకులు సబితా మాటాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్క రించడంలో విఫలమైందన్నారు. అంగన్వాడీ టీచర్లకు నెలకు రూ.26వేల వేతనం ఇచ్చి పర్మినెంట్ చేయాలన్నారు. రిటైర్మెంట్, గ్రాట్యుటీ బెనిఫిట్స్, పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రయివేట్ వ్యక్తులతో అంగన్వాడీ సెంటర్లు ఎలా నడుపుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీఎల్ఓ విధులు నిర్వర్తించాలని అంగన్వాడీ టీచర్లపై తహశీల్దార్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. సమస్యలు పరిష్కరించాకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కరుణ కుమారి, టీ.జే.ఎస్ నాయకులు లక్ష్మా రెడ్డి, ఎన్.పీ.ఆర్.డీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమోహన్, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు సీపీఐ మద్దతు

బోడుప్పల్

అంగన్వాడీల డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ చేపట్టిన సమ్మె బుధవారం మూడో రోజుకు చేరింది. ఈ మేరకు మేడిపల్లి మండల తహసీల్దారు కార్యాలయం ముందు చేపట్టిన సమ్మెకు మద్దతుగా సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి ఆర్.కిషన్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్వాడీల సమస్యను పరిష్కరించాలన్నారు. ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26వేలు చెల్లించడంతో పాటు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడిపల్లి మండల ఏఐటీయూసీ కార్యదర్శి దండు రమేష్, సీపీఐ మండల నాయకులు జి.నాగరాజు పాల్గొన్నారు.



ఆర్.కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-మేడ్చల్

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సేన విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు గోదా అరుణ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీసీలకు 60శాతం టిక్కెట్లు కేటాయించేలా చూడాలన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే బీసీలను ఓట్లు వేయించేకునేందుకు వాడుకోడం జరుగు తుందని అన్నారు. కార్యక్రమంలో పాను గంటి సాయికుమార్‌రెడ్డి,అరుణ్, నీలం వెంకటేష్, జీల్లపల్లి అంజి పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ కార్మికులను పర్మినెంట్ చేసేందుకు కృషి చేస్తా : మర్రి



నవతెలంగాణ-జవహర్‌నగర్

డంపింగ్ యార్డ్‌లో పని చేసే కార్మికులకు పర్మినెంట్ చేసేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. డంపింగ్ యార్డులో కొంత కాలంగా పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్ కార్మికుల పక్షపాతిగా నిలిచారని పేర్కొన్నారు. డపింగ్‌యార్డు యాజమాన్యంతో మాట్లాడి త్వరలోనే 65 మందికి పర్మినెంట్ అయ్యేలా కృషి చేస్తానన్నారు. అనంతరం మర్రికి కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రవి, వేణు, శ్రీనివాస్ రెడ్డి, కార్మికులు రాములు, ప్రభాకర్, అంజనేయులు, నర్సింహారెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు హామీ ఉత్తదేనా

- ఇప్పటికైనా మంత్రులు హామీలను నిలబెట్టుకోవాలి
- మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ముగ్గురు మంత్రులు ఇచ్చిన హామీలు ఉత్తా మాటలేనని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ విమర్శించారు. బుధవారం మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,, మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని 2007నుంచి ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా గెలిస్తే డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తానని మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చి విద్యార్థిలను మోసం చేశారని మండిపడ్డారు. డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయని మల్లారెడ్డి, తన సొంత ఇంజనీరింగ్ కళాశాలలను యూనివర్సిటీగా గుర్తింపును సాధించుకున్నారని విమర్శించారు. మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే బాధ్యత మాదని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, ఐటీ, మున్సిపల్ మంత్రి కేటీఆర్‌లు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయినా మేడ్చల్‌కు డిగ్రీ కళాశాల మంజూరు కాలేదన్నారు. 'పేద, బడుగు, బలహీన విద్యార్థులు చదువుకుంటాం. మాకు డిగ్రీ కళాశాల ఇవ్వండని అనేక సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న రాజకీయ నాయకులు మాత్రం డిగ్రీ కళాశాల విషయాన్ని మేనిఫెస్టో వరకే ఉపయోగిస్తున్నారు.' అని పేర్కొన్నారు. ఇప్పటికైనా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, నాయకులు శ్యామ్ రావు, అనిల్, రవి, నిఖిత్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ సబార్డినేట్ సమస్యలను పరిష్కరించండి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) జిల్లాలోని ఆయుష్ సబార్డినేట్ యూనిట్ల సమస్యలపై బుధవారం ఆయుష్ డిపార్టుమెంట్ డైరెక్టర్ హరిచందన ఐఏఎస్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అన్ని సమస్యలకు పరిష్కారం జరిగేలా చూస్తానని చెప్పినట్టు ముజీబ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు బొల్లిగిద్ద శంకర్, ఆయుష్ ప్రెసిడెంట్ టి.ఎస్.చారి, లక్ష్మణ్, సెక్రటరీ, టి. సందీప్, కోశాధికారి సతీష్, వి.ప్రెసిడెంట్ సుధాకర్, ఇస్మాయిల్, విశాల్, సుకేష్, విజయశ్రీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎదులాబాద్ చెరువును పరిశీలించిన డీసీపీ



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువును బుధవారం మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వినాయకుడి నిమజ్జనం రోజు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. నిమజ్జనం రోజున విద్యుత్ దీపాలు భారీ క్రేన్లు తదితర ఏర్పాట్లను చేయనన్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏసీబీ నరేష్‌రెడ్డి, సీఐ మహేందర్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణ, డీఐ వెంకటేశ్వర్లు, పోచారం కమిషనర్ వేమనరెడ్డి, ఆర్అండ్‌బీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కాలేర్ సురేష్, వార్డు సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్, సహకార బ్యాంక్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-జవహర్‌నగర్

మహిళలు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం పెద్దపీఠ వేసి అన్ని విధాలుగా ఆదుకుంటుందని కార్పొరేటర్ మేక లలితాయాదవ్ అన్నారు. కార్పొరేషన్లోని 19వ డివిజన్ రాజీవ్ గాంధీనగర్ నేషనల్ అకడామీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ ట్రెనింగ్ పూర్తి చేసుకున్న వారికి 30 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లలితా యాదవ్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంద న్నారు. కార్యక్రమంలో న్యాక్ డైరెక్టర్ రాజిరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ అంజయ్య. నోడల్ అధికారి వెంకట్, బీఆర్ఎస్ నాయకులు చింత పరమేష్, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

'అథ్లెటిక్స్‌లో రాణించడం అభినందనీయం'



నవతెలంగాణ-జవహర్‌నగర్

అథ్లెటిక్స్ పోటీల్లో సీఆర్పీఎఫ్ పాఠశాల విద్యార్థులు అత్యద్భుత ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ డి. అపర్ణ అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ఈ నెల10న నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలో పాల్గొన్న 9మంది విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వారిని బుధవారం సీఆర్పీఎఫ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. సీర్పీఎఫ్ పాఠశాలలో చదువుతో పాటు, క్రీడలకు సమానమైన ప్రధాన్యత నిస్తున్నామన్నారు. అంతకముందు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. క్రీడల్లో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ సేవలు అమోఘమని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆశాజీ కుమార్, కిషోర్‌కుమార్, వెంకటరాజు, ఈశ్వర్‌రావు, చంద్రశేఖర్, గోపాల్‌రావు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మల్కాజిగిరి

నేటి సమాజంలో ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నా రు. బుధవారం మల్కాజిగిరి డివి జన్ పరిధిలోని ఆర్‌కే నగర్‌లో ని ఇండర్ స్టేడియంలో సీనియర్ సిటిజన్స్ హల్‌ను ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత రావు, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, అధికార ప్రతినిధి సతీష్ కుమార్, సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, సంజయ్, గంగాధరి కృష్ణ, గణేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసన

- కేపీహెచ్‌బీ రోడ్ నెం1లో టీడీపీ నేతల మౌన దీక్ష

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బుధవారం కేపీహెచ్‌బీ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, కేపీ హెచ్‌బీ రోడ్ నెం1 మహాత్మాగాం ధీ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెదేపా రాష్ట్ర నాయకురాలు ఉప్పల పద్మా చౌదరి, చిలుకూ రి హరిచంద్, డివిజన్ సీనియర్ నాయకులు షేక్ సత్తార్, అట్లూరి దీపక్, చిరుమామిళ్ళ ఉమ, సుబ్బారావు, విజయ్, వేములపల్లి రాజా, నలజాల రాజా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలను మభ్యపెట్టడం మానుకోవాలి

- సీఐటీయూ నగర కార్యదర్శి వెంకటేష్
- గోల్కొండ క్రాస్ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు అంగన్‌వాడీల ర్యాలీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

అంగన్‌వాడీ ఉద్యోగులను మభ్యపెట్టి మోసం చేయడం మానుకోవాలని సీఐటీయూ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం. వెంకటేష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయడంతో పాటు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో భాగంగా హైదరాబాద్ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం గోల్కొండ క్రాస్ రోడ్ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ దాకా అంగన్‌వాడీ ఉద్యోగులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ సిటీ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో ఐసీడీఎస్ ప్రారంభించి 48 ఏండ్లు అవుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులని పర్మినెంట్ చేయకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతుంటే అధికారులు వారిపై వేధింపులు పాల్పడమేంటని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా ట్రేడ్ యూనియన్ యాక్ట్-1962 చట్టం ప్రకారం 14 రోజుల ముందు సమ్మెలోకి వెళ్తున్నామని చెప్పి.. వెళ్లిన అధికారులు మూర్ఖంగా ప్రవర్తించడం దుర్మార్గమన్నారు. రోజురోజుకు ధరలు పెరుగుతున్న అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నా రని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలేనని గుర్తుచేశారు. వీరికి కనీస వేతనం ఈఎస్ఐ పెన్షన్స్ సౌకర్యం ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలేమి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే అంగన్‌వాడీలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలన్నారు. లేనిపక్షంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెను ఉధృతం చేస్తామని వెంకటేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నగర నాయకులు టి.మహేందర్, నాయకులు ఈశ్వరి, నర్సమ్మ, అనురాధ, వనిత, కుల్సుం, రాజేశ్వరి, లలిత, విజయ, రాధిక, జానకి, పుష్ప, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపు కోవాలని మల్కాజిగిరి ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం వినాయక్ నగర్ డివిజన్ వాయుపురిలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నేరేడ్‌మెట్ సీఐ నాగరాజు అధ్వర్యంలో భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండప నిర్వహకులు గణేష్ విగ్రహాల నిమజ్జనం రోజున నిబంధనలు పాటించాలన్నారు. ఎలాంటి వివాదాలు, ఘర్షణకు తావులేకుండా శాంతియుత వాతావర ణలో ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. అందరూ సహకరించి ఐక్యమత్యాన్ని చాటాలన్నారు. కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్‌లు మాట్లాడుతూ... వినాయక చవితి, విగ్రహాల నిమజ్జన వేడుకలను శాంతి యుతంగా జరుపు కోవాలని సూచించారు. పుకార్లు నమ్మకుండా, అల్లర్లకు పాల్పడకుండా పోలీసులకు సహకరిం చాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజక వర్గం ఇన్‌చార్జ్ బద్దం పరుశు రాం రెడ్డి , బీజేపీ నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ-నేరేడ్‌మెట్



అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో రూ.45 లక్షల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి ప్రారంబి ంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ.15 లక్షల వ్యయంతో శ్రీశ్రీ నగర్ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కొరకు కెటాయించగా, ఫిరోజ్ గూడ మండల పరిషత్ పాఠశాలపై అంతస్తు నిర్మాణం కొరకు రూ. 30 లక్షలతో కూడిన పనులకు ఎమ్మెల్యే కార్పొరేటర్ స్థానికులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వ ంలో తెలంగాణ రాష్ట్రం దశలవారిగా అభివృద్ధి చెందుతూ వచ్చిందని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఆద ర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. గడిచిన 9 ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు. ఉమ్మడి పాలనలో కరెంట్ కోతలతో ఇబ్బంది పడిన రాష్ట్రం నేడు మిగులు విద్యుత్ సాధిస్తుందని అన్నారు. నీటి కొరతతో ఇబ్బంది పడిన రాష్ట్రం నేడు మిషన్ కాకతీయతో రైతులకు సాగునీరు పుష్కలంగా అందిస్తుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తూ పంటల దిగుబడిని భారీగా పెంచిందని గర్వం గా చెప్పుకోవచ్చన్నారు. ఈఈ గోవర్ధన్ గౌడ్, డీఈ బాలకృష్ణ, ఏఈ మహమ్మద్ రషీద్, రాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ విచ్చేసి, ఉపాధ్యాయులను శాలువా, పూలమాలతో సత్కరించి, పాఠశాల విద్యార్థులు వారి యొక్క కాంట్రిబ్యూషన్‌తో కొనుగోలు చేసిన బహుమతులను ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా పాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జన్మదినం సందర్భంగా, విద్యానగర్‌లోని ఆయన నివాసంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బీసీ సమాజ్ జర్నలిస్టు ఫోరం సభ్యులు తేళ్ల హరికృష్ణ కలిసి శాలువతో సత్కరించి, పూల మాల వేసి, కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కోసం, బీసీల హక్కుల సాధనకై తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి మహోన్నత గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. పేద ప్రజల జీవితాలు బాగుపడాలంటే కేవలం విద్యతోనే సాధ్యమని విద్యార్థులందరికీ చదువు అందాలని, మారు మూల ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద ప్రజలు పట్టణాలకు వచ్చి చదువుకునేటువంటి అవకాశం కోసం పోరాడి సంక్షేమ హాస్టళ్లను సాధించినటువంటి గొప్ప వ్యక్తి అని తెలిపారు. అదేవిధంగా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో, అనేక పోరాటాలు చేసి సాధించినటువంటి వ్యక్తి ఆర్ కృష్ణయ్య అన్నారు. అత్యధిక జనాభా శాతం ఉన్నటువంటి బీసీలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పోరాటం చేశారన్నారు. అదేవిధంగా రాజ్యాధికార సాధన దిశగా పోరాటం చేయాలని, నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో కలకాలం జీవించా లని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, గుజ్జ సత్యం, లాల్ కృష్ణ, నీలం వెంకటేష్, రామరాజు, మొగుల పృథ్వి గౌడ్, టీ కమలాకర్, కృష్ణారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం స్టేట్ కన్వీనర్ బిల్లా దీపిక సుజాత, తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆశా వర్కర్లకు వేతనం రూ.18000లు ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చే పారితోషికం వద్దని, దాని స్థానంలో నెలకు రూ.18000లు కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరిం చాలని లేదంటే సమ్మెకు దిగుతామని అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్స్ యూనియన్ సమ్మె నోటీసు అందించారు. ఆశ వర్కర్లకు పారితోషకా లను రూ.18 వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సెప్టెంబర్ 25 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని పీహెచ్‌సీ మల్కాజిగిరి హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కపూర్‌కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలి. హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. ప్రమాద భీమా సౌకర్యం రూ.5 లక్షలకు పెంచాలి. ఆశాలకు రిటైర్మె ంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని ఆశాలకు వర్తింపచేయాలి. ఆశాలకు ప్రసూతి సెలవుల సర్క్యులర్ జారీ చేయాలి. మట్టి ఖర్చులకు కనీసం 50,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించి, సమస్యలు పరిష్కరించలేని పక్షంలో సమస్యల పరిష్కారం కోసం సమ్మెలోకి వెళ్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్స్ హేమలత, రాణి, ప్రశాంతి, వసంత పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలి



- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వినాయక నిమజ్జనం సజావుగా, సంప్రదాయ బద్ధంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన బేబీ పాండ్‌ను బాలానగర్ డీసీపీ శ్రీనివాస రావు, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ శివ భాస్కర్, సీఐ వెంకటేష్, ట్రాఫిక్ సీఐ నరసింహ రావు, ఎస్ఐలు సందీప్, వినయ్ రావు, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, జలమండలి అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వినాయక నిమజ్జనాన్ని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవా లని ప్రజలను కోరారు. అన్ని శాఖల అధికారులు సమ న్వయంతో నిమజ్జనం ఏర్పాట్లు చేయాలనీ నిమజ్జనం పాయింట్ల వద్ద పకడ్బందీ బార్ కేడింగ్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఒక్కొక్క పాయింట్ వద్ద రెండు పెద్ద క్రేన్లు, ఒక చిన్న క్రేన్ ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జనం స్థలాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటన లు జరగకుండా గజ ఈతగాళ్లను (స్విమ్మర్లను) మూడు షిఫ్టులలో నియమించాలన్నారు. గణేష్ నిమజ్జనం ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచాలని, అంటువ్యాధులు ప్రబలకుండా చూడాలని అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, ఎలక్ట్రికల్ ఏఈ షాబాజ్, జలమండలి మేనేజర్ ప్రశాంతి, వర్క్ ఇన్ స్పెక్టర్ మహాదేవ్, ఎస్ఎఫ్ఏ వెంకట్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసిన కాంట్రాక్టు కార్మికులు



నవతెలంగాన-సిటీబ్యూరో

బీఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో జవహర్ నగర్‌కు చెందిన కాంట్రాక్ట్ కార్మికులు బుధవారం కలిశారు. ఇటీవల జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు చెందిన 65 మంది కాంట్రాక్ట్ కార్మికులు రెండేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్మికులను పర్మినెంట్ చేయడానికి సహకరించాల్సిందిగా రాజశేఖర్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన రాజశేఖర్ రెడ్డి సదరు(రాంకీ) కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి 65 మంది కాంట్రాక్ట్ కార్మికులును పర్మినెంట్ కార్మికులుగా చేయించారు. ఈ సందర్భంగా కార్మికులు రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఎంసీ డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్, కార్పొరేటర్ రవి, బిఆర్ టియూ రాష్ట్ర కార్యదర్శి ఓర్సు రాములు, జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, డంపింగ్ వర్కింగ్ యార్డు ప్రెసిడెంట్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నర్సింహ రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాన ని, ఏ సమస్య ఉన్నా తనను సంప్రదించాలని సూచించారు. తన శాయ శక్తుల సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

కమ్యూనిస్టులతోనే రైతాంగ సాయుధ పోరాటం



- సీపీఐ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శులు ఉమా మహేష్, కీలుకాని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా బుధవారం షాపుర్ నగర్‌లో సీపీఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు బజార్ బస్ స్టాఫ్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినా నిజాం పరిపాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం రాజకర్లు, దేశముఖ్‌ల ఆగడలతో ప్రజలు హింసకు గురవుతుంటే నాటి భారత ప్రభుత్వం పట్టించుకోలేదు. అందుచేత ఆనాటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు రావినారాయన రెడ్డి,బద్దం ఎల్లారెడ్డి, భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం, షేక్ బందగి మక్దుం, మోహినుద్దీన్‌లు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారు. ప్రజలను పోరాటాల వైపు నడిపించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలదేనని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రాజకర్లను, దేశముఖ్లను పల్లెల నుండి తరిమి కొడితే నాటి దొరలు, దేశముఖులు కమ్యూనిస్టు దళాలను తట్టుకోలేమని, వారిని అదుపులో పెట్టకపోతే తమ ఆస్తులు, పెత్తనం పోతుందనుకున్నారు. కమ్యూనిస్టులు అప్పటికే 10 లక్షల ఎకరాల భూములను భూమి లేని పేదలందరికీ పంచడం వల్ల కమ్యూనిస్టుల ప్రభావం దేశం మొత్తం చూపిస్తోంది. ఆ భయాన్ని నాటి ప్రధానికి వర్తమానం పంపితే కమ్యూనిస్టులను ఎదుర్కోవడానికి పటేల్ సైన్యం హైదరాబాద్ సంస్థానం వైపు వచ్చి కమ్యూనిస్టులనే చంపాయి. కానీ రాజకర్లను కాదని ఇది అసలు చరిత్ర అని అన్నారు. ఒకవేళ పటేల్ సైన్యం నిజాంను గద్దెదించడానికి వస్తే ఆ నిజాంనే హైదరాబాద్ బాగ్ ప్రముఖ్‌గా పదవినిచ్చి 2 లక్షల సంవత్సర పారితోషకం ఎందుకిచారని ప్రశ్నించారు. బీజేపీ నాయ కులు వాస్తవ చరిత్ర చెప్పకుండా ఇది హిందు ముస్లిం గొడవగా, పటేల్ వల్లే తెలంగాణ విలీనం అయ్యిందని తన సహజగుణం అయన అబద్దాని ప్రచారం చేస్తుందన్నారు. నాజీ హిట్లర్ కాలంలో గ్లోబెల్ అనే వాడు అబద్దాలు ప్రచారం చేసినట్టు చేస్తున్నారని ఎద్దేవాచేశారు. తెలంగా ణలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలకు భూమి దక్కిందంటే అది కేవలం కమ్యూనిస్టుల పోరాటం వల్లే కానీ, ఏ ప్రభుత్వాలు కూడా కమ్యూనిస్టులు పంచినంత భూమి పంచలేదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటిగా ఉంటూ, ప్రజలకు హామీల పేరుతో, సంక్షేమ పథకాల రూపంలో ప్రజలను మోసం చేస్తున్నారని కావున ప్రజలు నిజమైన చరిత్రను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐ టీయూ నాయకులు దేవదానం నాయకత్వం వహించారు. ఏఐట ీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ ,సీపీఐ మం డల సహాయ కార్యదర్శి రాము, డిప్యూటీ కార్యదర్శి శ్రీనివా స్, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు కామ్రేడ్ బి సత్యం, మహిళా నాయకురాలు స్వాతి, సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు కృష్ణ , భాష, మల్లారెడ్డి, శ్రీనివాస్‌లతో పాటు వందలాదిగా పాల్గొన్నారు.

ముగ్గురు మంత్రుల హామీలు ఏమాయే..?

- మేడ్చల్‌లో డిగ్రీ కాలేజ ఏర్పాటు ఇంకెప్పుడు
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాన-సిటీబ్యూరో

మేడ్చల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ముగ్గురు మంత్రులు హామీలు ఇచ్చినా అమలుకు నోచుకోకపోవడం సిగ్గు చేటని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. పార్టీ ఆఫీసులో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో సంతోష్ మాట్లాడారు. మేడ్చల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని 2007 నుంచి పోరాటం చేస్తున్నా ఏర్పాటు కావడం లేదన్నారు. మేడ్చల్ నియోజవర్గానికి ఎమ్మెల్యేను గెలిపిస్తే నేను డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేస్తానన్న మల్లారెడ్డి హామీ ఇచ్చి విద్యార్థిని, విద్యార్థులకు మోసం చేశారన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రాని పర్మిషన్, మల్లారెడ్డి యూనివర్సిటీ, మెడికల్ కాలేజీకి ఎలా వస్తదని ప్రశ్నించారు. మేడ్చల్లో పర్యటించిన ముగ్గురు మంత్రులు, మేడ్చల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే బాధ్యత మాదని.. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, ఐటీ మినిస్టర్ కేటీఆర్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. అయినా మేడ్చల్లో డిగ్రీ కళాశాల మాత్రం రాలేదన్నారు. పేద, బడుగు, బలహీన విద్యార్థులు చదువుకుంటాం మాకు డిగ్రీ కళాశాల ఇవ్వండి అని అనేక సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్న రాజకీయ నాయకులు మాత్రం డిగ్రీ కళాశాల విషయాన్ని రాజకీయ మేనిఫెస్టో వరకే పరిమితం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా మేడ్చల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంత్రులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మల్లారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీసుకొచ్చి ప్రభుత్వ బిల్డింగు పూర్తికాకపోతే, తన సొంత బిల్డింగ్‌లో పెడతాను అన్నమాట ఎమ్మెల్యేగా గెలవడం కోసం చెప్పారా లేదా విద్యార్థుల భవిష్యత్తుల గురించి ఆలోచించుకొని చెప్పారా అని ప్రశ్నించారు. కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఐటీ మంత్రి కేటీఆర్ గారు హామీలు ఇచ్చిన ఎందుకు అమలు కావట్లేదని ప్రశ్నించారు. వెంటనే మేడ్చల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకై భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఇంటి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్ రావు,అనిల్,రవి, నికిత్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేశాం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రూ.10 లక్షలు మంజూరు చేయించాలంటే ఎమ్మెల్యేలు నాన కష్టాలు పడేవారని, కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్వర్యంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గం లోని కూకట్‌పల్లి డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి,ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 32వ రోజు పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ పరిధిలోని వెంకట్రావు నగర్, ప్రకాష్ నగర్ , శాంతి నగర్ పలు కాలనీలలో పాదయాత్ర చేపట్టి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్‌పల్లి డివిజన్‌లో పలు కాలనీలు లోతట్టు ప్రాంతాల్లో ఉండడం వలన భారీ వర్షాలు సంభవించినప్పుడు వర్షపు నీరు, డ్రయినేజీ నీరు, కాలనీలలో రావడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ సహకరంతో అధికారుల సమక్షంలో రిటర్నింగ్ వాల్స్ ఏర్పాటు చేసి, వర్షపు నీరుని నాలాలోకి వెళ్లేలా ప్రణాళికలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూకట్ పల్లి లో వేల కోట్ల రూపాయలతో అభివృధి చేశామని ఈ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుం దని అన్నారు. డివిజన్‌లో 90 శాతం పనులు పూర్తయ్యా యని మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

డ్రయినేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఫతేన గర్ డివిజన్ పరిధిలోని న్యూ గౌతమ్ నగర్‌లో రూ. 18 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు బుధవారం స్థానిక కార్పొరేటర్ సతీష్ గౌడ్, జలమండలి అధికారి అనిల్ కుమార్‌తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే చేపట్టిన పాదయాత్రలో స్థానికులు ఈ సమస్యపై అభ్యర్థించగా వెంటనే అధికారులతో చర్చించి, ప్రత్యేక నిధులను ఎమ్మెల్యే మంజూరు చేసారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికి ఏదో విధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందుతున్నాయన్నారు. గడిచిన తొమ్మిది ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. యూజీడీ పనులు పూర్తిచేసిన వెంటనే సీసీ రోడ్లు నిర్మాణ పనులను చేపడతామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దత్తా రావు, అనిల్, భాగయ్య, జహీర్, పండు, శశాంక్, అలీ, సుగుణ ఇతరులు పాల్గొన్నారు.

17న తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ -బంజారాహిల్స్

ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విజయభేరి సభ ఖైరతాబాద్ ఇన్‌చార్జి కల్వ సుజాతతో పాటు స్థానిక కార్పొరేటర్ నియోజకవర్గ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ 17న మహేశ్వరం మండలం తుక్కుగూడ విజయభేరి సభకు భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమాలను అణచివేసి ఉద్యమ పార్టీని పక్కన పారేసిన పార్టీకి సెప్టెంబర్ 17తో సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ నేతల మౌన దీక్ష



నవతెలంగాణ-ఓయూ

చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బుధవారం తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ అధ్వర్యంలో బౌద్ధనగర్ లోని ఆయన నివాసంలో "మౌన దీక్ష" చేపటారు. సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షులు కృష్ణ, బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు గరిగే ప్రవీణ్ కుమార్, తార్నాక అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్, రమేష్, ప్రసాద్‌రావు, మల్లేష్ యాదవ్, వెంకటస్వామి, బండి మురళీకృష్ణ, చంద్రమోహన్, రాజు, చందర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, పొట్టి.శ్రీను, రాజేష్, గణేష్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేసీఆర్ నేతత్వంలోని ప్రభుత్వం పనిచేస్తుందని నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అన్ని వసతులతో కూడిన ఆస్పత్రులను ప్రారంభించారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. తార్నాక డివిజన్‌లోని లాలాపేట యూపీహెచ్‌సీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఈ ప్రారంభోత్సవాన్ని తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్‌లో వారం వారం ఆరోగ్యమేళా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేళాలో ఉచిత మందులు వ్యాధి నిర్ధారణ సేవలతో కూడిన ఔట్ పేషెంట్ సేవలను అందించనున్నట్టు చెప్పారు. టెలి కన్సల్టేషన్‌తో పాటు అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. యోగా, వెల్ నెస్ సెషన్లు కూడా ఉంటాయన్నారు. డయాలసిస్, అవయవ మార్పిడి ఖరీదైన చికిత్సలను సైతం ప్రభుత్వ ఆస్పత్రుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని చెప్పారు. నగరం నలుమూలల అత్యాధునిక సదుపాయాలతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ షోషిల్య, పల్లవి ఇతర వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఖాజా పాషా, ఎర్ర నాగరాజు, హరిలాల్, అనిల్, కల్యాణి, అనసూయ, ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

అమెరికా కాన్సర్ పరిశోధన సంస్థకు ఎంపికైన ఓయూ ప్రొఫెసర్ రోజారాణి



నవతెలంగాణ-ఓయూ

ప్రపంచంలో అనేక రకాల క్యాన్సర్ వ్యాధి పై పరిశోధన, నివారణ కోసం పనిచేస్తున్న అమెరిక క్యాన్సర్ పరిశోధన సంస్థలో క్రియాశీల సభ్యత్వానికి ఉస్మానియ విశ్వవిద్యాలయం జన్యు శాస్త్ర విభాగ ఆచార్యులు అనుపల్లి రోజారాణి ఎంపికయ్యారు. క్యాన్సర్‌పై రోజారాణి చేస్తున్న పరిశోధన, పేటెంట్‌లు, పరిశోధన పత్రాలు మొదలైన అంశాలను పరిగణనలోకి తీసుకున్న ఆ సంస్థ రోజారాణిని తమ సంస్థలో క్రియాశీల సభ్యురాలిగా గుర్తించింది. ఇలాంటి అరుదైన, ప్రతిష్టా త్మక సంస్థలో సభ్యురాలిగా ఎన్నికైనందున బుధవారం ఆమెను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో పరిశోధకులు పబ్బతి శ్రీకృష్ణ నేనావత్ రమేశ్ కుమార్, స్వాతి, ఝాన్సి, పాల్గొన్నారు. పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అవయవదానం చేయండి : కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ

ఆయుష్మాన్ భవ కార్యక్రమం ప్రారంభోత్సవం వెంకట్ రెడ్డి పట్టణ ప్రభుత్వ దవాఖానలో హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరిష్ డాక్టర్ మంజులవాణి తో కలిసి ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. అవయవ దానంపై అవగాహన కల్పించాలని ప్రతిజ్ఞ తీసుకున్నారు. మరణించిన తర్వాత మనం కూడా మన అవయవాలను పేద రోగులకు దానం చేస్తే దానితో మనం ఇతరులకు జీవం పోస్తామన్నారు. మరణం తర్వాత కూడా మనం జీవిస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చితకింది ప్రవీణ్, హాస్పిటల్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

ఎనుగంటి రాజు నేతకు బీజేవైఎం తెలంగాణ వారియర్ (పోరాట యోధుడు) అవార్డు



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని 50 లక్షల మంది విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన గత మూడు సంవత్సరాల నుంచి అలుపెరుగని పోరాటం చేస్తూ బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన టీఎస్‌పీఎస్సీ క్వశ్చన్ పేపర్ లీకేజీ ఘటనకు వ్యతిరేకంగా వీరోచితమైన పోరాటం చేసి 16 రోజులు జైలు జీవితాన్ని గడిపిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, బీజేపీ యూత్ వింగ్ రాష్ట్ర మీడియా కన్వీనర్ ఎనుగంటి రాజు నేతకు బీజేవైఎం తెలంగాణ వారియర్ అవార్డును బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ఏర్పాటుకు ప్రధానమైన ట్యాగ్‌లైన్ నీళ్లు, నిధులు, నియామకాలలో చాలా ముఖ్యమైన నియామకాల గురించి ఎన్నో సంవత్సరాల నుంచి పోరాడుతున్నందుకు బీజేపీ గుర్తించి బీజేవైఎం రాష్ట్ర పోరాట యోధుడు అవార్డు ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎక్కడ అన్యాయం జరిగినా రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ ఉద్యమాలు చేయడానికి వెనుకడుగు వేసేది లేదని తెలిపారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

మోండా డివిజన్ పరిధిలోని మనోహర్ థియేటర్ వద్ద ప్రారంభమైన రోడ్డు పనులను గురువారం కార్పొరేటర్ దీపిక నరేష్ పర్యవేక్షించారు. అనంతరం నాణ్యతతో పనులు చేయాలని కాంట్రాక్టర్‌కు చెప్పారు. రెజిమెంటల్ బజార్ సలుజ నర్సింగ్ హోమ్ వద్ద గత వారం నుంచి పొంగుతున్న డ్రయినేజ్ సమస్యకు పరిష్కారం చూపడానికి డబ్ల్యూఎస్ఎస్బి సీజీఎం ప్రభు మేనేజర్‌తో కలిసి పరిశీలించారు. 31 బస్ స్టాప్ వద్ద ఛోక్ అవుతున ఛాంబర్ ని బకెట్ గ్రాఫర్ స్పెషల్ వెహికల్ ద్వారా పరిష్కారం చూయించారు అలాగే కొత్త లైన్లు చేయాలని కోరారు. దీంతో అధికారులు స్పందించి త్వరగా పనులు ప్రారంభించి పూర్తిచేసి దీనికి ఒక శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగిన 24 గంటల నిరాహార దీక్ష కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంకల దీపక్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, నగర కార్యదర్శి ప్రేమ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ కుంబాల గంగరాజు, రాష్ట్ర నాయకులు అల్లం ఈశ్వర్, నగర వెల్ల మోర్చా నాయకులు, డివిజన్ అధ్యక్షులు విజయకుమార్, కనకరాజు, చంద్రమోహన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

-నవతెలంగాణ-జూబ్లీహిల్స్



బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లా స్థాయి బ్యాంకర్స్ సమన్వయ కమిటీ సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ, ప్రయివేట్ బ్యాంకులు ప్రయారిటీ సెక్టార్‌లో రుణాలకు వారికి సూచించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్స్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముద్ర, పీఎంఈజీపీ, పీఎం స్వనిధి రుణాలు ఇవ్వటంలో బ్యాంకర్లు లక్ష్యాలను చేరుకోవాలన్నారు. బ్యాంకు అధికారులు నామినేట్ చేసిన బాధ్యత గల అధికారులు డీసీసీ సమావేశాలకు పూర్తి వివరాలతో హాజరు కావాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణిత వ్యవధిలో గ్రౌండింగ్ చేయాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ సమావేశానికి హాజరైన ప్రతి బ్యాంకు అధికారిని వారికి కేటాయించిన లక్ష్యాన్ని ఎంత వరకు సాధిం చారో అడిగి తెలుసుకొని, తక్కువ సాధించిన వారిని త్వరలో లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, ఈడీఎస్‌సీ కార్పొరేషన్ అధికారులను త్వరగా రుణ పంపిణీ చేసి, ఎవరైనా లబ్దిదారులు యూనిట్లు నెలకొల్ప డానికి ముందుకు రానట్టయితే వారిని క్యాన్సల్ చేసి.. మరో అర్హత కలిగిన వారికి అవకాశం ఇవ్వా ల్సిందిగా ఆదేశించారు. ఏ శాఖ వారిదైన డిపాజిట్లు బ్యాంక్‌లో ఉండి వాటిని ఉపయోగిం చనట్టయితే వెంటనే వాటిని ఆచరణలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అక్టోబర్ లోనే బ్యాంకర్స్‌తో సమావేశం ఏర్పాటు చేయాలని ఎల్‌డీఎంను ఆదేశించారు. ఎల్‌డీఎం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రయారిటీ సెక్టార్‌లో సూచించిన లక్ష్యం రూ. 29,480.67 కోట్లకుగాను 31,256.57 కోట్లు సాధించినట్టు, ఎంఎస్ఎంఈ పథకంలో నిర్దేశించిన లక్ష్యం రూ.23,972.93 కోట్లకుగాను రూ. 26,155.55 కోట్లు సాధించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో రిజర్వు బ్యాంకు అధికారి తాన్యా సం గ్మా, నాబార్డ్ అధికారి గౌరీ శంకర్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణకు కొనసాగుతున్న నిరవధిక సమ్మె



నవతెలంగాణ-ఓయూ

కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని కోరుతూ గత నాలుగు నెలలుగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేస్తూ ఈ నెల 4వ తేదీ నుండి తలపెట్టిన పెన్ డౌన్ అండ్ చాక్ డౌన్‌లో భాగంగా అధ్యాపకులంతా తరగతులు బోధించకుండా ధర్నా లు చేస్తూన్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ కళాశాల వద్ద బస్టాండ్ పక్కన బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఉస్మానియా పరిధిలోని అన్ని కళాశాల నుండి అధ్యాపకులు హాజరయ్యారు. ఈ ధర్నా ఉద్దేశించి డాక్టర్ ధర్మ తేజ మాట్లాడుతూ. 14 రోజుల నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులు నిరసన కార్యక్రమాలు చేస్తుంటే అటు ప్రభుత్వం ఇటు విశ్వవిద్యాలయాల అధికారులు చోద్యం చూస్తూ కాలయాపన చేస్తు న్నారని అన్నారు. ఉస్మానియా పరిధిలోని అన్ని కళాశాలలో తరగతులు జరగకపోవడం వలన విద్యా ర్థులు ఇబ్బంది పడుతున్నారని.. అయినా సంబంధిత అధికారుల నుండి స్పందనలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధ్యాపకులను క్రమబద్ధీ కరించి ఉన్నత విద్యను గాడిలో పెట్టాలని కోరారు. డాక్టర్ రేష్మ రెడ్డి, డాక్టర్ రామేశ్వర్, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ స్రవంతి స్రవంతి రెడ్డి, వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అధికారులు అమలు చేయకపోవడం అత్యంత బాధాకరమన్నారు.కాంట్రాక్ట్ అధ్యాపకులచే బోధించబడిన విద్యార్థులు గొప్ప స్థాయిలో స్థిరపడ్డారు కానీ తమకు విశ్వవిద్యాలయంలో కనీసం లేకుండా పోయిందని తెలిపారు. విశ్వవిద్యాలయంలో చదువుతున్న తెలంగాణ మట్టి బిడ్డలకు న్యాయం చేయాలనికోరారు. లేనిచో అన్ని విశ్వవిద్యాలయాలను స్తంభింప చేసి ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తామని వారు హెచ్చరించారు. ఓయూ జేఏసీ అధ్యక్షులు డా. ఎల్చల దత్తాత్రేయ వి. సదానంద రెడ్డి లు నాయకులు ప్రసంగించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఉపేందర్ రావు, డా. సత్యం డా. కిరణ్, డా. కష్ణయ్య,డా.రమేష్, డా. కిరణ్, డా. మల్లేష్, డా. మాధవి, డా. వెంకటేశ్వర్లు డా. నరేష్, డా. అశోక్ బస్వ డా.. స్రవంతి,పాల్గొన్నారు.

ఇకపై పోరాటమే

- జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
- 13 నుంచి 25 వరకు జోనల్ కార్యాలయాల వద్ద మహాధర్నాలు
- జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ జేఏసీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలనీ, వెంటనే పర్మినెంట్ చేయాలని జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ జేఏసీ డిమాండ్ చేసింది. జేఏసీ నాయకులు జె.వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయాల వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జె వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శంకర్ బీఎంఎస్, నర్సయ్య హెచ్ఎంఎస్, జైపాల్ రెడ్డి ఏఐటియుసి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జె. వెంకటేష్ మాట్లాడుతూ గత నెల రోజులుగా జీహెచ్ఎంసీ కార్మికుల న్యాయమైన సమస్యలపై 30 సర్కిల్స్‌లోనూ, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద పలు సార్లు నిరసన కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. అయినా జీహెచ్ఎంసీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గత 3 సంవత్సరాలుగా వేతనాలు పెంచకుండా జీహెచ్ఎంసీ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.24వేలుగా నిర్ణయించాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మిక, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర 2వ పీఆర్సీ (రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు) అమలు తేదీ నుంచే జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఐఆర్, పీఆర్సీ అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పారిశుధ్య సేవల్లో ప్రయివేటీకరణ చర్యలను ఉపసంహరించుకోవాలని, రాంకీ తదితర ప్రయివేటు కంపెనీలతో జీహెచ్ఎంసీ పనులు చేయించొద్దన్నారు. గతంలో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. ఎస్ఎఫ్ఎలకు కనీస వేతనాలు రూ.30వేలకు పెంచాలని, జీహెచ్ఎంసీనే డైరెక్ట్‌గా వేతనాలు చెల్లించాలన్నారు. ఎస్ఎఫ్ఎ, ఇఎఫ్ఎ, వర్క్ ఇన్‌స్పెక్టర్లతోపాటు ఫీల్డ్‌లో పనిచేసే అందరికీ కన్వేయన్స్ అలవెన్స్ రూ.3వేలకు పెంచాలన్నారు. దహన సంస్కారాలకు రూ.20లు, ప్రమాద బీమా రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు సెప్టెంబర్ 13 నుంచి 25 వరకు జీహెచ్ఎంసీ 6 జోనల్ కార్యాలయాల వద్ద మహాధర్నాలు నిర్వహిస్తామన్నారు. అయినప్పటికీ ముఖ్యమైన డిమాండ్లు పరిష్కారం కాకుంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జేఏసీ నాయకులు అంజాద్, ఎం. శ్రావణ్ కుమార్, సి. మల్లేష్, ఆర్. వాణి, రాఘవేంద్ర, శ్రీనివాస్, ఔట్సోర్సింగ్ నాయకులు రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆచార్య వారిజా రాణికి తెలుగు శాఖ సత్కారం



నవతెలంగాణ-ఓయూ

2007 నుండి ఉస్మానియా తెలుగు శాఖలో, ముఖ్యంగా కోఠి మహిళా కళాశాలలో తెలుగు ఆచార్యులుగా విశిష్ట సేవలు అందించిన తెలుగు శాఖ ఆణి ముత్యం ఆచార్య పి. వారిజా రాణికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ అధ్యాపక పురస్కారం లభించింది. తెలుగు శాఖ వారిని బుధవారం విభాగంలో ఆత్మీయంగా సత్కరించింది. తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఏర్పడిన తర్వాత కోఠి మహిళా కళాశాల మొదటి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వారి నిరంతర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ. తెలుగు శాఖ ఆచార్యులు సత్కరించారు.

బైక్ దొంగలను పట్టుకున్న ఓయూ పోలీసులు



నిందితులు..

నవతెలంగాణ-ఓయూ

రెండు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసిన ఇద్దరిని ఓయూ పోలీసులు పట్టుకున్నారు. వారిలో ఒకరు బవనీయుల కౌశిక్ ఆర్టిస్టు కాగా, మరో వ్యక్తి మైనర్ కావడం గమనార్హం. వారిని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. ఓయూ సీఐ పి. ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 6న తార్నాకలోని స్ట్రీట్ నెంబర్ 2 లో ఒక పల్సర్ వాహనం, కష్ణగిరి ఎన్ క్లేవ్‌లో డోమినార్ డీ 400 వాహనం చోరీకి గురయ్యాయి. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై సీహెచ్ రవి నేతత్వంలో దర్యాప్తు చేశారు. బుధవారం ఉదయం హబ్సిగూడ చౌరస్తాలో వాహ నాలు తనిఖీ చేస్తున్న సమయంలో పల్సర్, డోమినార్ వాహనాలపై వచ్చిన ఇరువురు అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు వారిని ఆపారు. వాహన ధవపత్రాలు చూపించేందుకు నిరాకరించడంతో వారిని పోలీస్ స్టేషన్కు తరలించారు. వారిని విచారించగా చోరీ చేసిన విషయాన్ని అంగీకరించారు. వెంటనే పోలీసులు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని వారిని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు.



దివంగత ఆచార్య రఘుమన్న సేవలను, వారి పరిపాలన విధానాన్ని గుర్తు చేసుకుని బుధవారం ఓయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. తెలుగు శాఖ అరుదైన పాండిత్యంతో, అటు జానపదాన్ని ఇటు వైదిక సాహిత్యాన్ని లోకానికి అందించిన వారు ఆచార్య రఘుమన్న. మహబూబ్ నగర్ జిల్లాలో ఏకోపాధ్యాయ పాఠశాల నుండి ఉస్మానియా తెలుగు శాఖ అధ్యక్షులుగా ఎదిగిన ఆయన సాహిత్యంలో తనదైన ముద్ర వేసుకుని, నమ్మిన సిద్ధాంతంలో జీవితాంతం గడిపి ఆశ్రమ వాసంలో కన్ను మూశారు. వారికి అక్షర నివాళి అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య కాశీంతో పాటు, ఆచార్య కమలాకర శర్మ, ఆచార్య సూర్యా ధనంజయ్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రఘు తదితర పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓయూ

కోలాటం ఆడి.. ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు ఎంఐఎస్ కో-ఆర్డినేటర్‌లు, సీఆర్పీలు, ఐఈఆర్పీ టీచర్లు తమను రెగ్యులరైజేషన్ చేయాలని, మినిమమ్ పేస్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత, మెడికల్ సౌకర్యం కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా మూడో రోజైన బుధవారం జిల్లా డీఈవో కార్యాలయ ప్రాంగణంలో కోలాహటం ఆడి తమ నిరసన తెలిపారు. ఈ దీక్ష శిబిరానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు నాయకులు హాజరై వారికి మద్దతు తెలుపుతున్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం జాక్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు జి. రాధారెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యా శాఖలో విభిన్న రకాల సేలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లు సాధించేవరకు శాంతియుత వాతావరణంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జాక్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. పాషా, ఎం.మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, సరిత, ప్రవీణ్, నవనీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ స్వామి వివేకానంద నగర్‌లోని బస్తీ దవాఖనలో బుధవారం స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ హాజరై ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 17 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకొని వివిధ రకాల వైద్య ఆరోగ్య సంరక్షణకు రూ. ఐదు లక్షలు వరకు వర్తించే విధంగా ఆధార్ కార్డు ఫోన్ నెంబరు లింకు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖానా డాక్టర్ యాస్మీన్, నర్సు జ్యోతి, సిబ్బంది ప్రభ, బీఆర్ఎస్ నాయకులు మారెమ్మ, పద్మ, పాపమ్మ, కె.పద్మ, మంజుల, లక్ష్మి, రమేష్, శెట్టి, నవీన్, పి. రాజు, మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ ప్రారంభం..



మహారాజ్ గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయుష్మాన్ భవ ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన గోషామాల్ డివిజన్ కార్పొరేటర్ లాల్ సింకు పూలబోకే అందించి స్వాగతిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్ చందర్. వైద్య సిబ్బంది నవతెలంగాణ -సుల్తాన్ బజార్



ఇసామియబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ స్నేహాక. పి హెచ్ ఎన్ విజయమ, స్టాఫ్ నర్స్ ఫ్లోరా, ఎల్ టి సునీల్, ఫార్మసిస్టు రాధిక, వైద్య సిబ్బంది తదితరులు. నవతెలంగాణ -సుల్తాన్ బజార్

డ్రంకెన్ డ్రైవ్‌లో ఏడుగురికి జైలు

నవతెలంగాణ-సంతోష్‌నగర్

వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపరాదని సంతోష్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహనాయక్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన ఏడు గురు వాహనదారులను కోర్టులో హాజరు పరచగా.. వారికి జైలు శిక్ష పడిందన్నారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వారి ప్రాణంతో పాటు వారి కుటుంబం కూడా రోడ్డున పడుతుందన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that our and Shriram Finance Limited Vanasthalipuram Branch. Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Katepaka Yadaiah, S/o. Late Katepaka Balaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respct of his property i.e. All that the piece and parcel of the Southern Part of house hearing No.12-1-430, WTI No.1031201143), in Gramakantam, admeasuring 85155 Sq.yarts or 71.51 Sq.mtrs, Situated at Fatikulaguda Uppal Revenue Mandal, Medchal Malkajgiri District, under G.11.M.C. Ilayathnagar Circle and Bounded as follows:-
NORTH: Middle Part of H.No.12-1-430 allotted to Second Party, SOUTH : H ouse of Bal Raj, EAST : C.C. Road WEST : Land of K.Balaiah & K.Narsimha , towards security for the loan availed by him. If any person or persons having, any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our clinet proceed with the transaction.

S.SRINIVASRAO
A.SUPRIVA
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn. East Kalyanpur, Uppal, hyd - 500 039 Cell : 994104019

IN THE COURT OF THE I ADDL.JUNIOR CIVIL JUDGE AT NALGONDA IA No.308 OF 2022 IN OS No.519 OF 2022

Between:
Gorla Phalguna Reddy .....Petitioner/Plaintiff
AND
Vedire Anitha and others .....Respondents/Defendants
To, Respondent No.4
Vaddepally Srishailam S/o.Venkatesham,Age:45 years,Occ:Business,R/o.Plot No.33,Vinayak Nagar, Hayath Nagar,Hyderabad.

Take notice that the Petitioner/Plaintiff has filed the above suit against the Respondents/ Defendants for Declaration of Title and Injunction in respect of suit schedule property and to declare the registered sale deeds as null and void. The said case is stands posted to 09.10.2023 for appearance.Hence you're hereby directed in person or through advocate duly instructed before the above said Hon'ble court on 09.10.2023 at 10.30 AM without failures which the matter will be decided against you as per law.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
T.KIRAN KUMAR
P.PRASHANTH,SD.AFROZ
Advocates,Nalgonda.
Cell:9866705550.
Nalgonda
Date:13.09.2023.

SUMMONS FOR THE APPEARANCE OF THE OPPONENT BEFORE THE HON'BLE DY. CHIT REGISTRAR/ARBITRATOR AT: PATANCHERU

(Application for reference of a Dispute to Arbitration)
FILE NO.DR/CF/NO.632 OF 2022
Between:-
Gowri Renuka Chit Funds Private Limited, Sangareddy.
AND ...Disputant
Mr. Akula Mahender and 5 Others .... Opponents
To.
Mr. Arlagadda Sridhar S/o Venkat Raju, Occ: Civil Contractor, Aged about: 43 Years, R/o MIG - 33, Phase II, Housing Board Colony, Siddipet Town & Mandal, Siddipet District- 502103. Cell: 9849943227.
Mr. P S Ramesh S/o P Sri Ramulu, Aged About: 55 Years, Occ: Asst. Engineer O/O The Sri Konda Laxman Telangana State Horticultu ral. University, Administrative Office, Rajendra Nagar Post & Mandal, Hyderabad - 500 030. R/o H No: 16-1-485/C, Near MVSR Engineering Collage, Saidabad, Hyderabad. H.No.9-8-164/4, Maruthi Nagar, Santhosh Nagar, Hyderabad - 500 059. Cell: 8555943777.
..... Opponent No.3 & 5

WHEREAS Gowri Renuka Chit Funds Private Limited, Sangareddy has instituted a dispute against you for recovery of an amount of Rs.4,25,963/- towards due of chit installments. You are hereby summoned to appear in the above Chit Registrar in person or by a pleader duly instructed and able to answer all material questions relating the dispute on 21/09/2023 (Thursday) by 11:00 AM and you are directed to appear before the above Chit Registrar.

Take notice that in default of appearance on the day before mentioned the dispute will be heard and determined in your absence.

//BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS//
VILAS SHASTRY
ADVOCATE SANGAREDDY
Cell 9849613240

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT, TELANGANA STATE. DISPUTE.NO 544 OF 2022

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FHNT01G-42 ,
Hayathnagar Branch,
...DISPUTANT
AND
Mr. Saidulu G, & Others
.....OPPONENTS
To
1. Mr. Saidulu G, S/o. Lachaiah, aged about 50 years, Occ: Supervisor Gr-II, Emp Code: 2517815, Ushakiran Movies Pvt. Ltd., Hyd, R/o. P. No.5/10, Thorrur, Rajiv Gruhakalpa Colony, Thorrur Village, Abdullapur Mandal, Hayathnagar, R R Dist., Telangana.
2. Prabhakar Kommisetty, S/o. Yadaiah K, aged about 42 years, Occ: Sr. Supervisor Gr-II, Emp Code:2551869, Ushakiran Movies Pvt. Ltd., Hyderabad, R/o. H. no. 4-107, Koheda, Abdullapur, Hyderabad, Telangana.
3. Koteswara Rao Thammana, S/o. Rama Lingam T, aged about 41 years, Occ: Sr. Technician Gr-I, Emp Code: 2587436, Ushakiran Movies Pvt. Ltd., Hyderabad, R/o. H. No. 4-75, Ramoji Film City, Abdullapurmet, Hyderabad, Telangana.
4. Venkata Rama Rao Koyi, S/o. Subbaiah K, aged about 49 years, Occ: Dy Engineer, Emp Code:252730, Priventive Maintenance, Usha Kiran Movies Pvt. Ltd., Hyd, R/o. Plot No.54, Abdullapurpet, Hayathnagar, R R Dist., Telangana.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of Rs. 61,284/- You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **26-09-2023** the at 11:00 AM filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
K.V.R ,
ADVOCATE
HYDERABAD

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT, TELANGANA STATE. DISPUTE.NO 42 OF 2023

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD.
FKLBT05R-35,
L.B.NAGAR Branch,
.....DISPUTANT
AND
Mrs. Uma Karthik, & Others
.....OPPONENTS
To
1. Uma Karthik, W/o. Karthik, aged about 34 years, Occ: business, R/o. H.No. 6-2-251, New Bhoiguda, Near Alpha Hotel, Secunderabad, Telangana.
2. Narender Raviraia, S/o. Venkateswara Rao, aged about 39 years, Occ: Business, R/o. H. No. 3-3-5/60, Srinagar Colony, Ramanthapur, Uppal, Hyderabad, Telangana.
3. Srinivasan Pandu, S/o. Pandu P, aged about 60 years, Occ: Sr. Tech (Elec) Electrical Dept., Emp Code; 24890189061, Sothern Central Railway, Lallaguda, R/o. H.No. 6-2-25, New Bhoiguda, Secunderabad.
4. Sai Kishan Makala, S/o. Gopinath M, age about 33 years, Occ: Police Constable, Reserve PC, Emp Code: 2607931, Police Dept., Hyderabad City Police, PS Narayanaguda, R/o. H.No. 6-2-260, Near Alpha Hotel, New Boiguda, Secunderabad, Telangana.
5. Gopinath Makala, S/o. Lakshmaiah M, aged about 60 years, Occ: Business, R/o. H. no. 6-2-260, Near Alpha Hotel, New Boiguda, Secunderabad.
6. Karthik Srinivasan, S/o. Pandu S, aged about 34 years, Occ: Business, R/o. H.No. 6-2-251, Near Alpha Hotel, New Boiguda, Secunderabad, Telangana.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of Rs. 1,03,305/- You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **26-09-2023** the at 11:00 AM filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
K.V.R ,
ADVOCATE
HYDERABAD

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTEREDRESSEL COMMISSION,HYDERABAD-III, AT: NAMPALLY, C.C.NO. 88 of 2023

BETWEEN:
Sri.V.VarunKumar, S/o.V.K. Vasudevan Nair,aged,about, 34,years, Occ:PrivateEmployee, R/o.1-4-180/C-35/2,BHEL COLONY, Opp. Loyala Degree College,Alwal, Hyderabad, Telangana-500010.
.....Complainant
AND
4.Boodati Satwik, S/o. Boodati Lakshmi Narayana,Occ: Director of M/s. Sahiti Infratech Ventures Pvt. Ltd., Office at Plot No. 122, # 8-2-293/82/A/F4, CO-Operative House Building Society Ltd., 4TH Floor, Road No. 36, Jubilee Hills, Hyderabad-033.
5.E. Bhaskar Naidu S/o Pandurangaiah Naidu, Aged about 51 years Occ: Manager cum Authorized Signatory of M/s. Sahiti Infratech Ventures Pvt. Ltd.,Office at Plot No. 122, # 8-2-293/82/A/F4,CO-Operative House Building Society Ltd,4TH Floor, Road No. 36, Jubilee Hills, Hyderabad-033.
6. Yadagala Sreenu Babu, Additional Director, of M/s. Sahiti Infratech Ventures Pvt. Ltd.,Office at Plot No. 122, # 8-2-293/82 /A/ F4,CO-Operative House Building Society Ltd,4TH Floor, Road No. 36, Jubilee Hills, Hyd-033.
7. M/s. SVNR INFRA, Office at P. No. 119/P,Green Park Avenue Kompally, Qutbullapur, Medchal-500067 Rep. by its Managing Partners.
8. Sri ChandurRajendhar, S/o. ChandhurLachaiah,Occ: Managing Director of M/s. SVNR INFRA,Office at P. No. 119/P, Green Park Avenue Kompally, Qutbullapur, Medchal-500067.
9. Sri. Kalvakuntala Naveen Kumar, S/o. Sri. Kalvakuntala Govardhan Rao,Occ: Managing Director of M/s. SVNR INFRA,Office at P. No. 119/P, Green Park Avenue Kompally, Qutbullapur, Medchal-500067.
.......Opposite Parties
Sir,

Take notice that the Complainant viz., Sri. V. Varun Kumar, S/o. V. K. Vasudevan Nair,aged about 34 years, had filed the above complaint for the recovery of Rs.33,28,000/- (Thirty Three Lakhs Twenty Eight Thousand) and the case is posted for your appearance in the court at 10.15 am on 29.09.2023 either in person or through Advocate duly instructed to answer the claim against you as above. Take notice that, in default of your appearance on the day above mentioned the Complainant will be heard and determined in your absence.

D. A. RAJASEKHAR,
Advocate
Counsel for the Complainant

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT, TELANGANA STATE. DISPUTE.NO 1037 OF 2022

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FHNT01F1-08,
HAYATH NAGAR Branch,
...DISPUTANT
AND
Mr. Venkat Reddy V , & Others
....OPPONENTS
To
1. Venkat Reddy V, S/o. Buchi Reddy, aged about 47 years, cc: Conductor 2, Staff No.208793, TSRTC, Hayathnagar-I Bus Depot, Govt. of Telangana, R/o. Plot No.97, Raghavendra Nagar Colony, Hayathnagar, Hyderabad, Telangana.
2. Uma Rani Varala, W/o. Venkat Reddy, aged about 43 years, Occ: Business, R/o. Plot No.97, Raghavendra Nagar Colony, Hayathnagar, Hyderabad, Telangana.
3. Malla Reddy Pagilla, S/o. Pandu Reddy P, aged about 50 years, Occ: Business, R/o. H.No. 789, Plot No.20, Yellareddy Colony, Hayathnagar, Hyderabad, Telangana.
4. Karuna Vallamala, W/o. Prathap Reddy, aged about 52 years, Occ: Conductor 2, Staff No.208809, TSRTC, Hayathnagar Bus Depot, Govt. of Telangana, R/o. H. No. 1-91, Shanthi Nagar, Vanasthalipuram, Hyderabad, Telangana.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of Rs. 44,978/- You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **26-09-2023** the at 11:00 AM filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
K.V.R ,
ADVOCATE
HYDERABAD

IN THE COURT OF THE I ADDL.JUNIOR CIVIL JUDGE AT NALGONDA OS No.519 OF 2022

Between:
Gorla Phalguna Reddy .....Petitioner/Plaintiff
AND
Vedire Anitha and others .....Respondents/Defendants
To,
D4.Vaddepally Srishailam S/o.Venkatesham,Age:45 years,Occ:Business ,R/o.Plot No.33,Vinayak Nagar, Hayath Nagar,Hyderabad.

Take notice that the Petitioner/ Plaintiff has filed the above suit against the Respondents/ Defendants for Declaration of Title and Injunction in respect of suit schedule property and to declare the registered sale deeds as null and void. The said case is stands posted to 09.10.2023 for appearance.Hence you're hereby directed in person or through advocate duly instructed before the above said Hon'ble court on 09.10.2023 at 10.30 AM without failures which the matter will be decided against you as per law.

// BY THE ORDER OF THE HON'BLE COURT//
T.KIRAN KUMAR
P.PRASHANTH,SD.AFROZ
Advocates,Nalgonda.
Cell:9866705550.
Nalgonda
Date:13.09.2023.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD O.S.No. 3818 Of 2023

Between:
1. Pola Uma Devi W/o. Late Pola Ravi Kumar Aged about 45 years, Occ: Private Employee R/o. H.No. 3-4-450, Royal Keertana Apartments Flat No.406, Barkathpura, Hyderabad-500027.
2. Pola Saikrishna S/o.Late Pola Ravi Kumar Aged about 25 years, Occ: Student R/o.H.No.3-4-450, Royal Keertana Apartments Flat No.406,Barkathpura,Hyderabad-27
3. Pola Vaishnavi D/o.Late Pola Ravi Kumar Aged about 23 years, Occ: Student R/O.H.No.3-4-450, Royal Keertana Apartments Flat No.406,Barkathpura,Hyderabad-27
.....Plaintiffs
AND
1 The Tahsildar, Himayath Nagar Mandal D.No.1-8-664, Azamabad, Beside Sarojini Cricket Academy, Baghlingampally Hyderabad-20
.......Defendants
2. All Concerned

NOTICE

To whom so ever it may concern the above case is filed by the plaintiffs to declare him as a sole legal heir of Late Pola Ravi Kumar. Any person having interest, fight over the claim in the above suit may approach the Hon'ble X Junior Civil Judge, City Civil Court, at Hyderabad on **05-10-2023** for appearance any person at 10.30 A.M either in person or through counsel, otherwise the matter will be decided in accordance with law.

(BY ORDER OF THE COURT)
SMT JYOTHI ESWAR GOGINENI
ADVOCATE
D.No.3-6-521, Gharonda Surya Uday Apartment, F.No.201, Himayath Nagar Hyderabad-500029. Ph: 9640992079

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT :: AT: L.B.NAGARs O.S.No. 584 of 2023

Between:-
Smt.Sunkari Gayatri & others
.. Plaintiffs
A N D
1. The Thahsildar, Saroornagar Mandal, Ranga Reddy District, Telangana,
2. All Concerned
.. Defendants
To

All Concerned, Please take notice that the above named Plaintiffs filed the above O.S. to declare the plaintiffs herein as legal heirs of late Palley Krishna s/o late Palley Narayana, who died on 05-11-2022, as well as to declare the plaintiffs as absolute owners of below mentioned suit schedule property, and the matter is posted to 28-09-2023 for appearance and counter, if any, as such if any person/s is/are having any objections, they may appear before this Court on 28-09-2023 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided by setting you ex-parte.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of Undivided share in H.No.8-5-206 (PTIN No.1030800141), Plot No.186, admeasuring 120 sq.yards, having plinth area of 800 sq.feet with RCC roof in Sy.No.6/3, under Ward No.8, Block No.5, Shubodaya Colony, Karmanghat(V), Saroornagar(M), R.R.Dist, bounded by:
North : Plot of Fareed, South : Road, East : Plot of Madhusudhan Reddy, West : Plot of Yadaiah, 1

// By order of the Court //
M/s. K. PRABHAKAR,
Advocates
H.No.11-14-289, Siri Nagar, Lb Nagar Hyd
Cell:8074888102

IN THE COURT OF THE 10 th JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD O.S.No. 3565 of 2023

Between:
Smt.Patnam Kamalamma & Another
.....Plaintiffs
AND
All Concerned & Another
.....Defendants
To,
All Concerned

Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as the legal heirs of deceased Sri. Patnam Mallaiah. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on **20-09-2023 at 10.30 a.m.** to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

// BY ORDER OF THE COURT //
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
ADVOCATES
Unit No.C-405 & 406, 4 th Floor, UPASANA, Ahuja Estate, 4-1-970, Abids, Hyderabad
Phone:9246224332

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT : MALKAJGIRI O.S.NO. 707 OF 2023

Between:-
Mohammed Yousuf and others
....Plaintiffs
AND
The Tahsildar, Keesara and others
.... Defendants
To
All concerned

Please take notice that the Plaintiffs herein have filed the above suit for declaration, to declare them as the legal heirs of Late. Mohammed Mahmood Ali before the Hon'ble III Addl. Junior Civil Judge, Medcha-Malkajgiri District, at Malkajgiri for property of the deceased all that the open plot vide plot No.25 admeasuring 200 Sq.yds in survey No.65, situated at Cheeryal Village and Grampanchayat, Keesara Mandal, Medchal Malkajgiri District., and bounded by : **NORTH**: Plot No.2, **SOUTH**: 25' wide Road, **EAST**: Plot No.24, **WEST**: Plot No.26.

Therefore, the General Public are hereby informed that if any person or persons have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on **09-10-2023** at 10.30 A.M through counsel or in person failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
KOTA RAMCHANDRA REODY
Advocate
M/S. KOTA LAW ASSOCIATES
H.No. 40-254/1/1, Raghavendra Nagar, Moula-Ali, Hyderabad -40.
Cell No. 98493 25055.
Email: contactus@kotalawassociates.com

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL METROPOLITAN MAGISTRATE AT : RAJENDRANAGAR O.S. No. 322 of 2023

Between:
1.Mr.Hundekar Abdul Saleem Basha S/o.H.Khasin Miya
2.Mr.Hundekar Abdul Sameer Basha S/o. Hundekar Abdul Saleem Basha
3.Mrs.Hundekar SamaSultana D/o. Hundekar Abdul Saleem Basha W/o. Pathan Shahabuddin Khan,
4.Mr.H.Abdul SohailBashaS/o.Hundekar Abdul Saleem Basha
.....Plaintiffs
AND
1.The Tahsildar Rajendranagar Mandal,
.....Defendants
2.All Concerned
To
ALL CONCERNED

Please take notice that the above named Plaintiffs have filed the above suit to declare the Plaintiffs as legal heirs of Late **Mrs. SURAIYA SALEEM W/o Mr.HUNDEKAR ABDUL SALEEM BASHA** who died on **18-09-2010** at Shivrampally, Rajendranagar Mandal, R R Dist T.S. and the above suit is posted on **05-10-2023.** If any person or persons have any objection for the same may appear personally or through counsel on **05-10-2023** at 10:30 AM before the Prl Junior Civil Judge Cum XI Addl Metropolitan Magistrate. At : Rajendra nagar otherwise the Hon'ble Court will proceed according to law.

//BY ORDER//
MOHAMMED HANEEF
ADVOCATE
H.No.11-3-653/12
Vijay Nagar Colony,
Hyderabad-28
Cell : 9849043668

PUBLIC NOTICE

The General public hereby informed that **Smt. M. RAMYA W/o. Sri. M. RAJU,** aged about 46 years, Occ: Pvt. Employee, R/o. H. No. 43-453/1A, RTC Colony, Moulali, Secunderabad, Telangana State, has approached the Shriram Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **Smt. M. RAMYA** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the piece and parcel of the House No. 1-69/C Western Part, in Gramakantam, admeasuring 179. 89 Sq. yds., (out of 800 Sq. yds., or 668.8 Sq. mts.,) Situated at Edulabad Village and Grampa nchayath, Ghatkesar Mandal, the then Ranga Reddy District, Present Medchal-Malkajgiri District, Regn. Sub-Dist: Ghatkesar, Telangana State and bounded by: **NORTH:** 10 Owners's Common Passage & Neighbours House, **SOUTH:** Open Plot, **EAST:** House No. 1-69/C Eastern Part, **WEST:** 10' Wide Road & Open Plot.

P.SRINIVASA RAO
Advocate
Flat No. A-14, Ground Floor, Srinivasa Heighis Apts, Uppal, Hyderabad-39. Cell: 9346666428

నోటీసు

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ
E.A.NO.OF 2023
IN
E.A.NO. 125 OF 2022
IN
E.P.NO.25 OF 1997
IN
O.S.NO.254 OF 1985

Between:-
కోనేరు శ్రీహరిరావు & రంగారావు .....DHR
AND
1.కోనేరు పూర్ణయ్య మరియు ఇతరులు .....JDRS

1.యస్.దేవమని
భర్త: యస్.రామరావు
నివాసం: ఫ్లాట్ నెం :838,
వసంత నగర్ కాలనీ,
ఐ.డి.పి.యల్. కో-ఆప్ సొసైటి,
కూకట్‌పల్లి, హైదరాబాద్-500085,
తెలంగాణ.

మీరు పై E.P లో 7వ JDR అయి ఉన్నారు. పై E.P మీ హాజరు కొరకై 21.09.2023 వ తేదిన వాయిదా అయివున్నది. తేది 21.09.2023న మీరు స్వయముగా కాని లేదా న్యాయవాది గారి ద్వారా కానీ ఉదయం 10 గంటల 30 నిమిషములకు మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ నందు హాజరు కావలయును. లేని యెడల పైE.P మీ పరోక్షములో తీర్మానం చేయబడును. ఈ నోటీసు మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ వారి ఉత్తర్వుల ప్రకారం జారి చేయటమైనది.

వాయుదా తేది.21.09.2023
కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
సుంకర రాజేంద్ర ప్రసాద్
న్యాయవాది
డోర్ నెం.33-14-2A,
కడియాలవారి వీధి,
సీతారాంపురం.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. METROPOLITAN MEGISTRATE AT: HAYATHNAGAR O.S. No. 730 of 2023

Between:-
Smt. Donuri.Nagamani and others
.....Plaintiffs
AND
Mandal Revenue Officer, Hayathnagar and others
.........Defendants
To,
ALL CONCERNED

Sir/Madam,
The General public hereby takes notice that the above O.S. filed by the Plaintiffs to declare them as legal heirs of Late: Donuri Narsi Reddy, S/o. Buchi Reddy, Who ever having any objections or claims over the said issue may appear before the above said court on **05.10.2023 at 10:30 am**, either in person or through an Advocate, otherwise the matter will be decided according to law treated that no objections received.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of open Plot No.33, in Sy. Nos. 334, 343, 344, 345, 346,347,348 and 349 admeasuring 267 Sq.yds. or 223.23 Sq.Mtrs., situated at Anmagal Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District. Which is bounded by:
NORTH: Plot No.32
SOUTH: Plot No.34
EAST : 25ft Wide Road
WEST : Plot no.26

//BY ORDER OF COURT//
M/s. K. BHASKAR REDDY
Advocate
H.No.2-2-127/38/1/E, Sairam Colony, Uppal, Medchal-Malkajgiri, Dist., 500039.
Cell: 9848482119

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL JUDGE : AT : HYDERABAD O.S.NO.4190 OF 2023

Between:
Smt.Kondlapudi Anitha and another
...Plaintiffs
AND
1) Tahsildar/M.R.O, Shaikpet Mandal, Hyderabad.
2) All Concerned ...Defendants
To,
All Concern

Please take notice that the above named Plaintiffs have filed the above O.S.No. 4190 of 2023 against you and others and the above case is posted to 25-09-2023, for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader or through a pleader failing which the Hon'ble Court will be decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
K.L.B.KUMAR
Advocates & Associates
G2, 11-5-8, Happy Homes Castle, Red Hills, Nampally, Hyderabad -04,
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE, C.C.C AT : HYDERABAD O.S.NO.4187 OF 2023

Between:
1.T.V.Subba Rao S/o.Late Thota Venkata Sesha Rao, A/a.90 years, Occ:Nill
2.Thota Venkata Subbaja Naga D/o T.V.Subba Rao, A/a.56 years, Occ: Pvt.Employee
3.T.Prashanthi D/o T.V.Subba Rao, A/a.52 years, Occ:Pvt Employee
4. Srinivas Nagaguru Thota D/o T.V Subba Rao, A/a. 47 years, Occ:Pvt Employee
5. Vijaya N.Thota S/o T.V.Subba Rao A/a.44 years, Occ:Pvt Employee
All are R/o H.No.6-3-240/6/1,Prem Nagar,Panja Gutta, Hyderabad,T.S
.....Plaintiffs
AND
The Tahsildar & All Concerned
.....Defendants
To,
All Concerned .....Defendants

The above named plaintiffs filed the above suit for the relief of declaring the plaintiffs as the only legal heirs of deceased Late Thota Pushpavathi as such anybody has got any Objection or Claim may appear before the Hon'ble Court on **25/09/2023 at 10:30 A.M** either in person or through pleader,otherwise the matter will be decided accouding to law.

// BY ORDER OF COURT //
MIRZA SULEMAN BAIG
ADVOCATE
Office : Shop No.11, Sagar Plaza complex, Abids to Koti Main Road Abids, Hyd, Cell:9440732060

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT, TELANGANA STATE. DISPUTE.NO 1188 OF 2022

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FKLBT30J-24,
L.B.NAGAR Branch,
...DISPUTANT
AND
Mr. Meher Satish, & Others
...OPPONENTS
To
1. Mr. Meher Satish P, S/o. Appa Rao, aged about 34 years, Occ: Site Incharge, ID No.VTP0111, Vertical Technologies Private Limited, Sai Priya Apts, Somajiguda, Rajbhavan Road, Hyd, R/o. H. No. B17/12, SRT More Indiranagar Colony, Khairathabad, Hyderabad, Telagana.
2. Nagaraju Pesaru, S/o. Pochaiah P, aged about 31 years, Occ: Police Constable, Emp Code: 2605361, Commissioner of Police Hyd, R/o. H. No. 1-38-3183, Indiramma Nagar, Rasoolpura, Secunderabad, Telangana.
3. Dilip Kumar Tammineni, S/o. Surayanarayana T, aged about 29 years, Occ: Police Constable, Emp Code: 2607403, Commissioner of Police, Hyd, R/o. H. No. 12-14-65/2, Lalapet Vinobanagar, Maredpally, Secunderabad, Telangana.
4. Srinivas Ponnapalli, S/o. Appa Rao, aged about 37 years, Occ: Police Constable, Emp Code: 2517098, Commissioner of Police, Hyd, R/o. H. No. B-7/17, SRT MCH Indira Nagar, Khairathabad, Hyderabad, Telangana.
5. Venkata Laxmi Ponnapalli, W/o. Appa Rao, aged about 53 years, Occ: House Wife, R/o. H. No. 6-1-507(B) 25/17/12, Indira Nagar, Khairathabad, Hyderabad, Telangana.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of Rs. 20,847/- You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **26-09-2023** the at 11:00 AM filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
K.V.R ,
ADVOCATE
HYDERABAD

CAUTION NOTICE

is hereby informed to all the general public that my Client **THOUTI REDDY RADHIKA W/O SRI PURU RAV,** Aged about 50 years, Occ: Employee, temporarly residing at USA now REP BY her GPA THOUTIREDDY KOUNDINYA R/O H.NO .2-2-1075/2A Bagham berbpet , Hyderabad-500013 had filed a Suit FOR PERPETUAL INJUNCTION AND ADINTERIM INJUNCTION PENDING DISPOSAL OF MAINS SUIT in O.S.No.925 of 2022 on the file of Hon'ble II ADDL JUNIOR CIVIL Judge cum VI METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT AT LB NAGAR, against 1) SMT G. TARA w/o late Yellaiah 2) SMT. Anjamma w/o J. Komaraiah 3) MR.Sudhakar C/O Tara4) MR.Kumar C/O Anjamma, All are R/O H.No.11-3-366/41/1/6 Srinivas Nagar,secundrabad-500061. 5) MR.G.Jagdishwar Reddy R/o H.NO.3-54, Vijyapuri colony near Gandhi Statue Uppal pin-500039

While the matter stood thus, my Client has reliably learnt that some of the third parties are trying to buy the property which is the subject matter for the suit. Therefore, the general public is hereby cautioned not to deal, transact, purchase with the Suit Property mentioned below as;All that the house bearing NO 3-128/16/23 on Plot Nos23 24,25. Site -c in survey NO-243 part, AD,measuring 678 sq yards or 566.80sq meters, situated at Shanti Nagar UPPAL BAGAYATH VILLAGE MEDCHAL MALKAJGIRI DISTRICTIn spite of this Caution Notice; if anybody deals/transacts or purchases the Suit Property then they will be doing so at their own risk and peril and my Client shall not be held responsible. In addition to that, they may also come under the purview of contempt of court in such event of any transaction in respect of Suit Property.

DR C.N. REDDY
MD.NAVAB GIS
MOHIUDDIN
ADVOCATES &
ASSOCIATES

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT, TELANGANA STATE. DISPUTE.NO 1192 OF 2022

Between :-
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FDVT43F-35,
VANASTALIPURAM Branch,
...DISPUTANT
AND
Mr. Vijay Kumar Kastoori, & Others
.....OPPONENTS
To
1. Mr. Vijay Kumar Kastoori, S/o. Surender Reddy, aged about 33 years, Occ: Advisor, Emp NO. MA023076, Service Department, Varun Motors Pvt. Ltd., Begumpet, Hyd, R/o. H. No. 3-4-935, Satya Nagar, Barkatpura, Hyderabad, Telangana.
2. Sreekanth Sooroji, S/o. Krishna murthy S, aged about 32 years, Occ: Deputy Manager, Emp NO.S26769, Welcome Desk Dept., HDFC Bank, Hyd, R/o. P. No. S1, 2nd Floor, Lane-4, St No.3, Surya Kamala Arcade, East Maredpally, Secunderabad, Telangana.
3. Nagaraju Kattangur, S/o. Sailu K, aged about 34 years, Occ: Territory Manager, Emp No.825642, Workhard Limited, Hyderabad, R/o. H. No. 3-4-937/78, Ratana Nagar, Barkatpura,Hyderabad, Telangana.
4. Muralidhar Reddy Patel, S/o. Satya Reddy P, aged about 33 years, Occ: Deputy Manager, Emp Code:M1770, PB-Welcome Desk Dept., HDFC Bank, Shivam Road, Hyd, R/o. H. No. 3-64/B, Plot No.41/A, Endowment Colony, Ramanthapur, Near Ayyappa Swamy Temple, Hyderabad.

Whereas the above named disputant has instituted a suit against you for recovery of money of Rs. 5,468/- You are hereby summoned to appear in the above arbitration in person or by an advocate duly instructed On **26-09-2023** the at 11:00 AM filing which the matter will be decided exparte in accordance with law.

//BY ORDER OF THE APPELLATE AUTHORITY//
K.V.R ,
ADVOCATE
HYDERABAD

నేడు గోషామహల్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



- టీపీసీసీ కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ- సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నామని పీసీసీ కార్యదర్శి సంజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. గౌలిగూడలో ఆయన మాట్లాడుతూ జాంబాగ్ యాదవ భవన్ లో గురువారం సాయంత్రం ఐదు గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రానున్నట్టు తెలిపారు. సమావేశంలో తుక్కుగూడలో నిర్వహించే భారీ బహిరంగ సభ కార్యకర్తలను ప్రజలను తరలించేందుకు వాటి ఏర్పాట్లపై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి గోషా మహల్ నియోజకవర్గం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు

దేవస్థాన బోర్డు మెంబర్లకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించిన నాయీ బ్రాహ్మణ ఆత్మగౌరవ సభలో టీటీడీ బోర్డు మెంబర్, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మెన్ సిద్ధవటం యానాదయ్య, శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థాన సభ్యురాలు మల్లుగాల్ల విజయలక్ష్మి సుబ్బారాయుడులను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య, తెలంగాణ బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాబరణం కృష్ణమోహన్. రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ లు సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్టు బోర్డు మెంబర్లు యానాదయ్య, విజయలక్ష్మి సుబ్బారాయుడు మాట్లాడుతూ ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయీ బ్రాహ్మణ కులాన్ని గుర్తించి కార్పొరేషన్ చైర్మెన్, దేవస్థాన సభ్యులుగా నియమించినందుకు ఆయనకు ఎంతో రుణపడి ఉన్నాం అని తెలిపారు.

ప్రజల పక్షపాతిగా నిలిచిన గద్దర్



- తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మెన్ అల్లం నారాయణ
- నిజాం కళాశాలలో 'తెలంగాణ ప్రజా సాహిత్యం-గద్దర్ పాత్ర' అనే అంశంపై సదస్సు

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

సుదీర్ఘమైన 50 ఏండ్ల పాటు ప్రజా జీవితంలో ప్రజల పక్షపాతిగా గద్దర్ నిలిచారని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పేర్కొన్నారు. బుధవారం నిజాం కళాశాలలో 'తెలంగాణ ప్రజా సాహిత్యం-గద్దర్ పాత్ర' అనే అంశంపై సాహిత్య సదస్సును తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదస్సుకు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.బీమా అధ్యక్షత వహించారు.సదస్సుకు ప్రధాన వక్తగా హాజరైన అల్లం నారాయణ మాట్లాడుతూ ఆట, మాట, పాట అనేది గద్దర్ తోటే ఆరంభమైందన్నారు. తెలంగాణ కల్లోల ప్రాంతం గద్దర్ పాటల్లో ఉందన్నారు. గద్దర్ లాంటి వ్యక్తి దేశంలో ఇప్పటి వరకు పుట్టలేదని చెప్పారు. 50 సంవత్సరాల ప్రజా జీవితం గద్దర్ కార్యాచరణ సమాజంపై ఎంతో ప్రభావం చూపించిందన్నారు. గద్దర్‌ను ఎంతో మంది అనుసరించి, అనుకరించారని కొనియాడారు. 'ప్రేరణ ఆర్ట్ లవర్స్ సంస్థతో పాటు బి.నర్సింగరావు, కొండపల్లి సీతారామయ్య వంటి వారి వల్ల గద్దర్ విప్లవ రాజకీయాల్లోకి వచ్చారని వివరించారు. కొండపల్లి సీతారామయ్య రాసిన వ్యవసాయక విప్లవం పుస్తకం సందేశంతో గద్దర్ రాసిన "భారతదేశ భాగ్యసీమరా పాడి పంటలకు కొదవ లేదురా" అనే పాట ఈ దేశ ఆర్థిక వ్యవస్థను వివరిస్తూ కోట్లాది మందిని ప్రభావితం చేసిందన్నారు. గద్దర్ తన పాట ద్వారా సజీవంగానే ఉంటూ 1,000 సంవత్సరాలు జీవిస్తాడని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ గద్దర్ లోకముపై సోయి, స్పృహతోనే తన జీవితమంతా గడిపాడన్నారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ బి.బీమా మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో గద్దర్ పాత్ర మరిచిపోలేమన్నారు. గద్దర్ లో ఒక గొప్ప పరిశోధకుడు, గొప్ప శాస్త్రవేత్త దాగి ఉన్నాడని వివరించారు. ప్రముఖ సినీ దర్శకులు బి.నర్సింగ్ రావు మాట్లాడుతూ బుర్రకథ కళాకారుని నుంచి మొదలుకొని "రక్తంతో నడుపుతాను నా రిక్షాను-నా రక్తమే నా రిక్షాకు పెట్రోలు" పాట రాసిన గద్దర్ తెలుగు సాహిత్యంలోనే కాదు ప్రపంచ సాహిత్యంలోనే ఒక అరుదైన వ్యక్తి అని పేర్కొన్నారు. మట్టి పొలం నుంచి గద్దర్, గడీల నుంచి తాను వచ్చానని అందువల్లే నిత్యం చైతన్యం అవుతుండేవాడినని చెప్పారు.

సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రజల గొంతుకగా గద్దర్ నిలిచారని పేర్కొన్నారు. బుద్ధుడు నుంచి మొదలుకుని కారల్ మార్క్స్, అంబేద్కర్ వరకు వారి ఆశయాల కోసమే గద్దర్ పని చేశారని చెప్పారు. కర్తవ్య దీక్షతో గద్దర్ పోరాట బాటను విద్యార్థులు ముందుకు తీసుకుపోవాలని కోరారు. గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ తన నాన్న పాట తననే కాదు ప్రజల గుండెలను కదిలిస్తుందని పేర్కొన్నారు. 'ముద్దు' అనే పదానికి కూడా ఆయుధం అనే శక్తిని ఇచ్చాడని చెబుతూ "పొద్దు తిరుగుడు పువ్వు పొద్దున్ ముద్దాడే యుద్ధంలో ఒరిగిన వీరుడిని చూసి తుపాకి ముద్దాడే" అనే పాటను ఆమె ఉదాహరించారు. చదువు, సర్టిఫికెట్ లేకుండా సమాజం కోసం రాజ్యాంగ సూత్రాలతో ముందుకు సాగాలని ఆమె విద్యార్థులను కోరారు. ఇప్పుడు పట్టాల్సింది గన్నులు కాదని, పుస్తకాలు చదవాలన్నారు. ఓయూ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాటల్లో ఉన్న సాహిత్యాన్ని విద్యార్థులు అర్థం చేసుకోవాలని కోరారు. అంబేద్కర్, కాన్షిరాం ఆలోచన విధానాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు గద్దర్ విశేష కృషి చేశారని చెప్పారు.

విమలక్క మాట్లాడుతూ గద్దర్‌ది విస్తృతమైన ప్రజా సాహిత్యమని పేర్కొన్నారు. సదస్సు కన్వీనర్లు డాక్టర్ వేల్పుల కుమార్, నలిగంటి శరత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా సాహిత్యంపై గద్దర్ పాత్ర గురించి విద్యార్థులకు వివరించి వారిని ప్రజా సాహిత్యం కోసం రచనలు చేసే విధంగా ప్రోత్సహించేందుకుగాను ఈ సదస్సు నిర్వహించమని వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రేణుక, కవి, గాయ కులు దరువు ఎల్లన్న, ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, రేలారే గంగ, స్వర్ణ, సురేష్ మహాజన్, రాంబాబు, నిజాం కళాశాల తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ పగడాల నాగేందర్, డాక్టర్ కసప నరేందర్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ రాజారాం నాయక్ పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ముషీరాబాద్, డివిజన్ లోని ఆశీర్వాద్ అపార్ట్మెంట్ వద్ద రూ. 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ నాలాపై సేఫ్టీ ఫెన్సింగ్ పనులను స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రామ్ నగర్ డివిజన్‌లో రూ. నాలుగు లక్షల అంచనా వ్యయంతో రోడ్ ప్యాచ్ వర్క్ పనులను, బాగ్ లింగంపల్లి లోని మదర్ డైరీ పార్క్ రూ. 35 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ రవి చారితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. ముషీరాబాద్ నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదన్నారు. త్వరలోనే పనులు పూర్తయితే సమస్యలు లేని నియోజకవర్గంగా మారుతుందన్నారు. ముషీరాబాద్‌లో బాపిస్ట్ చర్చి ప్రాంతంలో తేలికపాటి వర్షానికి వరద నీరు పూర్తిస్థాయిలో కాలనీని ముంచేసేదని అన్నారు. నాలాపై సేఫ్టీ ఫెన్సింగ్ పనులు చేపట్టడం వల్ల వరద నీటి ప్రవాహాన్ని పూర్తిస్థాయిలో అరికట్టవచ్చని తెలిపారు. రాంనగర్‌లో మదర్ డైరీ పార్క్ లో ఉదయాన్నే వాకింగ్ చేసే వారికి అనుగుణంగా ఉండడానికి ప్రత్యేక వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. చిన్నపిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పరికరాలు సమకూరుస్తున్నామని, పార్కులో బెంచీలు, వీధిలైట్లు, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సర్వాంగ సుందరంగా పార్కును ముస్తాబు చేస్తామని తెలిపారు. త్వరలోనే పనులు పూర్తిచేసి ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, డివిజన్ ప్రెసిడెంట్‌లు నర్సింగ్ ప్రసాద్, మోజస్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి,కార్యదర్శి దామోదర్ రెడ్డి, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మెన్ ముచ్చ కుర్తి ప్రభాకర్,శివాలయం చైర్మన్ శ్రీధర్ చారి,మహంకాళి ఆలయ చైర్మెన్ ఎయిర్‌టెల్ రాజు,దీన్ దయాల్ రెడ్డి, జీహెచ్ఎంసీ అధికారులు డీఈ గీత, ఏఈ మురళి, తదితర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందిస్తాం



- కర్ణాటక ఎమ్మెల్యే రూబీ మనోహరన్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన అవినీతి పాలన నడుస్తుందని దానిని అంతమొందిస్తామని సికింద్రాబాద్ పార్లమెంట్ అబ్జర్వర్, ఎమ్మెల్యే రూబీ మనోహరన్ జీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ నెల 17వ తేదీన మహేశ్వరం మండలం తుక్కుగూడలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ఏడుగురు ముఖ్యమంత్రులు హాజరయ్యే విజయభేరి సభను విజయవంతం చేయాలని బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం రాంనగర్ డివిజన్ రిశాలగడ్డలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సికింద్రాబాద్ పార్లమెంట్ అబ్జర్వర్, ఎమ్మెల్యే రూబీ మనోహరన్ జీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దశాబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చారన్నారు. కేసీఆర్ కో హటావో పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి వెళ్తుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన, అవినీతి పాలన కొనసాగుతుందని విమర్శించారు. కేసీఆర్ నిరంకుశ పాలనను అంతమొందించేలా విస్తృతంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఆర్.కల్పన యాదవ్, వాజీద్ హుస్సేన్, రాంనగర్, గాంధీనగర్, బోలక్ పూర్, కవాడిగూడ డివిజన్ ల అధ్యక్షులు సయ్యద్ జుహెర్ హుస్సేన్, అభిషేక్ కెనడి, జఫిరుద్దీన్ భాస్కర్, బి బ్లాక్ అధ్యక్షులు అంజి యాదవ్, నాయకులు పాశం అనిల్ కుమార్ యాదవ్, నాగభూషణం, మోజస్, కిరణ్, అనసూయ, భారతి బాయి, సయ్యద్ ఇఫామ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



- ప్రొఫెసర్ ఎం. సులోచన

నవతెలంగాణ-అంబర్‌పేట

దేశంలో ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ఎనలేనిదని దుర్గాబాయి దేశముఖ్ నర్సింగ్ కళాశాల చైర్పర్సన్ ప్రొఫెసర్ ఎం. సులోచన అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకుని ఆలిండియా లీనేస్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దుర్గాబాయి దేశముఖ్ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సత్కరించారు. ఆలిండియా లీనేస్ సర్వీస్ ఆర్గనైజేషన్ డిస్ట్రిక్ట్ భాగ్య నగర్ టీఎస్..1 అధ్యక్షురాలు లినేస్ విజేత. బి అధ్యక్షత వహించగా ఏఐఎల్ఎస్ మాజీ అధ్యక్షురాలు లినేస్ టి. స్వర్ణలత, ప్రోగ్రాం చైర్‌పర్సన్ లీనేస్ వి. సురేఖ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును ఉత్తమ మార్గంలో తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని అన్నారు. ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం నుంచి మొదలుకుని ఉన్నత విద్య వరకూ మార్గ నిర్దేశం చేయడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. దేశంలో, సమాజంలో ఇతరులను మంచి వైపు నడిపించే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని కొనియాడారు. లినేస్ ఆర్గనైజేషన్ భాగ్యనగర్ డిస్ట్రిక్ట్ ఉపాధ్యక్షులు ఎ. శైలజారామ్, రెబెకా సుందర్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు సర్కార్ అన్యాయం చేస్తోంది



- ఉద్యోగాలపై అసెంబ్లీలో చేసిన ప్రకటన ఏమైంది

నవతెలంగాణ-ముషీరాబాద్

నిరుద్యోగులకు సర్కారు పథకం ప్రకారం అన్యాయం చేస్తున్నదని ఉద్యోగాల పై అసెంబ్లీలో చేసిన ప్రకటన ఏమైందని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డి ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం బుధవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ 24 గంటల నిరాహార దీక్ష చేపట్టింది ఈ దీక్షలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకటస్వామి, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జ్ మురళీధర్, అగ్ర నాయకులు తరుణ్ చుగ్ ,డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్, చింతల రామచంద్రారెడ్డి ,దుంగ్యాల ప్రదీప్ రావు, బీజేపీ సీనియర్ నేతలతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిస్థాయిలో దగా చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 24 గంటల దీక్ష చేపట్టామని తెలిపారు. తొమ్మిదేండ్లయినా కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. తెలంగాణ కోసం లక్షలాది మంది పోరాటం చేశారని... 1200 మంది బలిదానం చేశారని గుర్తు చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇవ్వకుండా సర్కార్ యువతను మోసం చేస్తోందని మండిపడ్డారు. సర్కార్ చేతగానితనం వల్ల టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకై లక్షల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుంభకోణాలు మీరు చేసి కేసులు తమ మీద పెడతారా అని ప్రశ్నించారు. పేపర్ లీకేజీపై విద్యార్థుల తరఫున పోరాడిన బండి సంజయ్ పై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. పథకం ప్రకారం సర్కార్ నిరుద్యోగులను అన్యాయం చేస్తున్నదన్నారు. హెూంగార్డు రవీందర్‌ది ఆత్మహత్య కాదని... అది బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన హత్య అని ఆరోపించారు. వాటాలిస్తే గానీ ప్రభుత్వం పరిశ్రమలు పెట్టడం లేదన్నారు. నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేశారని విమర్శించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని మోసం చేశారని.. ప్రాజెక్టుల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని అన్నారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించి వెంటనే నిరుద్యోగ భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీ 20 సమ్మిట్ ద్వారా ప్రధాని మోడీ మరిన్ని ఉద్యోగాలు తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారని తెలిపారు.

మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టిద్దాం



- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్
- హైదరాబాద్ జిందాబాద్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన విగ్రహాలనే వాడాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని, పర్యావరణాన్ని కాపాడాలనే సందేశంతో హైదరాబాద్ జిందాబాద్ పోస్టర్ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ చేతుల మీదుగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిందాబాద్ ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చాలని హైదరాబాద్ జిందాబాద్ ఆకాంక్షిస్తున్నదని, అందులో భాగంగా రాబోయే వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు నగరవాసులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని, ప్రతి సంవత్సరం హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ సహకారంతో వేలాది మట్టి గణపతి విగ్రహాలను ఉచిత పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిందాబాద్ ఉపాధ్యక్షులు బీఎన్ సుదర్శన్, పీ. శ్రీనివాసరావు సంయుక్త కార్యదర్శులు ఎం. శ్రీనివాసరావు, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి విమోచన దినం నిర్వహించే హక్కులేదు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం, నిరంకుశ నిజాం పాలనాకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఏమాత్రం పాత్రలేని బీజేపీ తెలంగాణ విమోచన దినం నిర్వహించడం హాస్యాస్పదం అని, విషం, విధ్వంసకర వారసత్వం కలిగి ఉన్న బీజేపీకి తెలంగాణ విమోచన దినం నిర్వహించే హక్కులేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్రకు వ్యతిరేకంగా అబద్ధాలను ప్రచారం చేసేందుకే విమోచన దినం పేరట బీజేపీ సభ నిర్వహించి, దుష్ప్రచారాల సష్టికర్త కేంద్ర మంత్రి అమిత్ షాను పిలుస్తున్నారని, తెలంగాణ చరిత్ర అమిత్ షాకు ఏమి తెలుసునని కేవలం తప్పుదారి పట్టించడం తప్ప అని ఆయన దుయ్యబట్టారు.చరిత్రను వక్రీకరించి కమ్యూనిస్టుల త్యాగాలను తుడిచిపెట్టే ప్రయ త్నాలు చేస్తే ప్రజలు తిరుగబడుతారని హెచ్చరించారు. తీవ్రమైన అన్యాయాలకు వ్యతిరేకంగా రైతాంగ పోరాటాలను తెరపైకి తెచ్చి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసింది సీపీఐ ఒకటేనని, తుపాకులు ఎక్కుపెట్టి రజాకార్లను తరమికొట్టింది కమ్యూనిస్టులేనని అన్నారు. అప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. బ్రిటిష్ పాలకులకు తొత్తులుగా వ్యవహరించి భారత స్వాతంత్ర పోరాటంలో ఏ పాత్రలేని హీనచరిత్ర ఆర్ఎస్ఎస్‌కు ఉందని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశం వెలుపల ఉన్న హైదరాబాద్ రాష్ట్రాన్ని విలీనం చేసేందుకు పోరాడింది సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు మాత్రమేనని గుర్తు చేశారు.

నిజాంకు, భూస్వాములకు, దేశముఖ్ లకు, రజాకార్ లకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరికరిస్తే ప్రజలు చావుదెబ్బ తీస్తారన్నారు. .విమోచన దినం పేరట మత విద్వేషాలను రెచ్చగొడితే ప్రజలు ఊరు కోరని బీజేపీకి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వం కలిగి ఉన్న సీపీఐ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 75వ వార్షికోత్సవం వజ్రోత్సవాలను హైదరాబాద్, నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో వేలాది మందితో సెప్టెంబర్ 17న భారీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు డా.కె.నారాయణ, సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావులతో పాటు ఇతర ముఖ్య నాయకులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు పాల్గొంటారని, ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నరసింహ కోరారు.

'కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి'



- కోఠి మహిళ విశ్వ విద్యాలయం ఆవరణలో అధ్యాపకుల రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల రెగ్యులర్ చేయాలని కోరుతూ బుధవారం కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో కాంట్రాక్టు అధ్యాపకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రెండు వారాలుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం స్పందిం చకపోవడం పై మండిపడ్డారు. జేఎల్. డియల్ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈ రిలే నిరాహారదీక్షలో అధ్యాపకులు డాక్టర్ పి. ఆశ్లేష, డాక్టర్. రాజ్యలక్ష్మి, డాక్టర్ రోహిణి, డాక్టర్ నరసింహారావు'. డాక్టర్. శ్రీరాములు. డాక్టర్ రజని, సుమ, డాక్టర్ దీపిక, డాక్టర్ జ్యోతి, డాక్టర్ భవాని, డాక్టర్. శేఖర్‌రెడ్డి, సనాత్ కుమార్. యాదయ్య పాల్గొన్నారు.

విదేశాలలో విద్యార్థుల ఉన్నత చదువుకు తోడ్పాటు



- అబ్రాడ్ స్టడీ ప్లాన్ కన్సల్టెన్సీ సంస్థ ఎండీ అనిల్ కుమార్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

విదేశాలలో ఉన్నత చదువులు చదువుకుని, ఉన్నత శిఖరాలను అందుకోవాలనుకునే విద్యార్థులకు తమ అబ్రాడ్ స్టడీ ప్లాన్ కన్సల్టెన్సీ తోడ్పాటును అందిస్తుందని సంస్థ ఎండీ అనిల్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యూరప్ దేశాలలో ఉన్నత చదువులతో పాటు జీవితంలో సెటిల్ అవ్వాలనుకున్న నిరుద్యోగ యువతకు జాబ్ పర్మిట్ వీసాను సమకూరుస్తున్నట్టు తెలిపారు.తమ కన్సల్టెన్సీ నుండి విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారితో హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ ను నిర్వహించామని, ఇప్పటి వరకు వారి అబ్రాడ్ స్టడీ ప్లాన్ కన్సల్టెన్సీ ద్వారా 400 మంది విద్యార్థులు ఇటలీ తదితర యూరప్ దేశాలలో చదువుకుని స్థిరపడ్డారని వివరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఫేక్ కన్సల్టెన్సీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి మాటలు నమ్మి అక్కడికి వెళ్లిన తరువాత ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ముందస్తుగా అన్ని వివరాలు తెలుసుకున్న తరువాతే అక్కడికి పంపించాలని విజ్ఞప్తి చేశారు.



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో విద్యానగర్ బీసీ భవన్ లో కృష్ణయ్య చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, భూపేష్ సాగర్, రాజ్ కుమార్, రాజేందర్, పగిళ్ల సతీష్, భాస్కర్ ప్రజాపతి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ - ముషీరాబాద్

ఆశాలకు వేతనం రూ. 18 వేలకు పెంచాలి

- సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆశాలకు వేతనం రూ. 18 వేలకు పెంచి పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ జనరల్ బాడీ సమావేశం బుధవారం ముషీరాబాద్‌లోని గోల్కొండ చౌరస్తా వద్ద సీఐటీయూ నగర కార్యాలయంలో యూనియన్ అధ్యక్షురాలు టి యాదమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎం.వెంకటేష్ హాజరై మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఆశా వర్కర్లకు ఆగస్టు నెల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారని.. వీరంతా మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారని తెలిపారు. గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు, ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు అని అన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలి అని కోరారు. క్వాలిటీతో కూడిన 5 ఏండ్ల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని, ఆశాలకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్‌ను వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం. అనిత, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కోశాధికారి ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.



కంట్రోల్ చేయాలనుకుంటే..?

గతం కంటే సోషల్ మీడియా వాడకం బాగా పెరిగిపోయింది. ముఖ్యంగా యువతపై దీని ప్రభావం ఎక్కువగా ఉంది. సోషల్ మీడియా వాడకాన్ని కంట్రోల్ చేసుకుందామనుకున్నా, ఆచరణలో సాధ్యం కాదు. నిజంగా కంట్రోల్ చేసుకోవాలని భావించే వారికి నిపుణులు కొన్ని చిట్కాలు చెబుతున్నారు.. అవేంటో చూద్దాం...

❍ సోషల్ మీడియా యాప్స్‌ని డిలీట్ చేసేయండి. ముందు పన్నెండు గంటల పాటూ మీ ఫోన్‌లో సోషల్ మీడియాని ఆఫ్ చేసి ప్రయోగం చేసి చూడండి.

❍ సోషల్ మీడియాకి దూరంగా ఉందామన్న ఒక ఫ్రెండ్‌తో కలిపి ఈ డీటాక్స్ ప్రోగ్రాంని మొదలు పెట్టండి. అప్పుడు ఇద్దరూ కలిసి కొన్ని గోల్స్ పెట్టుకుని వాటిని రీచ్ అయ్యేలా ప్లాన్ చేసుకోవచ్చు. ఇలా మరొకరితో కలిసి ప్లాన్ చేసుకున్నప్పుడు ఏ పనైనా చేయడం తేలిక అవుతుంది.

❍ మీరు ఏ సోషల్ మీడియా యాప్స్‌ని ఎక్కువ చూస్తున్నారో ఒక అంచనాకి రండి. ఎంత సమయం వెచ్చిస్తున్నారో లెక్క వేసుకుని, ఆ సమయంలో ఇంకేదైనా క్రియేటివిటీగా చేయవచ్చేమో ఆలోచించండి.

❍ ఫ్యామిలీతో, ఫ్రెండ్స్‌తో మాట్లాడండి. మీ గురించి మీ దగ్గర వారికీ, మిమ్మల్ని ప్రేమించే వారికీ ఎక్కువ తెలుస్తుంది. ఫోన్‌తో మీ రిలేషన్‌షిప్ గురించి వారు ఏమనుకుంటున్నారో ఒకసారి అడగండి. వారితో మీరుండే సమయంలో మీ ఫోన్ వాడకం ఏ విధంగా ఉందో చెప్పగలుగుతారు. దాన్ని బట్టి మీరెలా ఉంటున్నారో తెలుస్తుంది.

❍ ఫోన్‌కి కూడా నిద్ర కావాలి. రాత్రి తొమ్మిది, పది తర్వాత ఫోన్ పక్కన పెట్టండి. చేతికి అందుబాటులో వద్దు. చేతికి అందుబాటులో ఉంటే నిద్ర లేవగానే లేదా నడిరాత్రిలో మెలకువ వచ్చినపుడో ఫోన్‌నే పట్టుకుంటాం. అలా వద్దు. కాస్త దూరంగా పెడితే, మళ్ళీ మర్నాడు పొద్దున్నే ఫోన్ పట్టుకునేది.

❍ ఫోన్‌లో అలారం పెట్టుకోవడం మానేయండి. అందుకు క్లాక్ ఉపయోగించండి. ఫోన్‌లోనే అలారం ఉంటే లేస్తూలేస్తూనే, దాని వాడకంలో పడిపోతాం.

❍ హోం స్క్రీన్ మీద సోషల్ మీడియా యాప్స్ ఉండటం కంటే, ఒక ఫోల్డర్‌లో పెట్టుకుంటే యాక్సెస్ కొంత తగ్గుతుంది.

❍ ప్రశాంతంగా ఉండటం వల్ల ఒత్తిడి తగ్గడం, నిద్ర పట్టడం వంటి వాటితో పాటూ మనసు కూడా ఉత్సాహంగా ఉంటుంది. దానితో పాటు ఏం చేస్తున్నాం, ఎందుకు చేస్తున్నాం అనే అవగాహన కూడా ఉంటుంది. ఈ అవగాహన సోషల్ మీడియా వాడకాన్ని నియంత్రించుకోవడానికి కూడా బాగా ఉపయోగపడుతుంది.

వినాయక చవితి రానుంది... చాలా మంది ఇండ్లలో వినాయకుని ప్రతిష్టించుకుని పూజలు నిర్వహించుకుంటారు. వినాయకునికి ఇష్టమైన ఎన్నో వంటలు సిద్ధం చేస్తుంటారు. అందులో ఉండ్రాళ్లు, కుడుములు, లడ్డూలు, పులిహోర, బూరెలు... ఇలా ఎన్నో వెరైటీలుంటాయి. అయితే ఎప్పటిలా కాకుండా వీటినే కాస్త భిన్నంగా చేసి చూద్దాం...!

వినాయకుని విందు...



పాల వడలు

కావాల్సిన పదార్థాలు : మినపప్పు - రెండు కప్పులు, చిక్కటి పాలు - లీటరు, చక్కెర - రుచికి సరిపడా, యాలకులపొడి- చిటికెడు, వేయించిన బాదం పలుకులు - కొన్ని కిస్మిస్ - ఆరు, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం : మినపప్పును ఆరు నుంచి ఎనిమిది గంటల ముందు నానబెట్టుకోవాలి. తర్వాత గారెల పిండిలా మెత్తగా, గట్టిగా రుబ్బుకుని పక్కన పెట్టుకోవాలి. కడాయిలో సరిపడా నూనె వేసి వేడయ్యాక పిండిని గారెల్లా వేసి వేయించుకుని తీసుకోవాలి. ఇప్పుడు పాలను ఓ గిన్నెలో తీసుకుని పొయ్యి మీద పెట్టాలి. అవి అరలీటరు అయ్యే వరకూ మరిగించి అందులో సరిపడా చక్కెర, యాలకులపొడి వేయాలి. పాలు ఇంకాస్త చిక్కగా అయ్యాక దింపేయాలి. వడల్ని ఓ వెడల్పాటి గిన్నెలోకి తీసుకుని వాటిపై ఈ పాలను పోయాలి. బాదం పలుకులూ, కిస్మిస్‌తో అలంకరించాలి. అంతే పాలవడలు సిద్ధం.



పూర్ణం కుడుములు

కావాల్సిన పదార్థాలు : శెనగపప్పు - ఒకటిన్నర కప్పులు, బెల్లం - రెండు కప్పులు, తాజా కొబ్బరి తురుము - ఐదు చెంచాలు, యాలకుల పొడి - అర చెంచా,

పైపూత కోసం : బియ్యప్పిండి - మూడు కప్పులు, మంచినీళ్లు - తగినన్ని, నెయ్యి - రెండు చెంచాలు, ఉప్పు - చిటికెడు

తయారు చేసే విధానం : ప్రెషర్ కుక్కర్లో శెనగపప్పు వేసి, తగినన్ని నీళ్ల పోసి ఉడికించాలి. తర్వాత నీళ్ల వంపేసి గ్రైండర్‌లో మెత్తగా చేసి పక్కన ఉంచాలి. నాన్‌స్టిక్ పాన్‌లో బెల్లం తురుము వేసి తగినన్ని నీళ్ల పోసి కరిగించి, మరిగించాలి. తర్వాత మెత్తగా మెదిపిన శెనగపప్పు, కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి కలుపుతూ దగ్గరగా అయ్యే వరకూ ఉడికించాలి. ఇప్పుడు ముద్దని గుండ్రని ఉండల్లా చేసి పక్కన ఉంచాలి. బాణలిలో ఉప్పు, సుమారు మూడు కప్పుల నీళ్ల, నెయ్యి వేసి మరిగించి స్టవ్ ఆఫ్ చేయాలి. తర్వాత ఓ గిన్నెలో బియ్యప్పిండి వేసి మరిగించిన నీళ్లను కొంచెం కొంచెంగా పోస్తూ కలపాలి. చల్లారాక పిండి ముద్దను చిన్న ఉండల్లా చేయాలి. ఒక్కో ఉండనీ చిన్నపాటి పూరీలా అరచేతిలో వత్తి, అందులో పూర్ణం ఉండని పెట్టి, మూసేసి నెయ్యి రాసుకుంటూ నున్నని ఉండలా చుట్టాలి. ఇలాగే అన్నీ చేసుకుని నెయ్యి రాసిన ఇడ్లీ ప్లేటుల్లో పెట్టి సుమారు పన్నెండు నిమిషాలు ఉడికించాలి. చల్లారాక తీస్తే పూర్ణం కుడుములు రెడీ.



నిమ్మకాయ, పొడి పులిహోర

కావాల్సిన పదార్థాలు : బాస్మతి బియ్యంతో వండిన అన్నం - కప్పు, క్యారెట్ ముక్కలు- పావు కప్పు, పచ్చి బఠాణీలు - పావు కప్పు, కాబూలీ శెనగలు - పావు కప్పు, కొమ్ము సెనగలు- పావు కప్పు, రాజ్మా - పావు కప్పు, పల్లీలు- పావుకప్పు, పచ్చిమిర్చి- రెండు, నిమ్మకాయ - ఒకటి లేదా మరో అరచెక్క, కరివేపాకు రెబ్బ - ఒకటి, నెయ్యి - చెంచా, నూనె - రెండు చెంచాలు, ఇంగువ - చిటికెడు, పసుపు - పావు చెంచా, ఉప్పు - రుచికి సరిపడా, ఆవాలు - చెంచా.

పొడి కోసం : పల్లీలు - రెండు చెంచాలు, శెనగపప్పు - చెంచా, నువ్వులు - చెంచా, దనియాలు- పావుకప్పు, మెంతులు- పావుచెంచా, ఎండుమిర్చి - మూడు.

తయారు చేసే విధానం : ముందు పొడి కోసం తీసుకున్న పదార్థాలను నూనె లేకుండా వేయించుకోవాలి. వేడి చల్లారాక పొడిలా చేసుకుని పెట్టుకోవాలి. క్యారెట్ ముక్కలూ, బఠాణీలను మరీ మెత్తగా కాకుండా ఉడికించుకోవాలి. ముందు రోజు రాత్రి నానబెట్టుకున్న పల్లీలూ, శెనగలూ, రాజ్మాని కూడా ఉప్పు వేసుకుని ఉడికించుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె, నెయ్యి వేసి వేడయ్యాక ఆవాలు వేయించాలి. అందులో పచ్చిమిర్చి, శెనగలు, పల్లీలు, రాజ్మా కూడా వేసి వేయించుకోవాలి. రెండు మూడు నిమిషాల తర్వాత పసుపు, ఇంగువా, కరివేపాకు వేసి వేయించి స్టవ్ ఆఫ్ చేయాలి. ఇందులో ముందుగా చేసుకున్న పొడి, తగినంత ఉప్పు వేసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్నీ, నిమ్మరసాన్నీ అన్నంలో వేసుకుని కలుపుకుంటే సరి.

మోదక్

కావాల్సిన పదార్థాలు : బియ్యప్పిండి - కప్పు (బియ్యాన్ని గంట ముందు నాన బెట్టి తర్వాత ఆరబెట్టి పొడిలా చేసుకోవాలి), బెల్లం తురుము - కప్పు, తాజా కొబ్బరి తురుము - కప్పు, వేయించిన గసగసాలు - మూడు చెంచాలు, నెయ్యి - రెండు చెంచాలు, ఉప్పు - చిటికెడు, యాలకుల పొడి - అరచెంచా

తయారు చేసే విధానం : అడుగు మందంగా ఉన్న కడాయిలో కప్పు నీళ్ల తీసుకుని పొయ్యి మీద పెట్టాలి. నిమిషం తర్వాత ఉప్పు వేయాలి. నీళ్ల మరుగుతున్నప్పుడు మంట తగ్గించి బియ్యప్పిండి వేసేయాలి. ఉండలు కట్టకుండా కలుపుతూ ఉంటే రెండు నిమిషాలకు అది దగ్గరకు అవుతుంది. అప్పుడు దింపేసి మూత పెట్టేయాలి. ఇప్పుడు మరో గిన్నెలో పావుకప్పు నీళ్ళు బెల్లం తీసుకుని స్టవ్ మీద పెట్టాలి. అది కరిగి పాకంలా అవుతున్నప్పుడు కొబ్బరి తురుము, వేయించిన గసగసాలు, యాలకుల పొడి వేసి కలపాలి. మూడు నిమిషాల తర్వాత మిశ్రమం దగ్గరికొస్తుంది. అప్పుడు దింపేయాలి. చేతికి కొద్దిగా నెయ్యి రాసుకుని బియ్యప్పిండిని తీసుకుని చిన్న చపాతీల్లా చేత్తోనే వత్తుకోవాలి. అందులో కొద్దిగా బెల్లం, కొబ్బరి మిశ్రమాన్ని ఉంచి, మోదక్‌ల షేప్‌లో వచ్చేలా చేసుకోవాలి. మొత్తం పిండిని ఇలా చేసుకున్నాక, అన్నిటినీ ఒక గిన్నెలోకి తీసుకుని, పది నిమిషాలు ఆవిరి మీద ఉడికించాలి. అంతే మోదక్‌లు రెడీ.



రవ్వ బూరె

కావాల్సిన పదార్థాలు : బొంబాయి రవ్వ - కప్పు, కొబ్బరి తురుము - కప్పు, చక్కెర లేదా బెల్లం తురుము - అరకప్పు, యాలకులు - నాలుగు, ఉప్పు - చిటికెడు, నూనె - వేయించడానికి సరిపడా, నెయ్యి - కొద్దిగా

తయారు చేసే విధానం : నాన్‌స్టిక్ పాన్‌లో కొబ్బరి తురుము, చక్కెర లేదా బెల్లం తురుము, యాలకుల పొడి వేసి కలిపి తిప్పుతూ పది, పదిహేను నిమిషాలు వేయించాలి. ప్రెషర్ పాన్‌లో మంచినీళ్ల పోసి చిటికెడు ఉప్పు, చెంచా చక్కెర వేసి మరిగించాలి. మరుగుతుండగా రవ్వ వేసి తిప్పుతూ ఉండలు కట్టకుండా రెండు నిమిషాలు ఉడికించి, దించి పక్కన ఉంచాలి. చల్లారాక చేతులకు నెయ్యి రాసుకుని రవ్వ మిశ్రమాన్ని గుండ్రని ఉండలుగా చేయాలి. ఒక్కో ఉండనీ చిన్న పూరీలా వత్తి, అందులో కొబ్బరి మిశ్రమం పెట్టి, చేత్తోనే మళ్లీ బూరెల్లా వత్తాలి. కడాయిలో నూనె వేసి వేడయ్యాక ఈ బూరెలను వేసి, సిమ్‌లో వేయించి తీయాలి.



సగ్గుబియ్యం లడ్డు

కావాల్సిన పదార్థాలు : సగ్గుబియ్యం - కప్పు, ఎండుకొబ్బరి తురుము - ముప్పావు కప్పు, పంచదార - ముప్పావు కప్పు, నెయ్యి - ఆరు చెంచాలు, జీడిపప్పు : పది, యాలకులు -ఐదు, జాజికాయ పొడి - పావు చెంచా

తయారు చేసే విధానం : కడాయిలో సగ్గుబియ్యం వేసి సిమ్‌లో వేయించాలి. అవి కాస్త ఉబ్బి, లేత గోధుమ రంగులోకి మారి, కరకరలాడేలా వరకు అరగంట సమయం పడుతుంది. చల్లారాక వీటిని మిక్సీలో వేసి మెత్తని పొడిలా చేయాలి. మరో కడాయిలో కొబ్బరి తురుము కూడా వేసి రెండు మూడు నిమిషాలు వేయించాలి. అందులోనే సగ్గుబియ్యం పొడి, చక్కెర వేసి కలిపి ఓ నిమిషం పక్కన ఉంచాలి. తర్వాత నెయ్యి కరిగించి పోసి, వేయించిన జీడిపప్పు ముక్కలు, యాలకుల పొడి, జాజికాయ పొడి కూడా వేసి కలుపుకోవాలి. మిశ్రమం గోరువెచ్చగా ఉండగానే లడ్డూల్లా చుట్టాలి.



అది ఎర్రజెండా వారసత్వం

(మొదటిపేజీ తరువాయి)

వ్యతిరేకంగా పాలన సాగిస్తోందన్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టడానికే సెప్టెంబర్17 పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా మత కల్లోలాలు సృష్టించి మళ్ళీ అధికారంలోకి రావడానికి బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. తెలంగాణలో విష బీజాలు నాటడానికి బీజేపీ కుట్రలు చేస్తోందని, ఈ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రం రాష్ట్రాలకు హక్కులు లేకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి బీజేపీ ప్రయత్నం చేస్తుంటే అడ్డుకోవడానికే దేశంలో ప్రతిపక్షాలు ఏకమయ్యాయని చెప్పారు. సమస్యలపై జీ-20లో అసలు చర్చ జరగలేదని, అది కేవలం మోడీ ఆర్భాటం అన్నారు. జీ-20కి రూ.4000 కోట్ల ఖర్చు అవసరమా అని ప్రశ్నించారు. సనాతన ధర్మం అంటే కుల వ్యవస్థ అన్నారు. దేశంలో కుల వ్యవస్థ లేదంటే ఎవరూ నమ్మరన్నారు. ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఎందుకు సీక్రెట్‌గా జరపాలని ప్రశ్నించారు. దేశం పేరు మార్చాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఇండియా పేరుతో ప్రతిపక్షాలు ఏకం కావడంతో.. బీజేపీ నేతలకు ఓడిపోతామనే భయం పట్టుకుని దేశం పేరు మార్చడానికి యత్నిస్తున్నారని విమర్శించారు. 2024 ఎన్నికలకు ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. జమిలి ఎన్నికలు అత్యంత ప్రమాదకరం అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నర్సింహారావు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో సంబంధం లేని వారు చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. ఈ రైతాంగ పోరాటంలో పాల్గొనని కాంగ్రెస్, బీజేపీ విలీనం, విమోచన పేరుతో సెప్టెంబర్17న సభలు నిర్వహిస్తున్నాయని విమర్శించారు. ఈ సాయుధ పోరాటం కమ్యూనిస్టులవన్నీ ఆ వారసత్వాన్ని కొనసాగించాలని అన్నారు. దేశాన్ని హిందూ రాజ్యంగా మార్చడానికి గతంలో వాజ్‌పేయి ప్రయత్నం చేసినట్టు గుర్తు చేశారు. అయితే పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాలు అప్పట్లో వ్యతిరేకించినట్టు చెప్పారు. అప్పట్లో బీజేపీని అస్థిత్వం లేకుండా చేయాలని నితీశ్ కుమార్ ప్రయత్నం చేశారన్నారు. దేశాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పీఎస్ఎన్ మూర్తి, వివిధ కంపెనీల కార్మికులు, ఈసీఐఎల్, ఎన్ఎఫ్‌సీ రిటైర్డ్ ఎంప్లాయిస్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియంతృత్వం ప్రబలుతుంది

(మొదటిపేజీ తరువాయి)

సానుకూలతలు ఉన్నందునే జమిలి ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రతిపాదిస్తున్నారు. అయితే వీరు కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి ఉంటుంది.

చట్టసభను ముందుగానే రద్దు చేస్తే ?

జమిలి ఎన్నికలు నిర్వహించినప్పటికీ ఏదైనా కారణంతో లోక్‌సభనో, రాష్ట్రాల శాసనసభలనో ముందుగానే రద్దు చేస్తే అప్పుడు పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఐదు సంవత్సరాల కాలపరిమితి ముగియకుండానే సభను మధ్యలోనే రద్దు చేసి, మిగిలిన కాలం కోసం మళ్లీ ఎన్నికలు జరిపితే దానికయ్యే వ్యయం మాటేమిటి? ఖర్చును తగ్గించవచ్చునన్న వాదనలో పస ఏముంటుంది? కాలపరిమితి ముగియని ప్రభుత్వాను జమిలి కోసం రద్దుచేయటం సాధ్యమవుతంది? చాలీచాలని మెజారిటీతో ఏర్పడిన ప్రభుత్వాలు చట్టసభల విశ్వాసం కోల్పోయినా సుస్థిరత, జమిలి పేరుతో అలాగేకొనసాగిస్తారా? అలా చేస్తే అది ప్రజాతీర్పుకు విఘాతం కాదా? దీనికి మన రాజ్యాంగ నియమాలు అనుమతిస్తాయా? అన్నవి కేవలం ప్రశ్నలే కాదు, ప్రజాస్వామ్యానికి సవాళ్ళు.

అవినీతికి బాట

జమిలి ఎన్నికలు నిర్వహిస్తున్న నార్వేలో అనేక సందర్భాలలో మైనారిటీ ప్రభుత్వాలు ఏర్పడడం, దేశంలో అస్థిర రాజకీయాలు కొనసాగడం, ఫలితంగా అభివృద్ధి కుంటుపడడం, అవినీతి వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మైనారిటీ ప్రభుత్వాల పాలనలో పార్టీ ఫిరాయింపులకు, అవినీతికి ఎక్కువ ఆస్కారం ఉంటుందన్నది మనకు అనుభవమే. దేశాన్ని పాలించే పార్టీకి చాలినంత మెజారిటీ లేకపోయినా సభను రద్దు చేయకుండా 'సుస్థిరత' పేరుతో అలాగే కొనసాగిస్తే అది అవినీతికి బాట వేయడమే అవుతుందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

ఫెడరల్ వ్యవస్థ పైనా ప్రభావం

జమిలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతాయి. లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రాంతీయ, జాతీయ అంశాలు కలగాపులగమై ఓటింగ్‌పై ప్రభావం పడుతుంది. రాష్ట్ర స్థాయి సమస్యలు మరుగునపడే ప్రమాదం ఉంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్న పార్టీకే రాష్ట్రాలలో కూడా 77% అవకాశాలు ఉంటాయని 2015లో జరిగిన ఓ సర్వే తేల్చింది.

తెలంగాణపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్

(మొదటిపేజీ తరువాయి)

నటరాజన్‌ను పార్టీ నియమించింది. ఎక్కడ ఏ సమస్య వచ్చినా స్థానిక నేతలతో సమన్వయం చేసుకుంటూ దాన్ని పరిష్కరిస్తున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

దూకుడు...దూకుడే

ఎన్నికలు ముంచుకొస్తున్న కొద్ది కాంగ్రెస్ మరింత దూకుడు పెంచుతోంది. ప్రజల్లోకి మరింతగా చొచ్చుకుపోయేందుకు కార్యాచరణ రూపొందించింది. కర్నాటక ఎన్నికల తరహాలోనే టీపీసీసీకి మార్గనిర్దేశం చేసేందుకు అధిష్టానం ఇక్కడే తిష్ట వేసింది. ప్రతి సమావేశంలోనూ పాల్గొని అగ్రనేతలు దిశా నిర్దేశం చేస్తున్నారు. క్షేత్రస్థాయి పర్యవేక్షణలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు. పరిస్థితులను చక్కదిద్దుతున్నారు. అభిప్రాయ భేదాలు బహిర్గతం కాకుండా కట్టుదిట్టం చేస్తున్నారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలపై అధిష్టానం నిఘా పెట్టారు. పార్టీలో కోవర్టులను సైతం తోవకు తెచ్చినట్టు పార్టీ వర్గాలు అంటున్నాయి. పార్టీని అంతర్గతంగా బలోపేతం చేస్తూనే...క్రియశీలక నాయకులను గుర్తించి వారిని అనేక కమిటీల్లో నియమిన్నారు. అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఎవరికైతే టికెట్ రాదో వారిని బుజ్జగిస్తున్నారు. ఈ విధంగా నాయకుల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ...ఎక్కడిక్కడే సర్దుబాటు చేస్తున్నారు.

17న ఎన్నికల శంఖారావం

మరోవైపు సీడబ్ల్యూసీ సమావేశాలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర కాంగ్రెస్...దాన్ని ఎన్నికల ప్రచారాస్త్రంగా మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నది. ఈనెల 17న నిర్వహించబోయే విజయభేరి సభను విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీకి ఊపు తెచ్చేలా ప్రయత్నిస్తున్నారు. సభకు భారీ జనసమీకరణ చేపట్టడం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ఇక తిరుగులేదనే సంకేతాలు ఇచ్చేందుకు నాయకత్వం ప్రయత్నిస్తున్నది. మరోవైపు మ్యానిఫెస్టో కమిటీ, కమ్యూనికేషన్ కమిటీ, శిక్షణ తరగతుల కమిటీ, బీసీ డిక్లరేషన్ కమిటీ...ఇలా రకరకాల కమిటీ సమావేశాలతో గాంధీభవన్ బిజీబిజీగా మారింది. మ్యానిఫెస్టో కమిటీ కీలకంగా మారబోతున్నది. విజయభేరి సభలో సోనియాగాంధీ ఇచ్చే ఐదు హామీలపై సుదీర్ఘ మంతనాలు జరుపుతున్నారు. అందులో మహిళా, రైతు, యువత, సంక్షేమం (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ), అసైన్డ్ భూములపై కీలక హామీలు ఉండనున్నాయి. కర్నాటక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే అమలు చేస్తున్న కాంగ్రెస్...ఇక్కడ కూడా అదే మాదిరిగా హామీలిచ్చి అమలయ్యేలా రాహుల్‌గాంధీ భరోసా కల్పించనున్నారు.

వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ, అభ్యర్థుల ఎంపికలోనూ ఆచీతూచీ వ్యవహరిస్తున్నట్టు తెలిసింది. కర్నాటకలో ఓ నియోజకవర్గం నుంచి సిద్దారామయ్య గెలిచే అవకాశం లేదంటూ అధిష్టానం ఆయన్ను వేరే నియోజకవర్గానికి మార్చింది. అదే తరహాలో ఇప్పుడు మన రాష్ట్రంలో కూడా అధిష్టానం చేపట్టిన సర్వేల ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేసే సూచనలు కనిపిస్తున్నాయి. సర్వేల్లో ఫలానా నేత అక్కడ ఓడిపోతారనే సంకేతాలు ఉంటే, ఆయన స్థానంలో మరో అభ్యర్థిని ఖరారు చేసేలా అధిష్టానం ప్లాన్ బీ రెడీ చేసింది.

ఎట్టకేలకు ఎజెండా!

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. పార్లమెంట్ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా 2021లోనే పలు కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. మళ్లీ పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ఇదే అంశంపై చర్చిస్తారని ప్రభుత్వం ప్రకటన చెబుతోందని, మూడేండ్లలో ఒకే సందర్భాన్ని రెండుసార్లు చర్చించడంలోనే అంతర్యమేమిటో ప్రభుత్వానికే తెలియాలని విమర్శించారు. లేదంటే ఇది మరో రాజకీయ వ్యూహమా? అనేది అనుమానంగా ఉందని అందోళన వక్తం చేశారు. ఇటీవల ప్రతిపక్షం కూడా ప్రత్యేక సెషన్ కోసం తన ఎజెండాను ప్రకటించిన సంగతి తెలిసిందే. సోనియాగాంధీ ప్రభుత్వానికి జారీ చేసిన లేఖలో 9 అంశాలను ప్రస్తావించారు. వీటిలో అదానీ కేసులో జేపీసీ డిమాండ్ కూడా ఉంది. దీంతో పాటు పలు అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయడానికి ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి.

18 తరువాతే కస్టడీ పిటిషన్‌పై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జస్టిస్ కె శ్రీనివాస్‌రెడ్డి విచారణ జరిపారు. విచారణ ప్రారంభంలోనే తాను గతంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా చేశానని, అప్పుడు చంద్రబాబుకు వ్యతిరేకంగా దాఖలైన కేసుల్లో వాదనలు వినిపించానని, ఇప్పుడు ఈ కేసు విచారణపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే (నాట్ బిఫోర్ మీ) చెప్పాలని న్యాయమూర్తి కోరారు. పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు తమకు అభ్యంతరం లేదని పిటిషనరు తరపున న్యాయవాది, ప్రభుత్వ న్యాయవాది చెప్పడంతో విచారణ చేపట్టారు. తొలుత సీఐడీ తరపున అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కల్పించుకుని కౌంటర్ పిటిషన్ దాఖలు చేసేందుకు వారం రోజులపాటు గడువు కావాలని కోరడంతో అందుకు న్యాయమూర్తి అనుమతించారు. వెంటనే చంద్రబాబు తరపు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కల్పించుకుని, చంద్రబాబును ఏసీబీ కోర్టు ఈ నెల 10న రిమాండ్ ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ నేపథ్యంలో చంద్రబాబును విచారించేందుకు ఐదు రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్ దాఖలు చేసిందని గుర్తు చేశారు. కింది కోర్టులో విచారణ కొనసాగితే పిటిషనర్‌కు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎసిబి కోర్టులోని కస్టడీ పిటిషన్‌పై విచారణను నిలిపేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఇందుకు అనుమతిస్తూ న్యాయమూర్తి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేశారు.

రాజకీయ కక్షతో కేసులో ఇరికించారు : లూథ్రా

అంతకుముందు చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదిస్తూ రాజకీయ కక్షతో తప్పుడు కేసు పెట్టినట్టు చెప్పారు. 'పబ్లిక్ సర్వెంట్‌పై కేసు నమోదు/విచారణ చేయాలంటే అవినీతి నిరోధక చట్టం (సవరణ)లోని సెక్షన్ 17ఏ ప్రకారం గవర్నర్ (కాంపిటెంట్ అథారిటీ) అనుమతిని విధిగా తీసుకోవాలన్న నిబంధనను సీఐడీ ఉల్లంఘించింది. 17ఏ సెక్షన్ 2018 జులై 26న అమల్లోకి వచ్చింది. ఆ తర్వాత 2021లో సుప్రీంకోర్టు కాంపిటెంట్ అథారిటీ నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తీర్పు చెప్పింది. ఈ కేసులో చంద్రబాబు విషయంలో సీఐడీ.. గవర్నర్ అనుమతి తీసుకోలేదు. ఒక్కసారిగా చంద్రబాబును నిందితుడిగా చేర్చి అరెస్టు చేయడం చట్ట వ్యతిరేకం. ఎసిబి కోర్టు రిమాండ్‌కు పంపడం కూడా చెల్లదు. కేసు నమోదు, సిఐడి దర్యాప్తు, ఎసిబి కోర్టు ఉత్తర్వులను రద్దు చేయాలి. రిమాండ్ ఉత్తర్వులు చట్ట వ్యతిరేకం. వాస్తవానికి ఈ కేసు ఎంపి, ఎమ్మెల్యేలపై కేసులను విచారించే ప్రత్యేక కోర్టు పరిధిలోకి వస్తుంది. 2021 డిసెంబరు 9న నమోదు చేసిన ఈ కేసులో 22 నెలలు గడిచాక తీరుబడిగా కావాలనే చంద్రబాబును అందులో చేర్చుతున్నారు. తదుపరి చర్యలను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలి' అని అంతకుముందు లూథ్రా వాదించారు.

మరో కేసులో నోటీసులు

అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ డిజైన్ల మార్పు పేరుతో జరిగిన భూదందాపై సీఐడీ 2022లో నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ ఈ నెల 19కి వాయిదా పడింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కె శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నాలుక కోస్తా... కండ్లు పీకేస్తా...

(మొదటిపేజీ తరువాయి)

పీకేయాలి' అని ఆయన చెప్పుకొచ్చారు. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడే వారికి దేశాన్ని పాలించే అర్హత లేదని కూడా అన్నారు. అల్లాఉద్దీన్ ఖిల్జీ, ఔరంగజేబు వంటి పాలకులు సనాతన ధర్మాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నించారని, అయితే మన పూర్వీకులు ఆ ప్రయత్నాలను అడ్డుకొని భారతీయ సంస్కృతిని పరిరక్షించారని షెకావత్ చెప్పారు. సనాతన ధర్మంపై దాడి చేసిన వారిని సహించబోమని, వారిని తరిమేస్తామని మహారాజా సూరజ్‌మాల్, వీర దుర్గాదాస్, మహారాణా ప్రతాప్ వంటి వారిపై ప్రతినబూని చాటిచెప్పాలని కోరారు.

రేపే టెట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్ష జరగనుంది. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు సర్వంసిద్ధం చేశారు. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



టెట్‌కు 4,78,055 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. వారికోసం రాష్ట్రవ్యాప్తంగా 2,052 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. ఇందులో పేపర్-1కు 2,69,557 మంది దరఖాస్తు చేస్తే వారికోసం 1,139 పరీక్షా కేంద్రాలు, పేపర్-2కు 2,08,498 మంది దరఖాస్తు చేయగా, వారి కోసం 913 పరీక్షా కేంద్రాలున్నాయని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 రాతపరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తామని వివరించారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం 2,052 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 2,052 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 22,572 మంది ఇన్విజిలేటర్లు, 10,260 మంది హాల్ సూపరింటెండెంట్లను నియమించామని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు, డీఈవోలు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడం కోసం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాల ఏర్పాటు, అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా వంటి చర్యలు తీసుకున్నారని వివరించారు. వైద్యారోగ్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎంలను మెడికల్ కిట్లతో అందుబాటులో ఉంచిందని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాలున్న ప్రాంతాలకు అభ్యర్థులు సకాలంలో వెళ్లేందుకు ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుందని వివరించారు. పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి పరిశీలకులను నియమించామని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. రెండు బ్లాక్ బాల్‌పాయింట్ పెన్నులు, హాల్‌టికెట్ వెంటతెచ్చుకోవాలని కోరారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, బ్యాగులను అనుమతించబోమని స్పష్టం చేశారు.

ఆ విద్యాసంస్థలకు నేడు, రేపు సెలవు

టెట్ పరీక్షా కేంద్రాలున్న పాఠశాలలు, కాలేజీలకు గురు, శుక్రవారం రెండురోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. టెట్ నిర్వహించే విద్యాసంస్థలకు రెండురోజులు సెలవులిస్తున్నట్టు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. అయితే గురువారం మధ్యాహ్నం, శుక్రవారం రెండు పూటలా సెలవులుంటాయని స్పష్టం చేశారు. టెట్ నిర్వహించే జూనియర్ కాలేజీలకు గురు, శుక్రవారాల్లో సెలవులుంటాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే గురువారం మధ్యాహ్నం, శుక్రవారం రెండుపూటలా సెలవులుంటాయని పేర్కొన్నారు.

టెట్ పరీక్ష వివరాలు

టెట్ నిర్వహణ తేదీ		దరఖాస్తులు	పరీక్షా కేంద్రాలు
2023, సెప్టెంబర్ 15	పేపర్-1	2,69,557	1,139
	పేపర్-2	2,08,498	913
మొత్తం		4,78,055	2,052



భారత్‌తో ఫైనల్లో తలపడేదెవరో..?



పాకిస్తాన్, శ్రీలంక జట్లకు కీలకం
గెలిచిన జట్టుకు ఫైనల్ బెర్త్

కొలంబో: ఆసియాకప్ క్రికెట్ పోటీలు చివరి దశకు చేరుకున్నాయి. మరో రెండు సూపర్-4 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉండగా.. పాకిస్తాన్-శ్రీలంక జట్ల మధ్య గురువారం జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టి నెలకొంది. ఫైనల్లో భారత్‌తో తలపడే జట్టేదో పాకిస్తాన్, శ్రీలంక జట్ల మధ్య జరిగే మ్యాచ్‌తో తేలిపోనుంది. ఈ రెండు జట్లు సూపర్-4లో బంగ్లాదేశ్‌పై నెగ్గి, భారత్ చేతిలో ఓటమిపాలయ్యాయి. పాకిస్తాన్ జట్టు ఏకంగా 228పరుగుల తేడాతో ఓటమిపాలైతే.. శ్రీలంక జట్టు 41పరుగుల తేడాతో ఓడింది. ఇక బంగ్లాదేశ్‌పై శ్రీలంక జట్టు 21పరుగుల తేడాతో నెగ్గితే.. పాకిస్తాన్ జట్టు బంగ్లా నిర్దేశించిన 192పరుగుల లక్ష్యాన్ని 3వికెట్లు కోల్పోయి ఛేదించింది.

సూపర్-4 దశలో ఒక్కో జట్టు.. మిగతా వాటితో మూడేసి మ్యాచ్‌లు ఆడతాయి. ఇందులో టాప్-2లో నిలిచిన జట్లు ఫైనల్ చేరుకుంటాయి. సూపర్-4లో రెండేసి మ్యాచ్‌లు ముగిసిన తర్వాత భారతజట్టు 4పాయింట్ల(+2.69 నెట్‌రన్‌రేట్)తో అగ్రస్థానంలో నిలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఫైనల్‌కు చేరుకుంది. ఇక శ్రీలంక, పాకిస్తాన్ జట్లు రెండేసి మ్యాచ్‌లు ఆడగా.. ఒక్కో మ్యాచ్‌లో ఓడి.. పాయింట్ల పట్టికలో రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నాయి. పాకిస్తాన్.. భారత్‌పై 228పరుగుల భారీ తేడాతో ఓడిపోవడంతో నెట్‌రన్‌రేట్‌పై ప్రభావం పడి.. మూడో స్థానంలో ఉంది. పాకిస్తాన్-శ్రీలంక జట్ల మధ్య జరిగే మ్యాచ్ విజేత సమీకరణాలతో నిమిత్తం లేకుండా నేరుగా భారత్‌తో ఫైనల్‌లో తలపడనుంది. ఇక బంగ్లాదేశ్ ఇప్పటికే రెండింటిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. సెప్టెంబర్ 15న భారత్, బంగ్లా మధ్య జరిగే మ్యాచ్ నామమాత్రమే.

వర్షంతో మ్యాచ్ రద్దయితే..



పాక్-శ్రీలంక జట్ల మధ్య కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరిగే మ్యాచ్ వర్షంతో రద్దయితే ఇరుజట్లకు ఒక్కో పాయింట్ దక్కనున్నాయి. దీంతో పాకిస్తాన్ కంటే మెరుగైన రన్‌రేట్ కలిగి ఉన్న శ్రీలంక జట్టు ఫైనల్‌కు చేరనుంది. ఎందుకంటే మ్యాచ్ రద్దయితే ఇరుజట్లకు చెరో పాయింట్ లభిస్తే.. 3 పాయింట్లతో ఇరుజట్లు సమానంగా ఉన్నా శ్రీలంక(-0.20), పాకిస్తాన్(-1.89) నెట్ రన్‌రేట్‌తో 2, 3 స్థానాల్లో ఉన్నాయి. అప్పుడు మెరుగైన రన్‌రేట్ కలిగిన శ్రీలంక రెండో స్థానంలో నిలిచి ఫైనల్ చేరుకుంటుంది. మ్యాచ్ జరిగి తప్పక విజయం సాధిస్తేనే పాకిస్తాన్ ఫైనల్‌కు చేరుతుంది. వర్షంతో మ్యాచ్ నిలిస్తే మాత్రం పాక్ ఫైనల్ ఆశలకు ఎదురు దెబ్బ తగిలినట్లే. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌కు రిజర్వ్‌డేను ప్రకటించిన ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసిసి).. ఈ మ్యాచ్‌కు కూడా రిజర్వు డేను ప్రకటించాలని మాజీ క్రికెటర్లు వాదిస్తున్నారు.

శుభ్‌మన్ @ 2

ఐసిసి వన్డే ర్యాంకింగ్స్ విడుదల



దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు ముగ్గురు టాప్-10లో చోటు దక్కించుకున్నారు. టీమిండియా ఓపెనర్ శుభ్‌మన్ గిల్‌తోపాటు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టాప్-10లో నిలిచారు. శుభ్‌మన్ గిల్ 759 రేటింగ్ పాయింట్లతో కెరీర్ బెస్ట్ రెండో స్థానంలో నిలువగా.. ఆసియా కప్‌లో పాకిస్తాన్‌పై అజేయ సెంచరీతో రాణించిన విరాట్ కోహ్లీ 715 రేటింగ్ పాయింట్లతో రెండు స్థానాలు మెరుగుపరుచుకొని ఎనిమిదో స్థానంలో నిలిచాడు. ఆసియాకప్‌లో మూడు అర్ధ సెంచరీలు చేసిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 707 పాయింట్లతో రెండు స్థానాలు ఎగబాకి తొమ్మిదో స్థానం నిలిచాడు. 2019లో తొలిసారి భారత ఆటగాళ్లు ముగ్గురు టాప్-10లో చోటు దక్కించుకోగా.. మళ్లీ ఇన్నాళ్లకు మరోసారి ముగ్గురు టాప్-10లో నిలవడం విశేషం. 2019లో శిఖర్ ధావన్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టాప్-10లో నిలిచారు. ఇక పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ అజామ్ 863 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. ఇమామ్ ఉల్ హక్(735పాయింట్లు) ఒక స్థానం పడిపోయి ఐదో స్థానంలో, ఫకార్ జమాన్(705పాయింట్లు) మూడు స్థానాలు కోల్పోయి పదో స్థానానికి పడిపోయారు.

అనిల్ కుంబ్లే రికార్డు బద్ధలు కొట్టిన కుల్‌దీప్

ఆసియా కప్‌లో భాగంగా మంగళవారం శ్రీలంకతో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో టీమిండియా లెగ్‌స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లు పడగొట్టి వన్డేల్లో 150 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. అంతేకాదు భారత్ తరఫున వేగంగా 150 వికెట్లు పడగొట్టిన తొలి స్పిన్నర్‌గా రికార్డు నెలకొల్పాడు. కుల్దీప్ యాదవ్ 88 మ్యాచ్‌ల్లో ఈ రికార్డు అందుకున్నాడు. దీంతో అనిల్ కుంబ్లే పేర (106 మ్యాచుల్లో 150వికెట్లు) ఉన్న రికార్డు బద్ధలైంది.



నవీనుల్ హక్‌కు చోటు

వన్డే ప్రపంచ కప్‌కు ఆఫ్ఘన్ జట్టు ఇదే!

కాబూల్: భారత్ వేదికగా జరగనున్న ఐసిసి వన్డే ప్రపంచకప్‌కు ఆఫ్ఘనిస్తాన్ జట్టును ఆ దేశ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. హష్మతుల్లా షాహిదీ కెప్టెన్‌గా ఎంపికవ్వగా.. పేసర్ నవీనుల్ హక్‌కు రెండేళ్ల తర్వాత ఆఫ్ఘన్ జట్టులో చోటు దక్కింది. ఇక ఆసియా కప్‌లో రాణించిన గుల్బాదిన్ నైబ్‌కు ప్రపంచ కప్ జట్టులో చోటు దక్కలేదు. మాజీ కెప్టెన్ కరీం జనత్, షరాఫుద్దీన్ అష్రఫ్, సులిమాన్ సఫీలకు కూడా నిరాశే ఎదురైంది. ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు తన తొలి మ్యాచ్ అక్టోబర్ 7న బంగ్లాదేశ్‌తో ఆడనుంది.

జట్టు: హష్మతుల్లా(కెప్టెన్), గుర్బాజ్, జద్రాన్, రియాజ్ హసన్, రహ్మత్ షా, నజీబుల్లా జద్రాన్, మహ్మద్ నబీ, ఇక్రమ్ అలీఖిల్, అజ్మతుల్లా ఒమర్జాయ్, రషీద్ ఖాన్, ముజిబుర్, నూర్ అహ్మద్, ఫజల్ హక్వీన్, ఫజల్ ఫారూఖీ.

రెండోరౌండ్‌కు తానీషా, పొన్నప్ప

• హాంకాంగ్ ఓపెన్



కౌలూన్(హాంకాంగ్): హాంకాంగ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల డబుల్స్‌లో తానీషా క్రాస్టో, అశ్విని పొన్నప్ప జోడీ రెండోరౌండ్‌కు దూసుకెళ్లగా మిగిలిన షట్లర్లందరూ పరాజయాన్ని చవిచూశారు. బుధవారం జరిగిన మహిళల డబుల్స్ తొలిరౌండ్ పోటీలో భారత జంట 21-19, 21-19తో చైనీస్ తైపీకి చెందిన లీ-టెంగ్‌లను చిత్తుచేశారు. ఇక పురుషుల డబుల్స్‌లో కృష్ణప్రసాద్ గరగ-విష్ణువర్ధన్ జోడీ 15-21, 15-21తో కో-సంగ్, షిన్ బెక్(కొరియా) చేతిలో వరుససెట్లలో ఓడారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో బి.సుమిత్-అశ్విని పొన్నప్ప జంట 16-21, 21-16, 18-21తో అమెరికాకు చెందిన ఛెన్-టంగ్, టో-ఇ-వుయ్ చేతిలో పోరాడి ఓడగా.. మహిళల సింగిల్స్‌లో మాల్విక బన్సోద్ 14-21, 12-21తో జంగ్-యి-మన్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రియాంశురాజ్‌వత్ 13-21, 14-21తో జపాన్‌కు చెందిన సునేయమా చేతిలో, మహిళల సింగిల్స్‌లో ఆకర్షీ కశ్యప్ 18-21, 10-21తో వున్నే-లీ(జర్మనీ) చేతిలో, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-సిక్కిరెడ్డి జోడీ 19-21, 10-21తో సింగపూర్ జంట చేతిలో పరాజయాన్ని చవిచూశారు. ఇక పురుషుల సింగిల్స్‌లో స్టార్ షట్లర్ లక్ష్యసేన్ గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలిగాడు.

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

- కేంద్రాల తాళాలు పగలగొట్టిన అధికారులపై చర్యలకు డిమాండ్
- రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మె • ఐసీడీఎస్ కార్యాలయాల ముట్టడి



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు



హైదరాబాద్‌లో

నవతెలంగాణ- విలేకరులు

అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ (టీచర్స్) అండ్ హెల్పర్స్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగవ్వాడీల సమ్మె శిబిరాన్ని చెరుపల్లి సీతారాములు సందర్శించి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగనవాడీ ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్నా వారికి చట్టబద్ధ సౌకర్యాలు లేవన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని తెలిపారు. ఇటీవల మంత్రి సత్యవతి రాథోడ్ అంగన్వాడీల సమస్యలు పరిష్కారిస్తామని హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయడం లేదన్నారు. అందువల్లే అంగన్‌వాడీలు సమ్మెలోకి వెళ్లారని చెప్పారు. ఇప్పటికైనా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్, ఈఎస్ఐ బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. పని భారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. సమ్మె చేస్తున్న సందర్భంలో అంగన్‌వాడీల సెంటర్ల తాళాలు పగలగొట్టిన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో సమ్మెకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పళ్ళ దేవేందర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు నాగమణి, కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. ఖమ్మం జిల్లా కల్లూరులో అంగన్‌వాడీల దీక్ష శిబిరాన్ని సీపీఐ(ఎం), ఏఐటీయూసీ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయం నుంచి సీడీపీవో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ధర్నా చేశారు. అనంతరం సీడీపీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పాల్గొన్నారు. దుమ్ముగూడెం, చర్లలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం అధికారికి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని గోల్కొండ క్రాస్ రోడ్ నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్ వరకు అంగన్వాడీ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్‌ల కోసం పోరాడుతుంటే అధికారులు వేధింపులకు పాల్పడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మేడిపల్లి మండల తహసీల్దారు కార్యాలయం వద్ద సమ్మెకు సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి ఆర్.కిషన్ మద్దతు ప్రకటించారు. ఘట్కేసర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మెకు సీఐటీయూ నాయకులు సంఘీభావం తెలిపారు.

నవచిత్రం



భయపెడుతూనే నవ్వించే చంద్రముఖి 2

రాఘవ లారెన్స్ హీరోగా, కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ మూవీ 'చంద్రముఖి 2'. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న ఈ చిత్రాన్ని డైరెక్టర్ పి.వాసు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా మూవీగా ఈనెల 28న విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని రాధాకృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ ఉప్పుటూరి, వెంకట రత్నం శాఖమూరి రిలీజ్ చేస్తున్నారు. తాజాగా చిత్రం నుంచి 'తొరి బొరి..' అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటను భువనచంద్ర రాయగా, అరుణ్ కౌండిన్య, అమల చెంబోలు ఆలపించారు. కీరవాణి వినసొంపైన బాణీ అందరినీ మెప్పిస్తోంది. ఈ పాటలో రాఘవ లారెన్స్, వడివేలు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు.

అష్టదిగ్బంధనం అయితే..?



విషిక, సూర్య

ఎం.కె.ఎ.కె.ఎ ఫిలిం ప్రొడక్షన్ సమర్పణలో బాబా పి.ఆర్. దర్శకత్వంలో మనోజ్‌కుమార్ అగర్వాల్ నిర్మించిన చిత్రం 'అష్టదిగ్బంధనం'. సూర్య, విషిక జంటగా నటించిన ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్ ఈవెంట్ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 'బేబి' దర్శకుడు సాయి రాజేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ట్రైలర్‌ను లాంచ్ చేసి, ఈ సినిమా ఈనెల 22న విడుదల కానుందని ప్రకటించారు.

ఈ సందర్భంగా నిర్మాత మనోజ్‌కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, 'దర్శకుడు బాబా పి.ఆర్ ఈ కథ చెప్పగానే నాకు ఆసక్తికరంగా అనిపించింది. మంచి యాక్షన్, క్రైమ్ థ్రిల్లర్. బాబా కథ చెప్పిన దానికన్నా అద్భుతంగా తీశారు' అని తెలిపారు. 'దర్శకుడిగా నా మొదటి సినిమా 'సైదులు'. ఇది నా రెండో చిత్రం. ప్రేక్షకుణ్ణి ప్రతి సీన్ థ్రిల్‌కు గురి చేస్తుంది. స్క్రీన్‌ప్లే బెస్ట్ సినిమా. ఇందులోని క్యారెక్టర్‌లు సెల్ఫిష్‌నెస్‌తో ఒకరినొకరు అష్టదిగ్బంధనం చేసుకోవాలని చూస్తుంటాయి' అని దర్శకుడు బాబా పి.ఆర్. అన్నారు.

అదృష్టంగా భావిస్తున్నా..



గోల్డీ నిస్సీ

రవితేజ ప్రొడక్షన్ బ్యానర్ ఆర్‌టి టీమ్‌వర్క్స్‌లో రాబోతున్న కాన్సెప్ట్ బేస్డ్ చిత్రం 'ఛాంగురే బంగారురాజా'. సతీష్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మించారు. కార్తీక్ రత్నం, గోల్డీ నిస్సీ జంటగా నటించారు. వినాయక చవితి సందర్భంగా ఈనెల 15న ఈ సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో హీరోయిన్ గోల్డీ నిస్సీ మీడియాతో ముచ్చటించింది. 'నేను తెలుగమ్మాయిని. కొన్ని షార్ట్ ఫిలిమ్స్ చేశాను. ఇది నా ఫస్ట్ బిగ్ సినిమా. ఇందులో నా పాత్ర పేరు మంగరత్నం. కానిస్టేబుల్. కొంచెం గ్రే షేడ్ ఉంటుంది. నన్ను బంగార్రాజు ఇష్టపడతాడు. మా లవ్ ట్రాక్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది.రవితేజ నిర్మాణంలో నా తొలి సినిమా చేయడం అదృష్టం. దర్శకుడు సతీష్ రాసిన స్క్రిప్ట్ చాలా బాగుంది' అని గోల్డీ నిస్సీ చెప్పింది.

భిన్న పాయింట్‌తో అతిథి



వేణు తొట్టెంపూడి, అవంతిక మిశ్రా లీడ్ రోల్స్‌లో నటించిన వెబ్ సిరీస్ 'అతిథి'. దీన్ని రాండమ్ ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై దర్శకుడు భరత్ వైజీ రూపొందించారు. దర్శకుడు ప్రవీణ్ సత్తారు షో రన్నర్‌గా వ్యవహరించారు. డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఈ నెల 19 నుంచి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా దర్శకుడు వైజీ భరత్ మాట్లాడుతూ, 'నేను ఈ కథ చెప్పింది ఫస్ట్ వేణుగారికే. ఆయన ఒక కొత్త యాక్టర్‌లా ఈ వెబ్ సిరీస్ చేశారు. ఇందులో హర్రర్, థ్రిల్లర్ అంశాలుంటాయి. ప్రతి ఏపిసోడ్ ట్విస్టులతో సాగుతుంది. ఫ్యామిలీ అంతా చూసే వెబ్ సిరీస్ ఇది' అని చెప్పారు. 'ఈ వెబ్ సిరీస్ ఇంత బాగా వచ్చిందంటే ఆ క్రెడిట్ డైరెక్టర్ భరత్‌కు ఇస్తాను. భూమ్మీద మనమంతా అతిథులమే. కొద్ది కాలం ఉండి వెళ్లిపోతాం. మీ ఇంట్లోకి ఈ నెల 19న అతిథులుగా రాబోతున్నాం. ప్రవీణ్ సత్తారుకి థ్యాంక్స్. డైరెక్టర్ భరత్ ఈ సిరీస్‌ను చాలా గ్రిప్పింగ్‌గా తీశారు.ఒక్క ఎపిసోడ్ మిస్సయినా ట్విస్ట్ మిస్సవుతారు' అని హీరో వేణు తొట్టెంపూడి అన్నారు.

మెప్పించే న్యూ ఏజ్ లవ్‌స్టోరీ



రాజా విక్రమ్

రాజా విక్రమ్ ప్రధాన పాత్రలో భరత్ నరేన్ దర్శకత్వంలో శ్రీ అక్కియన్ ఆర్ట్స్ బ్యానర్ పై శ్రీధర్ మరిసా నిర్మించిన చిత్రం 'దిల్ సే'. న్యూ ఏజ్ లవ్ స్టోరీగా రూపొందిన ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది.

డైరెక్టర్ బాబీ కొల్లి ఈ చిత్ర ట్రైలర్‌ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా బావుంది. అందరికీ థ్రిల్ సర్‌ప్రైజ్ ఇవ్వాలనే కన్విక్షన్‌తో ఈ ట్రైలర్‌లో ఉన్న అమ్మాయి ఎవరో చెప్పలేదు. అదే ఈ సినిమాకి ప్రత్యేకతని తీసుకొచ్చింది' అని తెలిపారు. 'ఇది నా మొదటి ప్రాజెక్ట్. నా పాత్రను దర్శకుడు చాలా అద్భుతంగా రాశారు. ఈనెల 16న ఈటీలో ఇది స్ట్రీమింగ్ అవుతుంది' అని రాజా విక్రమ్ అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ,'ఇందులో మాస్క్ వేసుకున్న అమ్మాయి ఎవరనేది ఏదో ఒక రోజు అందరికీ తెలుస్తుంది. మా సొంత బ్రదర్ ఈ సినిమాని నిర్మించారు' అని చెప్పారు.

నా కెరీర్‌లో గర్వంగా చెప్పుకునే సినిమా



ఛోటా.కె.నాయుడు

విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందుతున్న న్యూ ఏజ్ పొలిటికల్ థ్రిల్లర్ 'పెదకాపు-1'.

ద్వారకా క్రియేషన్స్‌పై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఈనెల 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ నేపథ్యంలో దీనికి డివోపీగా చేసిన ఛోటా కె. నాయుడు విలేకరులతో మాట్లాడుతూ, 'తన సినిమాల్లానే దర్శకుడు శ్రీకాంత్ చాలా కూల్‌గా ఉంటారు. అయితే నారప్పతో ఆయనలో ఒక కొత్త ట్రాన్స్‌ఫర్మేషన్ వచ్చింది. ఈ కథ చెప్పినప్పుడు కూడా ఇప్పుడు ట్రైలర్‌లో ఏది చూశామో అంత ఇంటెన్స్‌గా చెప్పారు. ఈ సినిమాతో తను నటన కూడా మొదలుపెట్టారు. ఈ కథ కొత్త ప్యాటర్న్, కొత్త కలర్స్, మేకింగ్‌ని డిమాండ్ చేసింది. ఇది నాకు సవాల్‌గా అనిపించింది. ట్రైలర్ విజువల్‌గా చాలా ఇంపాక్ట్‌గా ఉండటానికి కారణం దర్శకుడే. దర్శకుడి హెల్ప్‌తోనే ఇలాంటి అవుట్‌పుట్ వస్తుంది. హీరో ఎలా ఉండాలో కెమెరామెన్‌గా నాకొక విజన్ ఉంటుంది. విరాట్ కొత్తవాడు అనే ఫీలింగ్ రాలేదు. ఈ కథని 1983లో ఎన్టీఆర్ పార్టీ పెట్టినపుడు మొదలైన ఇన్సిడెంట్‌తో రాసుకున్నాడు. మిక్కీ ఇచ్చిన నేపథ్యంలో సంగీతం నన్ను సర్‌ప్రైజ్ చేసింది. అలాగే హీరోయిన్ ప్రగతి కూడా టెర్రిఫిక్‌గా పెర్ఫార్మ్ చేసింది. నా కెరీర్‌లోనే గర్వంగా చెప్పుకునే సినిమా ఇది' అని అన్నారు.

థ్రిల్ చేసే తంతిరం



ప్రియాంక శర్మ, శ్రీకాంత్ గుర్రం

హర్రర్ అంశాలతో కూడిన కుటుంబ కథ చిత్రంగా, భార్య భర్తల మధ్య ఒక ఆత్మ ప్రవేశిస్తే వారి దాంపత్య జీవితం ఎలా అనేది ఒక అందమైన ప్రేమకథతో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ 'తంతిరం'.

థ్రిల్లింగ్ కాన్సెప్టుతో నవతరం నటీనటులతో తీసిన ఈ సినిమాని సినిమా బండి బ్యానర్ పె శ్రీకాంత్ కంద్రగుల నిర్మించారు. తాజాగా విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వస్తోంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ,'థియేటర్లలో ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే సినిమా ఇది' అని చెప్పారు. 'నా లైఫ్‌లో ఇది చాలా పెద్ద మూవీ అవుతుంది. మిమ్మలి ఈ సినిమా కచ్చితంగా భయపెడుతుంది' అని నాయిక ప్రియాంక శర్మ అన్నారు. హీరో శ్రీకాంత్ గుర్రం మాట్లాడుతూ,' ఈ సినిమా ప్రతి ఒక్కరికీ గుర్తుండిపోతుంది' అని తెలిపారు. నిర్మాత శ్రీకాంత్ కంద్రగుల మాట్లాడుతూ,సినిమా కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. హీరో శ్రీకాంత్ పేరు అందరికి వినిపించే పేరు అవుతుంది. నేను చాలా సినిమాలను ఓవర్సీస్ రిలీజ్ చేశాను. ఈ మూవీ పాన్ ఇండియా మూవీ. ఈ నెల 22న ఈ సినిమాని విడుదల చేస్తున్నాం' అని తెలిపారు.

ఏమా అందం..



విక్రాంత్, రుక్సార్ ధిల్లాన్

విక్రాంత్, మెహరీన్ పిర్జాదా, రుక్సార్ ధిల్లాన్ హీరో, హీరోయిన్స్‌గా భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న మూవీ 'స్పార్క్'. ఇందులో హీరోగా నటించడంతో పాటు విక్రాంత్ కథ, స్క్రీన్ ప్లే అందించారు. డైరెక్షన్ కూడా చేశారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్ హై బడ్జెట్, టెక్నికల్ వాల్యూస్‌తో ప్రొడ్యూస్ చేసింది.

సైకలాజికల్ థ్రిల్లర్ సినిమాగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. బుధవారం ఈ సినిమాలోని మొదటి పాట 'ఏమా అందం'ను విశాఖలోని ఓ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో విడుదల చేశారు. అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించిన ఈ పాటను సిద్ శ్రీరామ్ ఆలపించారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ శరవేగంగా జరుగుతోంది. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా నవంబర్ 17న విడుదల కానుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

కేరళలో 'నిపా' కలకలం

- కోజికోడ్‌లో వైరస్ ఇన్ఫెక్షన్ నిర్ధారణ
- రాష్ట్ర ప్రభుత్వం అలర్ట్.. పొరుగు జిల్లాల్లో అప్రమత్తం

కోజికోడ్ : కేరళలో నిపా వైరస్ ఆందోళన కలిగిస్తున్నది. కోజికోడ్‌లో నిపా వైరస్ ఇన్‌ఫెక్షన్ నిర్ధారణ కావడంతో రాష్ట్ర సర్కారు అప్రమత్తమైంది. కోజికోడ్ పొరుగు జిల్లాలైన కన్నూర్, వయనాడ్, మలప్పురం జిల్లాలకు కేరళ ఆరోగ్య శాఖ హెచ్చరికలు జారీ చేసింది. కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ మాట్లాడుతూ.. ఆరోగ్య శాఖ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్)ని సంప్రదించిందనీ, ఒక ప్రయివేటు ఆస్పత్రిలో చేరిన నిపా రోగుల చికిత్స కోసం మోనోక్లోనల్ యాంటీబాడీస్ లభ్యతపై హామీ ఇచ్చిందని తెలిపారు. కోజికోడ్‌లో జ్వరం కారణంగా ఇద్దరు మృతి చెందారు. దీంతో ఆరోగ్య శాఖ ఇప్పటికే అలర్ట్ ప్రకటించింది. ఇది నిపా అని నిర్ధారించడానికి నమూనాలను పూణే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. నిపా వైరస్ విషయంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం తగిన చర్యలను తీసుకుంటున్నాయి. రక్షణ కార్యకలాపాలను ముందుగానే ప్రారంభించామనీ, ఆ ప్రాంతంలో కాంటాక్ట్ ట్రేసింగ్, నిఘా కార్యకలాపాలు కూడా కొనసాగుతున్నాయని ఆరోగ్య మంత్రి తెలియజేశారు. పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవడానికి మంత్రి వీణా జార్జ్ గత రాత్రి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా యంత్రాంగంతో కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ఆరోగ్య మంత్రి, ప్రజాపనుల శాఖ మంత్రి మహమ్మద్ రియాస్ మంగళవారం ముందుగానే కోజికోడ్ చేరుకున్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, బాధిత ప్రాంతాల ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, ఇతర అధికారులతో మంత్రులు అత్యవసర సమావేశం జరిపారు.ఇటు జిల్లాలో నిపా కంట్రోల్ రూమ్ ప్రారంభించబడింది. మంత్రి వీణా జార్జ్ కోజికోడ్ మెడికల్ కాలేజీని కూడా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రోగుల సంరక్షణ కోసం పీపీఈ కిట్లు, ఎన్95 మాస్క్‌లు, వైద్య సిబ్బందికి ఇతర రక్షణ పరికరాలు అందుబాటులో ఉండేలా మంత్రి హామీ ఇచ్చారు. ఆస్పత్రుల్లో తగిన సంఖ్యలో సిబ్బంది, మందులు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు.కేరళలో సంభవించిన రెండు అసహజ మరణాలు నిపా వైరస్ కారణంగానే సంభవించాయని కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవ్య ధృవీకరించడంతో కేంద్రం మంగళవారం ఆరోగ్య నిపుణుల బృందాన్ని కేరళకు తరలించింది.గతంలో కేరళలో 2018లో కోజికోడ్, మలప్పురం జిల్లాల్లో నిపా వైరస్ వ్యాప్తి చెందగా, తర్వాత 2021లో కోజికోడ్‌లో నిపా వైరస్ కేసు నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకారం.. నిపా వైరస్ ఒక రకమైన గబ్బిలాల వల్ల వస్తుంది. ఇది మానవులకు, జంతువులకు ప్రాణాంతకం. ఈ నిపా వైరస్ శ్వాసకోశ అనారోగ్యంతో పాటు, జ్వరం, కండరాల నొప్పి, తలనొప్పి, తల తిరగడం, వికారం వంటి సమస్యలను కలిగిస్తుంది.

అనంత్‌నాగ్‌లో ఉగ్రదాడి

- ముగ్గురు భద్రతా సిబ్బంది మృతి
- ఇద్దరు ఉగ్రవాదులు హతం

శ్రీనగర్: జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. అనంత్‌నాగ్ జిల్లాలో భద్రతాదళాలపై కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఒక ఆర్మీ కర్నల్, మేజర్‌తోపాటు, జమ్మూ పోలీస్‌కు చెందిన డీఎస్పీ స్థాయి అధికారి ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అనంత్‌నాగ్ జిల్లాలోని కోకర్‌నాగ్ ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో ఉగ్రవాదులు ఈ భీకర దాడులకు తెగబడ్డారు. దీంతో భద్రతా సిబ్బంది కూడా ఎదురు కాల్పులు ప్రారంభించారు. బుధవారం సాయంత్రానికి కూడా కాల్పులు కొనసాగుతున్నాయి.

అనంత్‌నాగ్ జిల్లాలో అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు దాక్కున్నారనే సమాచారంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. వారిని పట్టుకునేందుకు మంగళవారం రాత్రి ప్రత్యేక ఆపరేషన్ చేపట్టాయి. బుధవారం ఉదయం వరకు ఆపరేషన్ చేపట్టాయి. ఆ సమయంలో భద్రతా దళాలపై ఉగ్రమూకలు దాడులకు తెగబడటంతో పోలీసులు కూడా ఎదురుదాడి జరిపారు. కమాండింగ్ ఆఫీసర్, డీఎస్పీ నేతత్వంలో భారీ ఎన్‌కౌంటర్ కొనసాగింది. అయితే ఈ ఘటనలో రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్‌కు (19ఆర్ఆర్) చెందిన కమాండింగ్ అధికారి మన్‌ప్రీత్ సింగ్, ఆర్మీ మేజర్ మనోజ్ ఆశిష్ ధోన్‌చక్, జమ్ముకాశ్మీర్ పోలీసుకు చెందిన డీఎస్పీ స్థాయి అధికారి హుమన్యూన్ ముజాహిల్ భట్ తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని రక్షించేందుకు అదనపు బలగాలు ప్రయత్నించినప్పటికీ.. ఉగ్రవాదులు నుంచి తీవ్ర స్థాయిలో కాల్పులు కొనసాగడంతో వారిని తరలించడం సాధ్యం కాలేదు. దీంతో ముగ్గురు అధికారులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఇద్దరు ఉగ్రవాదులు కూడా హతమైనట్లు తెలిపారు.



వియత్నాంలో ఘోరం

- అగ్ని ప్రమాదంలో 56 మంది మృతి

హనోయ్ : వియత్నాం రాజధాని హనోయ్‌లో 9 అంతస్తుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 56మంది మరణించారు. వీరిలో నలుగురు చిన్నారులు వున్నారు. మరో 37మంది గాయపడ్డారని ప్రభుత్వ మీడియా తెలిపింది. మృతి చెందిన వారిలో 39మందిని గుర్తించినట్లు ప్రభుత్వ వార్తా సంస్థ వియత్నాం న్యూస్ బుధవారం సాయంత్రం తెలిపింది. గాయపడిన వారిని, మరణించిన వారిని వేర్వేరు ఆస్పత్రులకు తీసుకెళ్లడంతో మృతుల సంఖ్య స్పష్టం కాలేదు. అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. ఆ భవనానికి ఎమర్జన్సీ మార్గం లేదు. దాంతో ఆ భవనంలో చిక్కుకున్నవారు బయటపడడం చాలా కష్టమైంది. ఉదయానికి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకురాగలిగారు.

5000 దాటిన మృతులు

- గల్లంతైన వారు పది వేల పైనే
- వరద బీభత్సంతో అతలాకుతలమైన లిబియా

ట్రిపోలీ : లిబియాలో భారీ వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సంలో చనిపోయిన వారి సంఖ్య ఐదు వేలు దాటింది. మరో పది వేల మందికి పైగా ప్రజల ఆచూకీ తెలియడం లేదు. వర్షాల కారణంగా రెండు ఆనకట్టలు కూలిపోయాయి. తూర్పు ప్రాంతంలోని డెర్నా నగరం నీట మునిగింది. పట్టణంలోని నాలుగో వంతు ప్రాంతం కనుమరుగైపోయిందని సీఎన్ఎన్ వార్తాసంస్థ తెలిపింది. అల్‌మర్జ్, సుసాహ్, షాహత్, అల్ బేడా నగరాలలో కూడా భారీగా ప్రాణనష్టం జరిగింది. ఇరవై వేల మందికి పైగా ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారు. సుమారు 90 వేల జనాభా కలిగిన డెర్నా నగరానికి దారితీసే రహదారులన్నీ వరదల కారణంగా దెబ్బతినడంతో సహాయ బృందాలు చేరుకోవడం కష్టమవుతోంది. రాజకీయ విభజనల కారణంగా 2014లో లిబియా రెండుగా చీలిపోయింది. అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వం ట్రిపోలీలో ఉండగా, డెర్నా సహా తూర్పు ప్రాంతం మరో అధికార వ్యవస్థ అధీనంలో ఉంది. దీంతో ఆ ప్రాంతంలో మౌలిక వసతులు సరిగా లేవు. ఆర్థిక అసమానతలు, పర్యావరణ అసమతుల్యతతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పర్వత ప్రాంతం నుండి డెర్నా నగరం మీదుగా ప్రవహించే వాడీ డెర్నా నదిలో అనేక భవనాలు కొట్టుకుపోతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్నాయి. శిథిలాల కింద పడి ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను వెలికితీసేందుకు సహాయ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. అంత్యక్రియల కోసం స్మశానవాటికలకు చేరుకుంటున్న మృతదేహాల సంఖ్యకు లెక్కే లేదు. మరోవైపు ఆస్పత్రులలోని మార్చురీలన్నీ మృతదేహాలతో నిండిపోయాయి. తగిన స్థలం లేకపోవడంతో కొన్ని మృతదేహాలను ఆరుబయట గోడల పక్కనే ఉంచారు. అత్యవసర సర్వీసులేవీ పనిచేయడం లేదని ప్రజలు వాపోతున్నారు. కాగా లిబియాకు మానవతా సాయం అందించేందుకు ఈజిప్ట్, తునీసియా, అల్జీరియా, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ముందుకు వచ్చాయి. తాము కూడా సహాయ కార్యక్రమాలలో పాలుపంచుకుంటామని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ చెప్పారు.

ఆధిపత్యవాదంపై పోరులో రష్యాకు పూర్తి మద్దతు

- కిమ్ ఉద్ఘాటన
- రష్యన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం వద్ద ఇరువురు నేతల భేటీ
- ద్వైపాక్షిక సంబంధాలు, సహకారంతో సహా పలు అంశాలపై చర్చ



మాస్కో: అమెరికా, దాని మిత్రపక్షాల ఆధిపత్యవాదానికి వ్యతిరేకంగా రష్యా సల్పుతున్న పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ బుధవారం ఉద్ఘాటించారు. కిమ్ విదేశీ పర్యటనలు జరపడం చాలా అరుదు. రష్యాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే తన పర్యటన ఉద్దేశమని కిమ్ తెలిపారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కలసి ఆయన రష్యన్ సుదూర తూర్పు ప్రాంతమైన అమూర్‌లోని రష్యన్ అంతరిక్ష రాకెట్ ప్రయోగ కేంద్రం (సోయజ్-2)ను సందర్శించారు. అనంతరం ఈ ఇరువురు నేతలు తమ ప్రతినిధి బృందాలతో కలసి గంటకు పైగా చర్చలు జరిపారు. ఆ తరువాత పుతిన్, కిమ్ ముఖాముఖి సమావేశం జరిగింది.. ఉభయ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదల, సహకారం, ఆర్థిక, వాణిజ్య సంబంధాలు, సాంస్కృతిక మార్పిడి, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై ఈ ఇరువరు నేతలు చర్చించినట్లు రష్యన్ అధ్యక్ష భవన ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. ఆధిపత్య శక్తులు సాగిస్తున్న దాడుల నుంచి తన దేశ సార్వభౌమత్వాన్ని, భద్రతను పరిరక్షించుకోవడం కోసం రష్యా పోరాడుతోందని ఉక్రెయిన్ యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకుని కిమ్ వ్యాఖ్యానించారు. తనను రష్యా పర్యటనకు ఆహ్వానించి నందుకుగాను పుతిన్‌కు తన తరఫున, తన దేశం తరఫున కిమ్ కృతజ్ఞతలు తెలియజేశారు. రష్యాతో మైత్రీబంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు తాము అత్యంత ప్రాధాన్యతనిస్తామని కిమ్ తెలిపారు. అంతరిక్ష పరిశ్రమ రంగంలో రష్యా సహకారాన్ని ఉత్తర కొరియా నేత కోరారు. కిమ్ రష్యా పర్యటనకు బయల్దేరడానికి ముందు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఒక ప్రకటన చేస్తూ రష్యాకు ఉత్తర కొరియా ఆయుధాలు సరఫరా చేస్తే సహించేది లేదని హూంకరించారు. ఆ వెంటనే ఆయుధాలు అమ్ముకోవడానికే కిమ్ పర్యటన ఉద్దేశించబడిందని పాశ్చాత్య మీడియా ప్రచారం అందుకుంది. దక్షిణ కొరియాతో సంధి కుదిరి 70 ఏళ్లు అయిన సందర్భంగా ప్యాంగ్యాంగ్‌లో మొన్న జులైలో జరిగిన కార్యక్రమానికి రష్యన్ రక్షణ మంత్రి సెర్గీ షోయిగు హాజరయ్యారు.

ఇయూ విస్తరణ అవశ్యం !

- ప్రధాన విధాన సమీక్ష అవశ్యమన్న ఈయూ చీఫ్

బ్రస్సెల్స్ : రాబోయే కాలంలో యురోపియన్ యూనియన్ విస్తరించాల్సిన అవసరం, అవకాశం వుందని ఈయూ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఉర్సులా వాన్‌డెర్ లేయన్ అన్నారు. 30కి పైగా సభ్య దేశాలతో ఇయు ఇంకా ఎదగాలని, అందుకు సన్నద్ధం కావాలని అన్నారు. ఇయులో చేరేందుకు ఉక్రెయిన్, మాల్దోవా, ఇంకా పశ్చిమ బాల్కన్స్‌లోని కొన్ని దేశాలు వరుసలో వేచి చూస్తున్నాయి. 27దేశాలతో ప్రపంచంలోనే అతిపెద్ద వాణిజ్య బ్లాక్‌గా ఇయు వున్నప్పటికీ కొన్ని నిర్ణయాలు తీసుకోవడంలో ముఖ్యంగా ఏకాభిప్రాయం అవసరమైన వాటిల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సర్వ సాధారణంగా విదేశాంగ విధానం, వలసల నిర్ణయాలు వంటి వాటికి వ్యతిరేకంగా పోలెండ్, హంగరీ వంటి దేశాలు ఓటు వేస్తుండడంతో తరచుగా ఇయు నుండి ఆగ్రహావేశాలను ఎదుర్కొంటున్నాయి. పశ్చిమ బాల్కన్స్‌లో రష్యా ప్రభావం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతన్నా ఇయులోకి ద్వారాలు మాత్రం తెరిచే వున్నాయి. కొన్ని దేశాలైతే సంవత్సరాల తరబడి వేచి చూస్తున్నాయి. 'మన యూనియన్‌ను సంపూర్ణం చేయడంపై కసరత్తును పూర్తి చేయాలని చరిత్ర చెబుతోంది." అని వాన్‌డెర్ లేయన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్‌లో ఆయన ఇయు ఎంపీలతో మాట్లాడారు. ఆర్థికం, ఇంధనం, వ్యవసాయం లేదా వలసలు వంటి రంగాల్లో కమిషన్ విధానపరమైన సమీక్ష జరుపుతుందని చెప్పారు. ఒక వేళ విస్తరణ జరిగిన పక్షంలో విధానపరంగా తీసుకోవాల్సిన మార్పులు, చేర్పులు ఏమిటన్నవాటిని పరిశీలిస్తుందన్నారు. యురోపియన్ యూనియన్, పార్లమెంట్, కమిషన్ ఎలా పనిచేస్తున్నాయో సమీక్షించాలనుకుంటున్నామని చెప్పారు. అలాగే మన బడ్జెట్ భవితవ్యంపై కూడా చర్చించాల్సిన అవసరం వుందన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంతమంతా దాని ప్రభావం వ్యాప్తి చెందుతున్న వేళ సభ్యత్వమనేది చాలా కీలకంగా మారిందని యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు చార్లెస్ మైఖేల్ వ్యాఖ్యానించారు.

పోలీసుల 'మీడియా' సమావేశాలపై.. 3నెలల్లోపు 'మాన్యువల్' రూపొందించండి

- కేంద్రానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : క్రిమినల్ కేసుల దర్యాప్తు సమయంలో పోలీసులు ఏర్పాటు చేసే మీడియా సమావేశాల విషయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పక్షపాతంతో కూడిన రిపోర్టింగ్ వల్ల నిందితుడు నేరం చేశాడనే అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడింది. అందుకే క్రిమినల్ కేసులకు విషయంలో పోలీసులు మీడియాకు వెల్లడించే సమయంలో అనుసరించాల్సిన నిబంధనలపై సమగ్ర గైడ్‌లైన్స్ (మాన్యువల్) మూడు నెలల్లోగా రూపొందించాలని కేంద్ర హోం మంత్రిత్వశాఖను సుప్రీం కోర్టు ఆదేశించింది. దీని రూపకల్పనపై అన్ని రాష్ట్రాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)లు నెల రోజుల్లో సూచనలు చేయాలని, అటు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సి) అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కూడా సుప్రీంకోర్టు సూచించింది.క్రిమినల్ కేసులు దర్యాప్తు జరుగుతోన్న సమయంలో పోలీసులు అనుసరిస్తోన్న విధివిధానాలకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సమయంలో ధర్మాసనం పలు ప్రశ్నలను లేవనెత్తింది. ఎన్‌కౌంటర్ల విషయంలో 'పీయూసీఎల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర' కేసులో (2014నాటి తీర్పులో) స్పష్టత వచ్చినప్పటికీ.. మీడియా సమావేశాలపై మాత్రం స్పష్టత రాలేదు. ఇదే విషయాన్ని సుప్రీం ధర్మాసనం తాజాగా ప్రస్తావించింది.ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టింగ్ విస్తరణ, ప్రాధాన్యత పెరుగుతోన్న క్రమంలో ఈ అంశం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని ధర్మాసనం పేర్కొంది. ముఖ్యంగా ప్రజాప్రయోజనాల విషయంలో ఇందులో ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పింది. దర్యాప్తు విషయాలు ప్రజలు తెలుసుకునే హక్కు, పోలీసులు వెల్లడించే అంశాలు దర్యాప్తుపై ప్రభావం, నిందితుల గోప్యత.. ఇలా మొత్తంగా న్యాయవ్యవస్థపై ప్రభావం వంటి అంశాలతో ముడిపడి ఉందని తెలిపింది.కొన్ని సంవత్సరాలుగా క్రిమినల్ కేసుల్లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టింగ్ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో.. గతంలో రూపొందించిన (2010లో) నిబంధనలను అప్‌డేట్ చేయాల్సిన అవసరం ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

మీడియాకు వెల్లడించే సమాచారం.. పరిస్థితులకు అనుగుణంగా నిర్దిష్టంగా ఉండాలని, బాధితుల వయసు, జెండర్‌తోపాటు నిందితుల గోప్యతను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఇదే సమయంలో పోలీసులు వెల్లడించే సమాచారం 'మీడియా ట్రయల్స్'కు దారితీయకుండా ఉండాలని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ జనవరి రెండో వారానికి వాయిదా వేసింది.

మహిళలకు ప్రాథమిక ఆదాయ పథకం

- 15న ప్రారంభించనున్న తమిళనాడు ప్రభుత్వం
- కోటి మందికి పైగా మహిళలకు లబ్ధి

చెన్నై : మహిళలకు ఆర్థిక చేయూతనందించే పథకానికి తమిళనాడు సర్కారు సిద్ధమైంది. కలైంజర్ ఉరిమై తొగై (మహిళల ప్రాథమిక ఆదాయం) పథకాన్ని ప్రభుత్వం తీసుకురానున్నది. ఈ పథకాన్ని ఈనెల 15న తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే వ్యవస్థాపకుడు సి.ఎన్ అన్నాదురై జయంతి రోజున ఆ రాష్ట్ర సీఎం ఎం.కె స్టాలిన్ ప్రారంభించనున్నారు. దీని ద్వారా అర్హులైన 1.06 కోట్ల మంది మహిళలకు నెలకు రూ.1000 చొప్పున ప్రభుత్వం అందించనున్నది. ఈ పథకం పేదరికాన్ని నిర్మూలించడానికి, లింగ సమానత్వాన్ని పెంచడానికి ఒక సాధనమని తమిళనాడు ప్రభుత్వం అంటున్నది. అన్నాదురై జన్మస్థలం కాంచీపురంలో జరిగిన ఈ ప్రయోగం.. సామాజిక న్యాయం పట్ల డీఎంకేకు ఉన్న చారిత్రక నిబద్ధతను నొక్కి చెప్పడానికి ఒక సందర్భమని డీఎంకే తెలుపుతున్నది.

చెన్నైలోని సెక్రటేరియట్‌లో జరిగిన సమావేశంలో స్టాలిన్ మాట్లాడుతూ.. పథకం అమలును ప్రభుత్వం నిశితంగా ప్లాన్ చేసిందనీ, ప్రారంభించిన తేదీ నుంచి నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ అవుతాయని చెప్పారు. ఈ పథకానికి తొలి బడ్జెట్‌లో ఏడాదికి రూ.7,000 కోట్లు కేటాయిస్తుండగా, ప్రస్తుత ఏడాది బడ్జెట్‌పై ప్రభావం పడకుండా రూ.12,000 కోట్లకు పెంచాలని సీఎం సూచించారు.

కుటుంబ వార్షికాదాయం రూ. 2.5 లక్షల లోపు ఉన్న మహిళలు, 5 ఎకరాలు (వెట్‌ల్యాండ్) లేదా 10 ఎకరాలు (డ్రైల్యాండ్) మించని భూమి ఉన్నవారు, 3,600 యూనిట్లలోపు వార్షిక గహ విద్యుత్ వినియోగం, 21 ఏండ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న మహిళలు అర్హులు. నిరాశ్రయులైన వ్యక్తులు, ట్రాన్స్‌జెండర్లు, ఒంటరి మహిళలు ఆధారంగా ఉన్న కుటుంబాలు కూడా అర్హులే.

ప్రభుత్వ పథకంపై అక్కడి మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం మహిళలకు ఆర్థికంగా చేయూతనందిస్తుందని అంటున్నారు. దేశంలో లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్నవేళ ఇది అధికార కూటమికి మహిళల్లో మంచి గుర్తింపును తీసుకొస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

సెబీ కేసులో జోక్యానికి అనుమతించండి

- సుప్రీంను కోరిన అదానీ మాజీ కాంట్రాక్టర్
- నగదు బదిలీ వ్యవహారాలు తనకు తెలుసునని నివేదన

ముంబయి : హిండెన్‌బర్గ్-అదానీ వివాదం మరో మలుపు తిరిగింది. సెబీ-అదానీ వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు తనను అనుమతించాలంటూ అదానీ వద్ద గతంలో కాంట్రాక్టర్‌గా పనిచేసిన అజయ్ కుమార్ అగర్వాల్ సుప్రీంకోర్టును అభ్యర్థించారు. అదానీకి చెందిన సర్గుజా రైల్ కారిడార్ ప్రాజెక్టుకు ఈబీపీఎల్ వెంచర్స్ సంస్థ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌గా వ్యవహరించింది. ఆ సంస్థలో అగర్వాల్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. అదానీ గ్రూపులోని కంపెనీల పనితీరును తాను నిశితంగా పరిశీలించానని, కాబట్టి పెట్టుబడిదారుల విశాల ప్రయోజనాలను కాపాడే నిమిత్తం సుప్రీంకోర్టుకు సాయపడేందుకు అనుమతించాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. తాను చేసిన పనికి సొమ్ము చెల్లించడం కోసం ఒక అనుబంధ కంపెనీ నుండి మరో అనుబంధ కంపెనీకి డబ్బును బదిలీ చేశారని అందులో వివరించారు. అగర్వాల్ పిటిషన్‌లోని వివరాల ప్రకారం.... సర్గుజా రైల్ కారిడార్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అదానీ గ్రూపు సర్గుజా రైల్ కారిడార్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఆర్‌సీపీఎల్) పేరిట ఓ కంపెనీని ఏర్పాటు చేసింది. చండీఘర్‌లో ప్రాజెక్టును చేపట్టేందుకు ఎస్ఆర్‌సీపీఎల్‌కు ఈపీసీ కాంట్రాక్ట్ లభించింది. ఆ పనులను తర్వాత ఈబీపీఎల్ వెంచర్స్‌కు సబ్-కాంట్రాక్ట్ ఇచ్చారు. ఈ సంస్థే ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసింది.

ఎస్ఆర్‌సీపీఎల్ తరఫున పనిచేసిన సమయంలో అగర్వాల్ ఆ సంస్థ పని సంస్కృతిని నిశితంగా పరిశీలించారు. 2022లో ఎస్ఆర్‌సీపీఎల్‌ను అదానీ పోర్ట్ కంపెనీ కొనుగోలు చేసింది. ఈ సంస్థలో ఎస్ఆర్‌సీపీఎల్ రూ. 450 కోట్లు కానీ లేదా ఓడరేవు నిర్వాహకుడి ఏకీకృత నిర్వహణ లాభంలో ఐదు శాతం కానీ జమ చేస్తుందని అదానీ పోర్ట్ తెలిపింది. ఇదిలావుండగా అదానీ గ్రూప్ కంపెనీలు నిధులను దారిమళ్లించే అవకాశం ఉన్నదని, వాటాల విలువను తారుమారు చేసే ప్రమాదం ఉన్నదని 2014లో చేసిన హెచ్చరికను సెబీ గోప్యంగా ఉంచిందని ఈ నెల 8న సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో అనామికా జైస్వాల్ తెలియజేశారు. అవకతవకలకు పాల్పడడం ద్వారా సంపాదించిన సొమ్మును దుబాయ్, మారిషస్‌లలోని సంస్థల ద్వారా అదానీ తన లిస్టెడ్ కంపెనీలలో పెట్టుబడి పెట్టారని, ఆ విషయాన్ని కూడా సెబీ దాచిపెట్టిందని జైస్వాల్ వివరించారు. అదానీ గ్రూపులో అవకతవకలు జరిగాయని, వాటాల విలువను ఎక్కువ చేసి చూపారని అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ చేసిన ఆరోపణలపై విచారణ జరపాల్సిందిగా జనవరిలో సెబీని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై తాను జరిపిన విచారణ పూర్తయిందంటూ ఆగస్ట్ 25న సుప్రీంకోర్టుకు సెబీ నివేదిక సమర్పించింది.

నెల రోజుల్లో ఆస్తి పత్రాలు ఇవ్వాల్సిందే

- అప్పు చెల్లించిన తర్వాత..
- లేదంటే రోజుకు రూ.5వేల జరిమానా
- రుణదాతలకు ఆర్బీఐ మార్గదర్శకాలు



న్యూఢిల్లీ : రుణగ్రహీతలు అప్పు పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా సంబంధిత ఆస్తి పత్రాలు ఇవ్వడానికి అనేక బ్యాంక్‌లు, ఎన్‌బిఎఫ్‌సిలు ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. రుణం చెల్లించిన 30 రోజుల్లోగా సంబంధిత ఆస్తి పత్రాలు ఖాతాదారులకు అందించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరోమారు ఆదేశాలు జారీ చేసింది. బాధ్యాతాయుత రుణాల జారీని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు బుధవారం వెల్లడించింది. రుణ చెల్లింపులు పూర్తయిన 30 రోజుల్లోగా స్థిర, చరాస్తుల సంబంధించిన పత్రాలను రుణగ్రహీతలకు తిరిగి ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై 2003 నుంచే స్పష్టమైన నిబంధనలు, మార్గదర్శకాలు ఉన్నప్పటికీ.. అనేక విత్త సంస్థలు అవి పాటించకుండా ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటిపై ఆర్బీఐకి అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ఇలాంటి వాటితో పలు వివాదాలు తలెత్తుతున్నాయని ఆర్బీఐ తెలిపింది. ఈ నేపథ్యంలో రుణదాతల్లో బాధ్యతాయుత రుణ జారీలను ప్రోత్సహించడం కోసమే కొత్తగా ఉత్తర్వులు ఇచ్చినట్టు వెల్లడించింది.

కొత్త మార్గదర్శకాలు 2023 డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఒకవేళ రుణం పూర్తిగా తిరిగి చెల్లించిన తర్వాత 30 రోజుల్లోగా పత్రాలను ఇవ్వలేకపోతే.. అందుకుగల కారణాలను తెలియజేస్తూ బ్యాంకులు ఖాతాదారులకు సమాచారం అందించాలి. సరైన కారణాలు లేకుండా విత్త సంస్థలు జాప్యం చేస్తే.. రుణ గ్రహీతలకు రోజుకు రూ.5,000 చొప్పున పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ పత్రాలు కనపడకుండా పోతే.. వాటిని తిరిగి పొందేలా రుణగ్రహీతలకు సాయం చేయాలి. అలాగే అందుకు అయ్యే ఖర్చును మొత్తం బ్యాంక్‌లే భరించాల్సి ఉంటుంది. దీనితో పాటు ఆలస్యానికి గాను రోజుకు రూ.5,000 పరిహారం చెల్లించాల్సి ఉంటుందని ఆర్బీఐ నూతన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

రుణ గ్రహీతలు తమ స్థిర లేదా చరాస్తులకు సంబంధించిన పత్రాలను రుణం పూర్తిగా చెల్లించిన వెంటనే సంబంధిత విత్త సంస్థలు లేదా వాటికి సంబంధించిన కార్యాలయాల నుంచి తీసుకోవాలని ఆర్బీఐ సూచించింది. ఒకవేళ రుణగ్రహీతల అకాల మరణం సంభవిస్తే పాటించాల్సిన నియమ నిబంధనలను కూడా బ్యాంక్‌లు, బ్యాంకింగేతర విత్త సంస్థలు పక్కాగా రూపొందించాలని పేర్కొంది. ఆ విషయాలను సంస్థ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా పొందుపర్చాలని ఆర్బీఐ ఆదేశించింది.

ల్యాప్‌టాప్‌ల విభాగంలోకి టెక్నో



హైదరాబాద్ : అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలు కలిగిన టెక్నో సంస్థ కొత్తగా ల్యాప్‌టాప్‌ల విభాగంలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. మెగా బుక్ ల్యాప్‌టాప్ టి1ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది అసమానమైన పనితీరు, నిరంతరాయ వినియోగం, సున్నితమైన డిజైన్‌తో వినియోగదారులను ఆకర్షించనుందని తెలిపింది. 17.5 గంటల ఇంటెల్ 11 జనరేషన్ ప్రాసెసర్‌తో ఈ ల్యాప్‌టాప్‌ను తీసుకొచ్చినట్టు పేర్కొంది. దీని ప్రారంభ ధరను రూ.37,999గా నిర్ణయించింది. సెప్టెంబర్ 13 నుంచి అమెజాన్‌లో విక్రయానికి అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది.

కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు తప్పనిసరి కాదు

మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

న్యూఢిల్లీ : కార్లలో ఆరు ఎయిర్ బ్యాగులను అమర్చాలనే నిబంధనను తప్పనిసరి చేయడం లేదని కేంద్ర రోడ్లు, రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఎఎంసీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది కొత్త క్రాష్ టెస్ట్ రూల్స్‌ను అమలు చేసిన తర్వాత.. కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగుల నిబంధనలను ఆలోచిస్తామన్నారు. కారు ప్రమాదాలు జరిగిన సమయంలో మరణాలను తగ్గించేందుకు ఆరు బ్యాగులను అమర్చాలని ఇది వరకు కేంద్రం నిర్ణయించింది. దీన్ని ఈ ఏడాది అక్టోబర్ ఒకటి నుంచి అమలు చేయాలని భావించింది. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మంత్రి ప్రకటన కార్ల కంపెనీలకు భారీ ఊరటను ఇచ్చింది. దేశంలోని అనేక వాహన తయారీ సంస్థలు ఇప్పటికే తమ కార్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను అందిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. తాత్కాలికంగా ఆరు బ్యాగ్‌ల నిబంధన అమలును వాయిదా వేస్తున్నట్లు మంత్రి వ్యాఖ్యల్లో స్పష్టమవుతోంది. కానీ.. ఇది శాశ్వత నిర్ణయం కాదని తెలుస్తోంది.

గతి డెలివరీ సామర్థ్యం పెంపు

ముంబయి : ప్రముఖ సరుకు సరఫరాదారు అయినా గతి ఎక్స్‌ప్రెస్ ప్రస్తుత పండగ సీజన్‌లో డిమాండ్‌ను తట్టుకోవడానికి సామర్థ్యం పెంచుకున్నట్లు ప్రకటించింది. పండుగ సీజన్‌లో వైట్ గూడ్స్, వినియోగదారుల ఉత్పత్తులు, ఇతర సరుకుల రవాణ డిమాండ్ పెరుగుతుందని.. దీన్ని తట్టుకోవడానికి సన్నద్ధం అయినట్టు పేర్కొంది. సంవత్సరంలో ఎప్పుడైనా 20 శాతం ఎక్కువ కార్గో లోడ్‌లను నిర్వహించగలమని గతి లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ గౌరీనాథ్ పేర్కొన్నారు. తమ సంస్థ 180 దేశాలలో నెట్‌వర్క్ కలిగి ఉందన్నారు. భారత్‌లోని 735 జిల్లాల్లో 19,800 పిన్‌కోడ్‌లకు డెలివరీ చేయగలమన్నారు.

ఐఫోన్ 14, 13 ధరల తగ్గింపు

న్యూయార్క్ : ఐఫోన్ 15 సిరీస్ విడుదల చేసిన ఆపిల్ కంపెనీ.. ఇంతక్రితం ఐఫోన్ 14, ఐఫోన్ 13 ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటన చేసింది. ప్రతీ సారి కొత్త సిరీస్ ఫోన్లను విడుదల చేసిన వెంటనే పాత మోడళ్ల ధరలను తగ్గిస్తోన్న విషయం తెలిసిందే. ఐఫోన్ 14 మోడల్ 128జిబి బేస్ వేరియంట్ ధరను రూ.69,900గా నిర్ణయించింది. ఇంతక్రితం దీని ధర రూ.79,900గా ఉంది. ఈ మోడల్‌లో 256బిజి, 512జిబి వేరియంట్ల ధరలు వరుసగా రూ.79,900, రూ.99,900కు తగ్గించింది. వీటి పాత ధరలు రూ.89,000, రూ.109,900గా ఉన్నాయి. ఐఫోన్ 13పైన కూడా ఇంతక్రితం ధరతో పోల్చితే రూ.10వేలు తగ్గించింది.